www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 201 గురువారం, ఏప్రిల్ 16, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400


## విషాదం..డిటోనేటర్లు పేలి నలుగురు దుర్మరణం..

**మరో 12 మంది పరిస్థితి విషమం**



**అమరావతి ఏప్రిల్ 15 :**ఏపీలో విషాదం చోటు చేసుకుంది. ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి నలుగురు మృత్యువాత పడ్డారు. సత్యసాయి జిల్లా కదిరి మండలం కుమ్మరవార్ల గ్రామంలో బుధవారం ఓ ఇంట్లో నిలువ ఉంచుకున్న రాళ్లు బద్దలు చేసే మిగతా2లో...

## కాల్పుల విరమణ గడవు పొడిగించే ఛాన్స్ లేదు



- శాశ్వతమైన ఒప్పందం వైపే మొగ్గు చూపుతున్నాం
- ట్రంప్ మరోమారు కీలక వ్యాఖ్యలు

**వాషింగ్టన్,ఏప్రిల్ 15 :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో కొనసాగుతున్న కాల్పుల విరమణను మిగతా2లో...

## తెలంగాలో భగ్గుమంటున్న భానుడు

**- పలు ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు**



**హైదరాబాద్,15 :** తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. మధ్యాహ్నామైతే చాలు భానుడు భగ్గుమంటున్నాడు. దాంతో వాతావరణ కేంద్రం హైదరాబాద్ మిగతా2లో...

# 'కుల కార్పొరేషన్ల' భర్తీకి గ్రీన్ సిగ్నల్



- ఒకట్రెండు రోజుల్లో జీవో
- మీనాక్షి నటరాజన్‌తో భేటీలో సీఎం నిర్ణయం

పీఏసీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలంటూ పీసీసీ చీఫ్‌నకు విజ్ఞప్తి

**హైదరాబాద్,ఏప్రిల్ 15:** అధికార పార్టీలోని ఆశావహులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కార్పొరేషన్ చైర్మెన్లు, పాలక మండళ్లకు సంబంధించిన పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు ఒకట్రెండు రోజుల్లో విడుదల కానున్నాయి. కాకపోతే ప్రస్తుతానికి నాయిబ్రాహ్మణ, పద్మశాలి, రజక తదితర కులాలకు చెందిన కార్పొరేషన్లలోని పోస్టులనే భర్తీ చేయనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో మిగతా2లో...

# టిడిపి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా లోకేశ్


- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా కొనసాగింపు
- ఇద్దరు క్షేత్రస్థాయి నేతలకు పోలిట్ బ్యూరోలో స్థానం
- పార్టీ కార్యవర్గాన్ని పునర్నిర్మించిన చంద్రబాబు



**అమరావతి,ఏప్రిల్ 15** టిడిపి కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మంత్రి నారా లోకేశ్‌ను ప్రకటించింది. పార్టీకి ఇప్పటి వరకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న లోకేశ్‌ఓ రకంగా ప్రమోషన్ పొందారు. మెల్లగా ఆయన చంద్రబాబుకు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్నారు. ఇప్పటికే పార్టీలో అంతా తానై నడిపిస్తున్నారు. ఇకపోతే తెదేపా ఏపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ కొనసాగనున్నారు. పొలిటిబ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ఈ మేరకు పార్టీ ప్రకటిం చింది. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శులుగా రామ్మోహన్ నాయుడు, బైరెడ్డి శబరి, రాజేశ్ కిలార్‌లను పార్టీ నియమించింది. సీనియర్లకు గౌరవమిస్తూ.. కొత్తవారికి అవకాశాలు కల్పిస్తూ.. సామాజిక కోణంలో నూతన కమిటీల కూర్పు జరిగింది. విధేయత, కష్టపడే తత్వం, అనుభవం లెక్కించి అధిష్ఠానం పదవులు ఇచ్చింది. నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు రాని వారికి మిగతా2లో...

# నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

- మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై చర్చ
- ప్రభుత్వ తీరుపై విపక్షాల అసహనం
- వాడీవేడీగా సాగనున్న సమావేశాలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 15** పార్లమెంట్ మరో చారిత్రక నిర్ణయానికి వేదిక కాబోతున్నది. మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం ఉభయ సభలు గురువారం నుంచి మూడ్రోజులు సమావేశం కాబోతున్నాయి. మహిళా బిల్లును ఇప్పటికే ఆమోదంచారు. 2026 జనాభా లెక్కల మేరకు సీట్లు కేటాయిస్తామని ప్రకటించారు. అయితే ఇప్పుడు 2011 జనాభా లెక్కల మేరకే దీనిని మోదించే అవకాశం కనిపిస్తోంది. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభలు వాడీవేడిగా సాగే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బిల్లు స్వరూపాన్ని విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. అందువల్ల నేటి నుంచి సాగే సమావేశాలపై ఉత్కంఠత కొరసాగుతోంది. ఉభయ సభల్లోనూ బిల్లుల ఆవశ్యకతపై ప్రధాని మోడీ మాట్లాడుతారు. ఇప్పటికే కాంగ్రెస్ తన మిగతా2లో...




## పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో భూసేకరణ

**ఆందోళనకు దిగిన జాగృతి అధ్యక్షురాలు కవిత**

**వికారాబాద్,ఏప్రిల్ 15 :** వికారాబాద్‌లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అరెస్టు చేశారు. పరిగిలో ఇండస్ట్రియల్‌కారిడార్ కోసం రైతుల భూములను బలవంతంగా సేకరిస్తున్నారని ఆరోపిస్తూ ఉదయం నుంచి కవిత ఆందోళన చేశారు. ఈ క్రమంలోనే రైతులతో కలిసి వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ప్రభుత్వం పారిశ్రామికీకరణ ముసుగులో మిగతా2లో...

## డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తాం

- మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము అనుకూలం
- కేంద్రం తీసుకొస్తున్న విధానం సరికాదు
- ప్రతిపక్ష 'ఇండియా బ్లాక్' పార్టీలు స్పష్టం



2లో

# మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

- యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి ఆగ్రహం
- మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మం
- రెండేళ్లలో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయం
- లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు
- మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష



**హైదరాబాద్,ఏప్రిల్ 15 :** తెలంగాణలో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి, పారదర్శకతపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి పనుల పురోగతి, రైతులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన అధికారులతో చర్చించారు. గత రెండు సంవత్సరాల్లో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయంతో 630 అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు మంత్రికి అధికారులు వెల్లడించారు. ఇందులో రూ.128 కోట్లతో 113 పనులు పూర్తయ్యాయని నివేదిక సమర్పించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ప్రతి పనికి టైమ్‌లైన్ నిర్ణయించి వేగంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారం చేయకుండా లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారి లైసెన్సులను రద్దు చేయాలని ఆదేశించారు. అలాంటి వారికి సహకరించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. అభివృద్ధి పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పంట ఉత్పత్తుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు తుమ్మల. గడ్డిఅన్నారం మార్కెట్‌లో 'స్మార్ట్ మార్కెట్ యార్డ్' అమలు చేయాలని, డిజిట లైజేషన్ ద్వారా జీరో బిజినెస్ సమస్యను తగ్గించాలని నిర్ణయిం చారు. కోహెడ మార్కెట్ అభివృద్ధి పనులకు మిగతా2లో...

## దక్షిణాదికి అన్యాయం చేస్తే పెను ఉద్యమం

- మహిళా రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు
- నియోజకవర్గాల పునర్విభజనతో ముడి పెట్టడానికి వ్యతిరేకం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,ఏప్రిల్ 15:** నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) పేరుతో దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గేలా అన్యాయం చేస్తే పెను ఉద్యమం తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం ఆయన ఎక్స్ ద్వారా ట్వీట్ చేశారు. దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గితే అది కేవలం రాజకీయ ప్రక్రియగానో లేక చట్ట సవరణ గానో మిగిలిపోదనీ, మొత్తం దక్షిణ భారతదేశం మిగతా2లో...




## పునర్విభజన జనాభా ప్రకారమే...

- రాజ్యాంగం నిర్దేశించింది కూడా ఇదే
- సిఎం రేవంత్ గందరగోళ వ్యాఖ్యలు తగవు
- బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

**వరంగల్,ఏప్రిల్ 15 :** నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలనే అసత్య ప్రచారానికి తెరలేపారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు విమర్శించారు. బుధవారం వరంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. నియోజకవర్గాల పునర్విభజన అనేది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. సీట్ల పెంపు అనేది 2011 మిగతా2లో...

## టిడిపి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ పదవుల ద్వారా న్యాయం కల్పించింది. అన్ని సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పుపై పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కసరత్తు చేశారు. 29 మందితో పొలిట్ బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీ కూర్పు చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శులు-3, జాతీయ ఉపాధ్యక్షులు-18, జాతీయ అధికార ప్రతినిధులు-10 రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు-7, రాష్ట్ర ఉపాధ్యక్షులు-16, రాష్ట్ర అధికార ప్రతినిధులు-14, రాష్ట్ర జోనల్ కో-ఆర్డినేటర్లు-10, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు -59, రాష్ట్ర కార్యదర్శులు-77 తో పునర్నిర్మించారు. ఓ మండల పార్టీ అధ్యక్షురాలికి, ఓ క్లస్టర్ ఇన్చార్జికి నేరుగా పొలిట్ బ్యూరోలో చోటు కల్పిస్తూ సంచలన నిర్ణయం తీసుకకున్నారు.

పార్టీ అత్యున్నత స్థాయి కమిటీ పొలిట్ బ్యూరోలో చోటు దక్కించుకున్న గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మంగళగిరి క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గుత్తికొండ ధనుంజయ్ అత్యున్నత స్థాయికి ఎదిగారు. రాష్ట్ర కమిటీలోని 185 మందికి గానూ... 50 మంది మహిళలకు చోటు, పొలిట్ బ్యూరో, జాతీయ కమిటీ ల్లోనూ మహిళలకు సముచిత స్థానం కల్పించారు. జనాభా దామాషా పద్ధతిన, సామాజిక, ప్రాంతీయ సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పు చేశారు. 185 మంది రాష్ట్ర కమిటీ సభ్యుల్లో 122 మంది బడుగులకు స్థానం కల్పించింది. బీసీ-77, ఎస్సీ-25, ఎస్టీ-7, మైనార్టీ-13 మందికి రాష్ట్ర కమిటీలో చోటు దక్కింది. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని కోణాల్లో విశ్లేషించి చంద్ర బాబు కమిటీల కూర్పు చేపట్టినట్లు అర్థంఅవుతోంది.

## నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

వ్యూహం ఖరారు చేసుకుంది. తృణమూల్ సహా అనేక పార్టీలు అధికార బిజెపి తీరును తప్పుపడుతున్నాయి. ఇకపోతే దేశంలో అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన కోసం ఇప్పటివరకూ నాలుగు డీలిమిటేషన్ కమిషన్లు పని చేశాయి. ఇప్పుడు ఐదోది ఏర్పాటవుతోంది. ఇందులో రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే వారి సంఖ్యను 815గా, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 35గా పేర్కొంది. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 81ని సవరించాలని నిర్ణయించింది. దీని ప్రకారం దేశంలో లోక్‌సభ స్థానాలు 54.54శాతం మేర పెరిగే అవకాశముంది. ఇప్పటి వరకూ ఆర్టికల్ 81(1) కింద రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే గరిష్ఠ లోక్‌సభ సభ్యుల సంఖ్య 530, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఎన్నికయ్యే వారి గరిష్ఠ సంఖ్య 20గా ఉన్నాయి. అయితే ప్రస్తుతం 543 లోక్‌సభ స్థానాలకే ఎన్నికలు జరుగుతున్నాయి. మహిళా రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయడానికి వీలుగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026ను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోంది. ఇందులో 2026 జనాభా లెక్కలకు ముందే నియోజకవర్గాలను పునర్విభజించడానికి వీలు కల్పిస్తూ ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332, 334ఏలకు సవరణలు ప్రతిపాదించింది. రాజ్యాంగంలో గరిష్ఠంగా 550 లోక్‌సభ స్థానాలను పేర్కొన్నా ప్రస్తుతం 543 మాత్రమే ఉన్నాయి. అంటే.. గరిష్ఠ సంఖ్యలో 98.72 నియోజకవర్గాలే ఉన్నట్లు లెక్క. ఆ నిష్పత్తి ప్రకారం చూస్తే కేంద్ర ప్రభుత్వం కొత్త స్థానాల సంఖ్యను 840దాకా ఖరారుచేసే సూచనలున్నాయి. అయితే ఇదివరకు వివిధ పార్టీల నాయకులతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చర్చలు జరిపినప్పుడు.. మొత్తం స్థానాలను గంపగుత్తగా 50శాతం పెంచుతామని చెప్పారు. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడున్న 543 స్థానాలు 816కి చేరే అవకాశం ఉంటుంది. ఆర్టికల్ 81(3)లో 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కల ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించాలని ఉంది. ఇప్పుడు దాన్ని సవరించి.. గతంలోని జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడానికి తాజా బిల్లును కేంద్రం ప్రతిపాదించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 అసెంబ్లీ స్థానాల పునర్విభజన, ఆర్టికల్ 170 అసెంబ్లీ స్థానాల గరిష్ఠ సంఖ్య గురించి చెబుతున్నాయి. ఇప్పటివరకూ ఉన్న నిబంధనల ప్రకారం ఆర్టికల్ 82 కింద అసెంబ్లీ స్థానాలను పునర్విభజించాలంటే 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలి. ఇప్పుడు ఆ నిబంధనను సవరించి ప్రతి జనాభా లెక్కల తర్వాత అసెంబ్లీ స్థానాలను పునర్విభజించడానికి అవకాశం కల్పించారు. ఆర్టికల్ 334ఏలో ఇదివరకు 106వ రాజ్యాంగ సవరణ చట్టం-2023 (మహిళా రిజర్వేషన్ల చట్టం) ఆమోదం పొందిన తర్వాత చేపట్టే తొలి జనాభా లెక్కల ప్రాతిపదికన నిర్వహించే నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఇప్పుడు దాన్ని సవరించి డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఇవి అమల్లోకి వస్తాయని స్పష్టత ఇచ్చారు.

## డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తాం

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 15 :** "డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తాం. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేము వ్యతిరేకం కాదు. కానీ కేంద్రం ఈ బిల్లును తీసుకొస్తున్న విధానం సరికాదు" అని ప్రతిపక్ష 'ఇండియా బ్లాక్' పార్టీలు స్పష్టం చేశాయి. బుధవారం నాడిక్కడ రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే నివాసంలో 'ఇండియా బ్లాక్' పార్టీల సమావేశం జరిగింది. ఒకపక్క రెండు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతుండడం, మరోపక్క కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాల డిమాండ్లను పట్టించుకోకుండా ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఏకపక్షంగా 'మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్'ను ప్రవేశపెట్టడాన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. ఆ బిల్లులపై ప్రతిపక్ష "ఇండియా బ్లాక్" పార్టీల సమావేశంలో నేతలు చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కె.సి వేణుగోపాల్, జైరాం రమేష్, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తేజస్వీ యాదవ్ (ఆర్జేడీ), టి.ఆర్ బాలు (డీఎంకే), సంజరు సింగ్ (ఆప్), సంజరు రౌత్, అరవింద్ సావంత్ (శివసేన), నిలోత్పల్ బసు (సీపీఐ(ఎం), ఆనీరాజా (సీపీఐ), సుప్రియా సూలే (ఎన్సీపీ), సాగరిక ఘోష్ (టీఎంసీ), కె.ఎం మణి (కేరళ కాంగ్రెస్), ఎన్.కె ప్రేమ్ చంద్రన్ (ఆర్ఎస్పీ), ఈటి మొహ్మద్ బషీర్ (ఐయుఎంఎల్), కపిల్ సిబల్ (ఇండిపెండెంట్) పాల్గొన్నారు. ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ వర్చువల్‌గా పాల్గొన్నారు. **ఈ బిల్లు రాజకీయ ప్రేరేపితమైంది: ఖర్గే** మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము వ్యతిరేకం కాదని, ఈ బిల్లును కేంద్రం తీసుకొస్తున్న విధానం సరికాదని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. అలాగే, డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తామని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును తాము వ్యతిరేకించడం లేదన్నారు. కానీ, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్నే తాము వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్‌ను ముడిపెట్టి కేంద్రం రాజకీయ కుతంత్రాలు పన్నుతోందని విమర్శించారు. రాజ్యాంగంలోని అధికారాలన్నింటినీ కార్యనిర్వాహక వర్గం తీసుకుంటోందన్నారు. కేవలం ప్రతిపక్ష పార్టీలను అణచివేయడానికే కేంద్ర ప్రభుత్వం ఇలా చేస్తోందని చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు వ్యతిరేకంగా తామంతా పార్లమెంట్‌లో ఐక్యంగా పోరాడుతామని పేర్కొన్నారు. కనీసం జనగణన కూడా పూర్తి చేయకుండా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. కొత్త జనాభా లెక్కల తర్వాతే డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు."మహిళా రిజర్వేషన్ బిల్లుకు ప్రతిపక్షాలు సానుకూలమే. కానీ కేంద్రం తీసుకొస్తున్న విధానంలోనే మాకు అభ్యంతరాలున్నాయి. ఈ బిల్లు రాజకీయ ప్రేరేపితమైందిగా కనిపిస్తోంది. ప్రతిపక్షాల్ని అణచివేసేందుకే కేంద్రం ఈ పని చేస్తోంది. అయినప్పటికీ మేం ఈ బిల్లుకు మద్దతిస్తూ వస్తున్నాం. కానీ, గతంలో చేసిన మార్పుల్ని అమలు చేయాలని కోరాం. డీలిమిటేషన్ అంశంలో కూడా కేంద్రం కొన్ని మెలికలు పెడుతోంది. ఈ అంశంపై అన్ని పార్టీలు పార్లమెంట్‌లో పోరాడుతాయి. డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తాం. కానీ, మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతిస్తాం. డీలిమిటేషన్‌కు సంబంధించి జనాభా గణన అంశంపై స్పష్టత లేదు.

## 'కుల కార్పొరేషన్ల' భర్తీకి ....

(మొదటి పేజీ తరువాయి)

సీఎం బుధవారం కీలక సమావేశాన్ని నిర్వహించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో దాదాపు నాలుగు గంటలపాటు వారు పలు అంశాలపై చర్చించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు, కార్యదర్శులు, ఇతర ఆర్గనైజర్ల పోస్టుల భర్తీపై కూడా వారు సమాలోచనలు చేసినట్టు తెలిసింది. మండల, బూత్ లెవల్ కమిటీల ఏర్పాటుపై సైతం వారు చర్చించారు. కేంద్రం చేపడుతున్న నియోజకవర్గాల పునర్ విభజన, రాష్ట్రానికి జరగబోయే నష్టం గురించి ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. కాంగ్రెస్ సంస్థాగత విషయాలపై చర్చించి, నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా త్వరలోనే పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పీఏసీ)ని నిర్వహించాలంటూ ఆయన పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు విజ్ఞప్తి చేశారు. కాగా కార్పొరేషన్లతోపాటు పార్టీ పదవులను భర్తీ చేసేటప్పుడు క్రియాశీలకంగా ఉన్న జిల్లాలు, అక్కడి సామాజిక సమీకరణాలు, పార్టీ కోసం పనిచేసిన నేతలు తదితరాంశాలపై జాబితాను రూపొందించాలంటూ సీఎం సూచించారు. ఒక్కో ఆశవహుడి పేరును ప్రస్తావిస్తూ ఆయన చర్చించారు. 'ఒక్కరికి కేవలం ఒక పదవే...' అనే సూత్రాన్ని పక్కాగా, తూ.చా. తప్పకుండా పాటించాలంటూ కోరారు. ఇదే విధంగా భవిష్యత్ అవసరలను దృష్టిలో ఉంచుకుని సామాజిక సమీకరణాలు, పొందికలపై దృష్టి సారించాలని సమావేశంలో నిర్ణయించారు. ఇప్పటికే కార్పొరేషన్ చైర్మెన్లు, ప్రభుత్వ సలహాదారుల పోస్టుల కోసం వందలాది మంది దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం. ఆ జాబితాను సాధ్యమైనంతగా వడబోసి, పార్టీకి విధేయులుగా ఉండి, ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకోసం పని చేసి, క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న వారిని గుర్తించాలని సీఎం భావిస్తున్నారు. వారిలోంచి మొదటి దఫాగా 20 నుంచి 25 మందికి పదవులను కట్టబెట్టాలని ఆయన నిర్ణయించారు. ఇదే సమయంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక తరగతులకు ప్రాధాన్యతనిస్తూనే రెడ్డి సామాజిక తరగతిని కూడా 'సంతృప్తి' పరిచే విధంగా జాబితాలను సిద్ధం చేయాలని సీఎం... పీసీసీ చీఫ్‌కు విజ్ఞప్తి చేశారు. కాగా కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో కనీసం 30 శాతం మహిళలకు కేటాయించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## దక్షిణాదికి అన్యాయం చేస్తే పెను ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

అంతటా ఒక బలమైన ప్రజా ఉద్యమానికి దారితీస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని తెలిపారు. మూడేండ్ల క్రితం తాము తీసుకున్న దృఢమైన నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. తామంతా గర్వించదగ్గ భారతీయులమనీ, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అత్యుత్తమ రాష్ట్రాల ప్రతినిధులమని పేర్కొన్నారు. జనాభా నియంత్రణతోపాటు వివిధ రంగాల్లో అద్భుత ప్రగతి సాధిస్తున్న దక్షిణ రాష్ట్రాలకు, ఈ పునర్విభజన వల్ల రాజకీయంగా అన్యాయం జరగడం సమంజసం కాదని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి, వాటి ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు. దేశంలోని అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటులో తమ ప్రజల స్వరాన్ని, ప్రాతినిధ్యాన్ని అణచివేయాలని చూస్తే తాము నిశ్శబ్దంగా చూస్తూ ఉండబోమని స్పష్టం చేశారు. దక్షిణ భారతీయుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని కోరారు. "ఢిల్లీ పాలకులు తమ మాట వినాలనీ, బుద్ధి ప్రబలాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ మొదటి నుంచి చిత్తశుద్ధితో సంపూర్ణ మద్దతు ఇస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వడమే కాకుండా, అసెంబ్లీ, శాసన మండలిలో ఏకగ్రీవ తీర్మానాలు కూడా చేసిందని గుర్తు చేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు, మార్కెట్ కమిటీల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా మహిళా సాధికారత పట్ల తమకున్న అచంచలమైన నిబద్ధతను చాటుకున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లను నియోజక వర్గాల పునర్విభజన రాజ్యాంగ సవరణ లతో ముడిపెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. అత్యంత సరళమైన విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ఎందుకు సంక్లిష్టం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలనీ, పార్లమెంటులో 543 సీట్లు ఉన్నాయనీ, వాటికి వర్తింపజేయాలని సూచించారు. తెలంగాణ లో 119 అసెంబ్లీ స్థానాలున్నాయనీ, ఇక్కడ కూడా అమలు చేయాలని కోరారు. సీట్ల పెంపు పునర్విభజనతో ముడిపెట్టి ఎందుకు అయోమయా న్ని సృష్టిస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిం చారు. రాజ్యాంగ విధివిధానాల ప్రకారం మొదట జనగణన, తర్వాత నియోజకవర్గాల పునర్విభజన, ఆ తర్వాతే నిర్మాణాత్మక మార్పులు జరగాలని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనా లకు విఘాతం కలగని ఏ సహేతుకమైన ప్రతి పాదనకైనా బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. దక్షిణాదికి అన్యా యం చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామనీ, అవసరమైతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## కాల్పుల విరమణ గడవు పొడిగించే ఛాన్స్ లేదు

(మొదటి పేజీ తరువాయి)

పొడిగించే ఆలోచన తనకు లేదని.. శాశ్వతమైన ఒప్పందం వైపే తాము మొగ్గు చూపుతున్నామని అన్నారు. టెహ్రాన్‌తో చర్చలు కొనసాగుతున్నప్పటికీ.. కాల్పుల విరమణను పునరుద్ధరించకుండానే అవి ముగిసే అవకాశముందని తెలిపారు. చర్చలు ఏవిధంగా ముగిసినప్పటికీ ఇరాన్‌తో ఒప్పందం కుదిరితేనే అందరికీ మంచిదన్నారు. వాషింగ్టన్-టెహ్రాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం గడువు 21తో ముగియనుంది. ఈ నేపథ్యంలో చర్చల ద్వారా శాశ్వత శాంతిఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా ఎదురుచూస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా రాబోయే రెండు రోజుల్లో మరోసారి ఇరాన్ అధికారులతో సమావేశమవనున్నట్లు తెలిపారు. రెండోవిడత చర్చలపై ఆశాభావం వ్యక్తం చేస్తూ..ఆ రెండు రోజులు అద్భుతంగా ఉండబోతున్నాయన్నారు. గతంలో ఇరాన్‌లో ఉన్న అతివాద శక్తులు పోయి.. ప్రస్తుతం కొత్త పాలన నెలకొందన్నారు. కొత్త పాలకుతో కలిసి పని చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

## విషాదం..డిటోనేటర్లు పేలి నలుగురు దుర్మరణం..

(మొదటి పేజీ తరువాయి)

డిటేనేటర్లు పేలాయి. దీంతో ఇంట్లోని గ్యాస్ సిలిండర్ పేలి ఇంట్లో ఉన్న నలుగురు మృతి చెందారు. మరో 12 మందికి తీవ్ర గాయాలయ్యాయి.వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పేలిన ఇళ్లు పూర్తిగా నేలమట్టామయ్యింది. గ్యాస్ పేలుడు దాటికి సమీపంలో ఉన్న ఇళ్లు స్వల్పంగా ధ్వంసమయ్యాయి . పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యలు ముమ్మరం చేశారు.

## తెలంగాలో భగ్గుమంటున్న భానుడు

(మొదటి పేజీ తరువాయి)

సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారిచేసింది. ఆరెంజ్ అలర్ట్ జారీచేయబడిన జిల్లాల్లో ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి ఉన్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇవాళ ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటి నమోదయ్యాయి. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా మరో ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాగల మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే ఛాన్స్ ఉందని పేర్కొంది.నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, గురువారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. వడగాలులు వీచే జిల్లాలకు వాతావరణ శాఖ యెల్లో అలర్ట్ జారీచేసింది.

## పునర్విభజన జనాభా ప్రకారమే...

(మొదటి పేజీ తరువాయి)

జనాభా లెక్కల ఆధారంగానే జరుగుతుంది. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదు. కానీ ముఖ్యమంత్రి మాత్రం ప్రజల్లో గందరగోళం సృష్టించేలా మాట్లాడుతూ రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'హైబ్రిడ్ సిస్టమ్' అనే విధానం ప్రపంచంలోనే ఎక్కడా లేదని రాంచందర్‌రావు ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్‌కు సంబంధించి రేవంత్ చెబుతున్న ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని, అవేవీ చట్టబద్ధమై నవి కావని ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నాయని ధ్వజమె త్తారు. నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ప్రచారంలో వాస్తవం లేదు. సీఎం రేవంత్ రెడ్డి తన బాధ్యతారాహిత్య వ్యాఖ్యలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని రాంచం దర్‌రావు అన్నారు. దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ ప్రక్రియపై చర్చ జరుగుతున్న వేళ, రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు కేవలం కేంద్ర ప్రభుత్వంపై బురద చల్లడానికేనని రాంచందర్‌రావు విమర్శించారు. పునర్విభజన ప్రక్రియ చట్టప్రకారం పారదర్శకంగా జరుగుతుందని ఆయన పునరుద్ఘాటించారు.

## మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ ఖర్చు తగ్గింపుపైనా మంత్రి దృష్టి సారించారు. మార్కెట్ యార్డుల్లో సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేసి, జులై చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని అన్నారు. వ్యవసాయ కొనుగోళ్ల విషయానికి వస్తే.. ఖరీఫ్ సీజన్‌లో పత్తి కొనుగోళ్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లకు మిర్చి అధికంగా వస్తోందని పేర్కొన్నారు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. టార్పాలిన్లు, తేమ కొలమానాలు, డ్రైయర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోళ్లలోనూ రైతులకు పూర్తి రక్షణ కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. అలాగే రైతుల ఖాతాలకు నేరుగా చెల్లింపులు చేస్తామని స్పష్టం చేశారు. మొత్తం మీద మార్కెట్ యార్డ్‌లను ఆధునీకరించి, రైతులకు అనుకూలంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

## పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో భూసేకరణ

(మొదటి పేజీ తరువాయి)

రైతుల పొట్ట కొడుతోందని ఆమె ఆరోపించారు. భూసేకరణ ఆపకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామన్నారు. తక్షణమే భూసేకరణ నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ క్రమంలో రైతులు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. దీంతో కొంతమందిని పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీలు రైతులకు సంఘీభావం తెలిపాయి.

## పాటలు తప్ప స్కామ్‌లు తెలియవు

● మీడియా ముందు మంగ్లీ ఆవేదన

**హైదరాబాద్,ఏప్రిల్ 15:** తనపై వస్తున్న ఆరోపణల కారణంగా చాలా నగిలిపోతున్నానని, తనకు పాటలు తప్ప.. స్కామ్‌లు తెలియవని సింగర్ మంగ్లీ అన్నారు. విచారణ చేసుకోవాలని.. తాను తప్పు చేసి ఉంటే ఎలాంటి శిక్షకైనా రెడీగా ఉన్నానని చెప్పారు. బుధవారం మంగ్లీ మీడియా తో మాట్లాడుతూ.. 'పేదరికం నుంచి వచ్చాను. డబ్బు విలువ నాకు తెలుసు. నెల రోజు లుగా నా ప్రోగ్రామ్‌లు, రికార్డింగ్స్ వదులుకున్నా. ప్రజల్లోకి తప్పుగా వెళ్తోంది. బాధితులకు నేను అండగా ఉంటా. మధు నాయక్, హిమాకాంత్ రెడ్డి, రామావత్ మధు, సిద్ధు, సుబ్బారావుపై డీజీపీకి ఫిర్యాదు చేశాను' అని అన్నారు. మంగ్లీ తరపు న్యాయవాది మాట్లాడుతూ.. 'నేరగాళ్లే బాధితుల రూపంలో పోలీస్ స్టేషన్‌కి వస్తున్నారు. అసలు స్కామ్ చేసిన వాళ్లే మీడియా ముందుకు వచ్చి బాధితులుగా మాట్లాడుతున్నారు. సుభాక్షేత్ర బిజినెస్ అనే పేరుతో కంపెనీ ఏర్పాటు చేసి.. దానికి ఎండీగా ఉన్నది మధు. ప్రస్తుతం బాధితుడిగా మీడియాతో మాట్లాడుతున్న హిమాకాంత్ రెడ్డి ఆ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నాడు. ఈ స్కామ్‌కి మంగ్లీకి ఎలాంటి సంబంధం లేదు' అని అన్నారు.

## ములుగు జిల్లా కేంద్రంలో విద్యుత్ కార్మికుల సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపిన

**ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**
**విద్యుత్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలి**




**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ములుగు జిల్లా కేంద్రంలో విద్యుత్ కార్మికులు సమ్మె చేస్తున్న కారణంగా వారికి మద్దతు తెలిపి వారి సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు విద్యుత్ కార్మికులకు సరైన పద్ధతిలో చూసుకుందని ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీలు ఇచ్చి నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పైగా అధికారులతో బెదిరించి విధులలో చేరాలని లేకుంటే విధుల నుంచి తొలగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం బెదిరించడం సరైనది కాదని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యుత్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోరిక గోవింద నాయక్ తాటి కృష్ణ కొమరం ధనలక్ష్మి కాకులమర్రి ప్రదీప్ రావు బైక్ అని సాగర్ కోళ్ల వెంకన్న చిట్టి మల్ల సమ్మయ్య సిద్దం శెట్టిలక్ష్మణరావు తాడేపల్లి రఘు యలవర్తి శ్రీనివాస్ రావు బల్గురి నవీన్ తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## సురక్షిత ప్రయాణమే కుటుంబానికి భరోసా

**వాహన దారులు రోడ్ భద్రత నియమాలు తూ.చ. తప్పకుండా పాటించాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**













**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (పీపుల్స్ న్యూస్):**సురక్షిత ప్రయాణమే కుటుంబానికి భరోసా ఇస్తుందని, వాహనదారులు తప్పనిసరిగా రోడ్ భద్రత నియమాలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం ఏటూరు నాగారం మండల కేంద్రం లోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన " అరైవ్ – అలైవ్ " కార్యక్రమానికి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల కలిగే అనర్థాలతో కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ప్రతి ఒక్కరూ సురక్షితంగా ప్రయాణం చేసి కుటుంబానికి భరోసా కల్పించాలని పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్ భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం అదనపు ఎస్పీ మనన్ భట్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుడి బతుకు ఛిద్రం!

**ప్రభుత్వ జీతం చాలకనా? లేక కక్కుర్తికి హద్దే లేదా?**

**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (పీపుల్స్ న్యూస్):**తెలంగాణ సమాజం నేడు అవినీతి కోరల్లో చిక్కుకుని విలవిలలాడుతోంది. కంచే చేను మేసినట్లుగా.. రక్షణ కల్పించాల్సిన పోలీసు శాఖ, భూములకు భరోసా ఇవ్వాల్సిన రెవెన్యూ (తహసీల్దార్) శాఖ, నిబంధనలు అమలు చేయాల్సిన ఆర్టీవో కార్యాలయాలు నేడు లంచాలకు నిలయాలుగా మారాయి. సోషల్ మీడియాలో రోజూ బయటపడుతున్న అక్రమాలను చూస్తుంటే సామాన్య ప్రజలు నివ్వెరపోతున్నారు.

జీతాలు లక్షల్లో.. బుద్ధులు కుక్కల్లో!

ప్రజలు కట్టిన పన్నుల ద్వారా నెలకు లక్షలాది రూపాయలను ప్రభుత్వం వీరికి జీతాలుగా చెల్లిస్తోంది. అయినా ఆకలి తీరని అజగరాల్లా సామాన్యుడి రక్తాన్ని జుర్రుకుంటున్నారు. ఒక్క సంతకం పెట్టాలన్నా, ఒక ఫైలు ముందుకు కదలాలన్నా 'నోట్ల కట్టలు' సమర్పించుకోవాల్సిందేనా? అధికారం ఇచ్చింది ప్రజలకు సేవ చేయడానికా లేక అక్రమంగా ఆస్తులు వెనకేసుకోవడానికా?

చట్టాలు మారాలి – భయం పుట్టాలి!

అవినీతికి పాల్పడుతూ ఏసీబీకి చిక్కినా, కొద్దిరోజులకే మళ్లీ అదే కుర్చీలో కూర్చునే వెసులుబాటు ఉండటం వల్లే ఈ తెగింపు పెరుగుతోంది. కేవలం సస్పెన్షన్లతో సరిపెడితే ఈ వ్యవస్థ బాగుపడదు. కఠిన చట్టం రావాలి: అవినీతికి పాల్పడితే వారిని శాశ్వతంగా విధుల్లో నుండి తొలగించే చట్టం తేవాలి. ఆస్తుల జప్తు: అక్రమంగా సంపాదించిన ప్రతి రూపాయిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. బహిష్కరణ: అవినీతిపరులంటే సమాజంలో భయం, అసహ్యం కలిగేలా శిక్షలు ఉండాలి.

ప్రభుత్వానికి హెచ్చరిక:

ప్రభుత్వం ఇప్పటికైనా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించకుండా, అవినీతి తిమింగలాల వేట మొదలుపెట్టాలి. 'అవినీతి రహిత తెలంగాణ' కేవలం నినాదాలకే పరిమితం కాకుండా, ఆచరణలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజల సహనం నశించకముందే పాలకులు కళ్లు తెరవాలి!

ముగింపు:అవినీతి రహిత సమాజం కోసం గొంతు ఎత్తడం ప్రతి పౌరుడి బాధ్యత. ఇలాంటి ఘాటైన విశ్లేషణలు ప్రజల్లో చైతన్యాన్ని నింపుతాయి. మీ ప్రాంతంలో జరుగుతున్న నిర్దిష్టమైన అక్రమాల గురించి మీకు సమాచారం ఉంటే పంచుకోండి, చర్చను కొనసాగిద్దాం.

# బాలానగర్‌లో మజ్జిగ కేంద్రం ప్రారంభం -- ప్రజలకు చల్లని ఉపశమనం!

**-- రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతిరి సోమి రెడ్డి,**




**బాలానగర్ ఏప్రిల్ 16 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్‌లో వేసవి కాలం తీవ్రతను దృష్టిలో పెట్టుకుని, ప్రజలకు ఉపశమనం కలిగించే లక్ష్యంతో వినాయక్ నగర్ బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మజ్జిగ కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. స్థానికంగా ఉన్న భారత్ లాడ్జి సమీపంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం స్థానికులకు చల్లని ఉపశమనం అందించనుంది. ఈ కార్యక్రమాన్ని బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మరియు బాలానగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు ప్రారంభించారు. ప్రారంభోత్సవ వేడుకలో సీఐ నరసింహారాజు మాట్లాడుతూ మండుతున్న వేసవికాలంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. మనసుంటే మార్గం ఉంటుంది" అన్నట్లుగా వేసవిలో ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని ప్రతిబింబిస్తాయని, వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో నగర ప్రాంత ప్రజలకు ఉపశమనం కలిగించేలా తాగునీరు మరియు బాటసారులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. మండుతున్న ఎండల్లో ప్రయాణించే వారికి ఈ సేవలు గొప్ప ఉపకారంగా మారాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా శుభ్రమైన తాగునీటిని అందిస్తూ, దాహంతో అలమటిస్తున్న ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగిస్తున్నారు. అలాగే చల్లని మజ్జిగను పంపిణీ చేయడం వల్ల శరీరానికి చల్లదనం అందడంతో పాటు, అలసటను తగ్గించేలా ఉపయోగపడుతోంది. ఈ సేవా కార్యక్రమం స్థానిక ప్రజల ప్రశంసలను అందుకుంటోంది. ఎండలతో ఇబ్బంది పడుతున్న వారికి ఇది ఒక చిన్న సహాయం అయినప్పటికీ, పెద్ద ఉపశమనాన్ని అందిస్తున్నదని, ప్రతి సంవత్సరం ఎండాకాలంలో ఇలాంటి మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలందించడం తమ సంఘం లక్ష్యమని తెలిపారు. వేడి కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతిరి సోమి రెడ్డి, ప్రధాన కార్యదర్శి వీరేందర్ రెడ్డి, కోశాధికారి ఈ. మహేందర్‌తో పాటు పలువురు సంఘ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. స్థానికులందరికీ అందుబాటులో ఉండే ఈ మజ్జిగ కేంద్రం, వేసవిలో చల్లని సేవగా నిలుస్తోంది.

# రాజు కాలనీలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**-- ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**




**బాలానగర్ ఏప్రిల్ 16 ( పీపుల్స్ న్యూస్):**భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని బాలానగర్ పరిధిలోని రాజు కాలనీలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో ఈ కార్యక్రమానికి డా. బి.ఆర్. అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు చి. అశోక్ కుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి హాజరై అంబేద్కర్ ఆలోచనలు, రాజ్యాంగం ప్రాముఖ్యతపై ప్రసంగించారు. సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ సీనియర్ సభ్యులు వెంకటయ్య, హనుమయ్య, మైసయ్య, అప్పారావు, ఓధయ్య పాల్గొన్నారు. అదేవిధంగా యువ నాయకులు పవన్ కుమార్, నరేష్, రాము, హేమంత్, జైపాల్, ప్రభుదాస్, అభిలాష్, శశివర్ధన్, దీపక్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారు అందరూ "జై భీమ్" నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు.

# ఆకస్మిక తనిఖీతో అప్రమత్తమైన వాల్యుయేషన్ కేంద్రం

**విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి**
**-- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**




**బాలానగర్ ఏప్రిల్ 16 ( పీపుల్స్ న్యూస్):**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ పరిధిలోని ఎన్ఎస్ కెకె పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి సమాధాన పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని బుధవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఫైజాన్ అహ్మద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి కూడా పాల్గొన్నారు. మూల్యాంకన కేంద్రంలో జరుగుతున్న పనితీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించి, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమాధాన పత్రాల దిద్దుబాటులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. సమాధాన పత్రాల మూల్యాంకనంలో ఖచ్చితత్వం పాటించాలి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కూలర్లు వంటి సౌకర్యాలు కల్పించాలి నిర్దేశిత గడువులోగా మూల్యాంకన ప్రక్రియ పూర్తి చేయాలి వాల్యుయేషన్ కేంద్రం వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని కట్టుదిట్టంగా నిరోధించాలి ఈ సందర్భంగా ఆయన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, పారదర్శకంగా మరియు సమయ పాలనతో మూల్యాంకన ప్రక్రియ కొనసాగాలని కోరారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో స్పాట్ క్యాంప్ అధికారులు, సహాయక సిబ్బంది, విద్యాశాఖ ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే కీలక ప్రక్రియపై ప్రభుత్వం

# చదువు ద్వారానే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుంది

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**













**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 ( పీపుల్స్ న్యూస్) :**చదువు ద్వారా మాత్రమే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. బుధవారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ఆకుల వారి గణపురం ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వసతి గృహంలోని గదులను, వంట శాలను, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులతో వసతి గృహ నిర్వహణ, అధికారుల తీరును, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు, పరిశుభ్రత, ఆహార నాణ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి గదిని పరిశీలిస్తూ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. తరగతి గదుల్లో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు సక్రమంగా పనిచేస్తూ విద్యార్థులకు తగిన వెలుతురు అందేలా చూడాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. అలాగే డోర్లు, కిటికీలు బాగుండేలా చూసుకోవాలని , మూత్రశాలలు (టాయిలెట్లు) పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. డైనింగ్ హాల్‌ను పరిశీలించిన ఆయన, భోజనశాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా తరచుగా శుభ్రపరచాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, మెనూ ప్రకారం భోజనం వడ్డించాలన్నారు. స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఆహార పదార్థాల నిల్వ, నాణ్యతపై ప్రశ్నలు అడిగి, సరైన విధంగా నిర్వహణ ఉండాలని తెలిపారు. వంటగదిలో తయారవుతున్న భోజనాన్ని పరిశీలించి, ఎలా వండుతున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు పట్టికను కూడా పరిశీలించి, వారి ఆరోగ్యం, వసతి పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న తరగతి గదుల నిర్మాణ పనులను అత్యంత నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పేదరికం నుంచి బయటపడటానికి విద్య ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించానని గుర్తు చేశారు. పట్టుదలతో చదివితేనే సమాజంలో గౌరవప్రదమైన స్థానానికి చేరుకోవడమే కాకుండా, మరో పదిమందికి సహాయం చేయగలిగే సామర్థ్యం వస్తుందని తెలిపారు. పాఠశాల ఆవరణలో క్రీడా వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. విద్యార్థులు ఒకరికొకరు తోడుగా ఉంటూ, చక్కగా చదువుకుని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిడి జనార్ధన్, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొమురయ్యకు 'దళితరత్న' పురస్కారం





**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త ఎనగందుల కొమురయ్య కు 'దళిత రత్న' అవార్డు లభించింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ ద్వారా ములుగు డివిజన్ అధ్యక్షుడిగా 2016లో కొత్త జిల్లాలు ఏర్పడిన అనంతరం భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షుడిగా, 2017లో నూతన జిల్లాగా ఏర్పడిన ములుగు జిల్లా అధ్యక్షుడిగా దళితులు,అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను గుర్తించి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి 2026 హైదరాబాదు లోని రవీంద్ర భారతిలో మంగళవారం జయంతి ఉత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కో చైర్మన్ లు దొమ్మాటి సుదర్శన్ బాబు, అల్లిబిల్లి మహేందర్ ల చేతిలో మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దుర్మార్టి సుదర్శన్ బాబు ఈ గౌరవాన్ని కల్పించారు. తన చేసిన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన నిర్వాహకులకు షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ నాయకులు సీనపల్లి కొమరయ్య, మనోహర్, రాష్ట్ర నాయకులు ఎర్ర చంద్రమౌళి లకు అవార్డు గ్రహీత ఎనగందుల కొమురయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి కోసం ఉద్యమం యువత భవిష్యత్తుకు

**బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న భరోసా, ఇటువంటి వారే నిజమైన ప్రజా నాయకులు" అంటున్న ప్రజలు**



**మంగపేట ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లా యువతీ యువకుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు భూక్య జంపన్న ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ విడత మెగా జాబ్ మేళా మంగపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సాగిన ఈ కార్యక్రమం నిరుద్యోగ యువతకు ఆశాకిరణంగా మారింది.గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకూ యువతకు ఉపాధి అవకాశాలు అందించాలనే స్పష్టమైన లక్ష్యంతో భూక్య జంపన్న చేపడుతున్న ఈ జాబ్ మేళాలు జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నాయి. "విద్య -- వైద్యం -- ఉపాధి" అనే మూడు ప్రధాన సూత్రాలను కార్యాచరణలో చూపిస్తూ, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా వారి భవిష్యత్తుకు దారి చూపిస్తున్న నాయకుడిగా జంపన్న ఎదుగుతున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ, "భూక్య జంపన్న సేవలు జిల్లాకు ఆదర్శం. యువత కోసం ఆయన తీసుకుంటున్న ప్రతి అడుగు అభినందనీయం. వరుసగా జాబ్ మేళాలు నిర్వహిస్తూ వైల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం గొప్ప విషయం. ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలి" అని ప్రశంసించారు.ఈ సందర్భంగా పలువురు యువతీ యువకులు, స్థానిక ప్రజలు మాట్లాడుతూ, "ఇటువంటి నాయకులే నిజమైన ప్రజా సేవకులు. మాటలకే పరిమితం కాకుండా పనులతో ముందుండే భూక్య జంపన్న లాంటి వారే లీడర్‌గా రావాలి" అని అభిప్రాయపడ్డారు.మొత్తంగా, భూక్య జంపన్న నాయకత్వంలో జరుగుతున్న ఈ మెగా జాబ్ మేళాలు ములుగు జిల్లాలో ఉపాధి ఉద్యమంగా మారుతూ, యువతలో నూతన ఆశలు నింపుతున్నాయి. జిల్లాలో మార్పుకు దారితీసే ఈ ప్రయత్నాలు భవిష్యత్తులో మరింత విస్తరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో నిర్వహకులు భూక్య జంపన్న తో పాటు కాకులమర్రి ప్రదీప్ రావు తాటి కృష్ణ చిట్టి మల్ల సమ్మయ్య ,కొమరం ధనలక్ష్మి సిద్ధం లక్ష్మణరావు తూక్కని శ్రీనివాస్ కుర్బన్‌అలీ యలవర్తి శ్రీనివాసరావు సత్యనారాయణ ,చారి అయూబ్ కాటూరి సుగుణస్థానిక నాయకులు ఏం పెళ్లి రాజు పడిదల మహేందర్ అన్నారపు నాగార్జున వివిధ కంపెనీల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## రాయినిగూడెం కేంద్రంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం తక్షణమే ఏర్పాటు చేయాలి

**రైతు వేదిక వద్ద సిపిఎం. సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో రైతుల మహాధర్నా కలెక్టర్ పంచాయతీ రాజ్ -శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కి విజ్ఞప్తి చేసిన రైతులు**




**(రాయినిగూడెం) ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 ( పీపుల్స్ న్యూస్) :** ములుగు మండలంలోని ఏజెన్సీ ప్రాంతమైన రాయినిగూడెం కేంద్రంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని సిపిఎం. సీపీఐ ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్ మంకిడి కృష్ణ లు జిల్లా కలెక్టర్ మంత్రి కి విజ్ఞప్తి చేయడం జరిగింది.. ఈ సందర్భంగారాయిని గూడెం రైతు వేదిక వద్ద మొక్కజొన్న రైతులతో మహాధర్నా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రవి గౌడ్ మంకిడి కృష్ణ లు మాట్లాడుతూ ఏజెన్సీలో వారితోపాటు మొక్కజొన్న కూడా సమానంగా పండించడం జరిగిందని గిట్టుబాటు ధర లేక మొక్కజొన్న రైతులు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని కావున రాయిని గూడెం కేంద్రంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం తక్షణమే ఏర్పాట అయ్యేలా చూడాలని వారి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆగబోయిన పోతయ్య కల్తీ తిరుపతి.వట్టం సమ్మయ్య దెబ్బగట్ల స్వామి. దబగట్ల రామస్వామి. గట్టి నరసయ్య తవిటి సమ్మయ్య గొంది రవికుమార్. సాంబయ్య.ఇక ఎల్లార్ నారాయణ. వజ్జ సాంబయ్య. ఆగబోయిన రవి.వజ్జ నర్సయ్య.చెరుకుల పుల్లయ్య తో పాటు 20 మంది రైతులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారంలో సర్పంచ్ అకస్మాత్తు తనిఖీలు









**అంగన్‌వాడీలు, పాఠశాలలు మరియు ఆసుపత్రి సందర్శన**

**ఏటూరునాగారం, ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (పీపుల్స్ న్యూస్):** ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ సంస్థలను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న సేవలను స్వయంగా పర్యవేక్షించేందుకు ఆమె ఈ తనిఖీలు చేపట్టారు.అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, కేంద్రాల నిర్వహణను పరిశీలించారు. రిజిస్టర్లను తనిఖీ చేసి, పిల్లల హాజరుపై ఆరా తీశారు.ప్రభుత్వ పాఠశాలలు 6. వార్డు అంబేద్కర్ నగర్ విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. తరగతి గదుల పరిశుభ్రత, విద్యా బోధన తీరుపై ఉపాధ్యాయులతో చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రి రామాలయం:ఆసుపత్రిలోని వార్డులను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసు కున్నారు. మందుల లభ్యత మరియు పారిశుద్ధ్యంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు మరియు విద్యా సంస్థలు సక్రమంగా పనిచేసినప్పుడే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుంది. విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయి అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలోస్థానిక వార్డు సభ్యులుపంచాయతీసిబ్బంది పాల్గొన్నారు.

## అధిక ఉష్ణోగ్రతలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలి.**
**వృద్ధులు, చిన్నపిల్లల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (పీపుల్స్ న్యూస్):** జిల్లాలో అధిక ఉష్ణోగ్రత నమోదు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బ బారిన పడకుండా పలు జాగ్రత్తలు పాటించాలని ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అవసరమైతే తప్ప ఎండలో బయటకు రాకూడదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్యలో ఎండ వేడిమి ఎక్కువగా ఉన్నందున దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళకూడదని అన్నారు.అధిక ఉష్ణోగ్రతలో ,ప్రయాణాలు చేసినప్పుడు, పనుల నిమిత్తం వ్యవసాయ క్షేత్రానికి వెళ్లినప్పుడు అధిక ఉష్ణోగ్రత ప్రభావం వల్ల గుండె కొట్టుకోవడం, పల్స్ పెరగడం, ఊపిరితిత్తులు వేగంగా హెచ్చుతగ్గులతో కొట్టుకోవడం, లవణాలు, ఆక్సిజన్ మెదడుకు అందక పోవడం మూలంగా, మెదడు నరాలపై ప్రభావాన్ని చూపి, పిట్స్ , మూర్ఛ రావడం స్పృహ కోల్పోవడం, కోమాల్లోకి వెళ్లడం, అధిక జరం ,తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం ఒళ్ళు నొప్పులు రావడం లాంటివి సంభవించే అవకాశం ఉంటుందని,ఎండ ఎక్కువగా ఉన్న సమయాలలో తప్పనిసరిగా గొడుగు, కొంగువాలు, టోపీ లేదా రుమాలు తప్పనిసరిగా ఉపయోగించుకునేలా చూసుకోవాలని,త్రాగునీరు, నిమ్మరసం, కొబ్బరి నీళ్ళు వంటివి కూడా సేవించాలని అన్నారు. పలచటి మజ్జిగ, గ్లూకోజ్ నీరు చిటికెడు ఉప్పు, చెంచా చక్కెర ఒక గ్లాసు నీటిలో కలుపుకొని ఇంట్లోనే తయారు చేయబడిన ఓ.ఆర్.ఎస్. ద్రావణం త్రాగించినట్లయితే వడదెబ్బ నుండి త్వరగా ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. వడదెబ్బ తగిలిన వారిని చల్లని ప్రదేశంలో ఉంచేలా చూడాలని, శరీర ఉష్ణోగ్రత పెరుగుతూ ఉంటుంది కనుక సాధారణ ఉష్ణోగ్రత వచ్చే వరకు తడి గుడ్డతో తుడుస్తూ ఉండాలని, వడదెబ్బకు గురి అయిన వారు ప్రాథమిక చికిత్స అనంతరం సాధారణ స్థితికి రాకుంటే, శరీరంలో అధిక ఉష్ణోగ్రత నమోదై చెమట పట్టకపోవడం వాంతులు స్పృహ కోల్పోవడం ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని స్పష్టం చేశారు.గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, వృద్ధులు, అనారోగ్యముతో ఉన్న వారు, వడ గాలులకు గురి కాకుండా కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.వడదెబ్బ జాగ్రత్తలపై టామ్ టామ్,మైక్ అనౌన్స్‌మెంట్ ద్వారా ప్రచారం చేయాలని, గ్రామ పంచాయతీ కార్యాలయంలో, కూడలిలో వడదెబ్బ తగలకుండా ఉండే జాగ్రత్తలను వివరించినట్లు వంటి బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.ఆశా వర్కర్లు, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సమన్వయంతో తగిన పరిమాణంలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకునే విధంగా చూసుకోవాలని సూచించారు.గ్రామ పంచాయతీ సరిహద్దులో, ఎవెన్యూ ప్లాంటేషన్ రోడ్ల వెంబడి నాటిన మొక్కలు రోజుకు రెండు సార్లు పంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయాలని, పశువులకు జంతువులకు ఎండ, వేడి నుండి కాపాడుటకు తగు జాగ్రత్తలు తీసుకొనవలెను. వీటికి నీరు త్రాగుటకు తగిన సదుపాయాలు కల్పించాలని అన్నారు.వేసవి కాలం దృష్ట్యా స్థానిక ప్రజలకు అన్ని గ్రామపంచాయతీలలో మండల కార్యాలయాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు.

## మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**ఏప్రిల్ 27వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు 9 రోజుల పాటు ఉత్సవాల జాతర నిర్వహణ.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**






**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (పీపుల్స్ న్యూస్):** ఏప్రిల్ 27వ తేదీ సోమవారం నుంచి మే 5వ తేదీ మంగళవారం వరకు తొమ్మిది రోజుల పాటు జరిగే మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.బుధవారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ పరిసరాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్రస్థాయిలో పరిశీలించి, బ్రహ్మోత్సవాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాల జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది.అన్ని శాఖల అధికారులు, సమన్వయంతో పనిచేసి భక్తులకు స్వామి వారి దర్శనం సులభతరం చేయాలి అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తుల కోసం క్యూ లైన్లలో నిరంతరం మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఆలయ పరిసరాల్లో, స్నానపు ఘాట్ల వద్ద పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా సంబంధిత అధికారులను ఆదేశించారు.ఉత్సవాలు ముగిసే వరకు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపాలని, వాహనాల పార్కింగ్ విషయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు అందించే ప్రసాదం నాణ్యతగా ఉండాలని, అన్నదాన కార్యక్రమాల వద్ద తోపులాట జరగకుండా క్రమశిక్షణతో కూడిన ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీకి సూచించారు.ఉత్సవాల సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, జనరేటర్లను సిద్ధం చేసుకోవాలని, ఆలయ వీధుల్లో విద్యుత్ దీపాల అలంకరణ మెరుగ్గా ఉండాలని అధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఫైర్ ఇంజన్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో వీరస్వామి, డిపిఓ వెంకయ్య, ఆర్డబ్ల్యూఎస్ మాణిక్యరావు, పంచాయతీరాజ్ ఈ ఈ అజయ్ కుమార్, డి ఎం హెచ్ ఓ గోపాలరావు, డి.ఎస్.పి కిషోర్, అగ్నిమాపక సిబ్బంది, ఆలయ పూజారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్: పోలీసుల వేధింపుల ఆరోపణలు.. మహిళా ఆత్మహత్యాయత్నం



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (పీపుల్స్ న్యూస్):** వరంగల్ నగరంలోని దేశాయిపేటకు చెందిన ఓ మహిళ పోలీసుల వేధింపుల కారణంగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. తన భర్తను తీసుకెళ్లి 12 రోజులు అయినా ఆచూకీ చెప్పలేదని, మామునూరు ఏసీపీ, ఎనుమాముల సీఐ, ఎస్సై బాధ్యులని సూసైడ్ నోట్లో పేర్కొన్నారు. తనపై, తన కుటుంబంపై తప్పుడు కేసులు పెట్టారని, దీనికి కొంతమంది మార్కెట్ వ్యాపారులు కారణమని ఆరోపించారు.

# మండల సభలకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (పీపుల్స్ న్యూస్):**ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 16న మండల కేంద్రాలు, మున్సిపాల్టీలో నిర్వహించనున్న సభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు పలు సూచనలు చేశారు.ముందస్తుగానే సభా వేదికలను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లతో, ఇతర మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో సమావేశమై తగు సూచనలు చేయాలన్నారు. సభలు నిర్వహించే ప్రదేశాలలో తగిన నీడ, తాగునీరు వంటి కనీస వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, నూతన రేషన్ కార్డుల పంపిణీ,సన్న బియ్యం పంపిణీ, గృహలక్ష్మి, మహాలక్ష్మి, ఇందిరా మహిళా శక్తి పథకం,కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సన్న వడ్ల బోనస్,ఇతర సంక్షేమ పథకాల గురించి సభలలో అవగాహన కల్పించడంతో పాటు,ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్దిదారుల వివరాలు చదివి వినిపించాలని, లబ్ధిదారులతో వారి అనుభవాలను ప్రజలకు తెలియజేసేలా చూడాలన్నారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వంటి వాటికి సంబంధించి గ్రామ సభలలో వచ్చిన అర్జీలను మండల సభలకు ముందు తప్పనిసరిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సభలకు ప్రజాప్రతినిధులను తప్పనిసరిగా ఆహ్వానించాలని, అందరూ భాగస్వాములు అయ్యేలా చొరవ చూపాలన్నారు.సభ ప్రారంభ సమయంలో ప్రోటోకాల్ ప్రకారం ముందుగా రాష్ట్ర గేయం, ముఖ్యమంత్రి సందేశం అందరికీ వినిపించాలన్నారు.రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంపొందించేందుకు ఉద్దేశించిన అరైవ్-అలైవ్ కార్యక్రమం గురించి సభల్లో తెలియజేయాలని అన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సభల విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలన్నారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు సంపత్ రావు,జిల్లా పౌరసరఫరాల మేనేజర్, జిల్లా వ్యవసాయ అధికారి, నీటి పారుదల శాఖ ఈఈలు, విద్యుత్ శాఖ అధికారులు, హౌసింగ్ పీడీ, జిల్లా ఉద్యానవన అధికారి, సి.పి.ఓ, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఈఈ, డి.పి.ఓ. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కేంద్రంలో విద్యుత్ కార్మికుల సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపిన

### ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు
### విద్యుత్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలి








**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ములుగు జిల్లా కేంద్రంలో విద్యుత్ కార్మికులు సమ్మె చేస్తున్న కారణంగా వారికి మద్దతు తెలిపి వారి సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు విద్యుత్ కార్మికులకు సరైన పద్ధతిలో చూసుకుందని ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీలు ఇచ్చి నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పైగా అధికారులతో బెదిరించి విధులలో చేరాలని లేకుంటే విధుల నుంచి తొలగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం బెదిరించడం సరైనది కాదని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యుత్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు..

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోరిక గోవింద నాయక్ తాటి కృష్ణ కొమరం ధనలక్ష్మి కాకులమర్రి ప్రదీప్ రావు బైకాని ఓదేలు బైకాని సాగర్ కోళ్ల వెంకన్న చిట్టి మల్ల సమ్మయ్య మహేందర్ సిద్ధం శెట్టిలక్ష్మణరావు తాడూరి రఘు యలవర్తి శ్రీనివాస్ రావు బల్గురి నవీన్ తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# రేజర్ల గ్రామంలో ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

### డెప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి



**ఖమ్మం /సత్తుపల్లి /ఏప్రిల్ 15/(పీపుల్స్ న్యూస్ ):**ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడేందుకు ఈ సబ్ స్టేషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులకు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఎక్కడ కోతలు జరగకుండా అవసరమైన చోట అదనపు విద్యుత్ ఉప కేంద్రాలను నిర్మిస్తున్నామని తెలిపారు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా పేదల సంక్షేమం, అభివృద్ధిని తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం జోడేద్దుల్లాగా ప్రభుత్వం ప్రజలకు అందిస్తోందని పేర్కొన్నారు.ఈ రోజే మూడు కొత్త ఆసుపత్రులను ప్రారంభించడంతో పాటు 4 కొత్త సబ్ స్టేషన్‌లకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. నిన్ననే సత్తుపల్లిలో యంగ్ ఇండియా స్కూల్‌కు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు.పేదల సంక్షేమం కోసం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల వంటి అనేక కార్యక్రమా లను ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్ఈ ఎన్పిడిసిఎల్ శ్రీనివాస చారి, తహసీల్దార్, ఎంపీడీఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# యోగా చేయడంపై చాలా మందికి ఉండే అపోహలు ఇవే.. నిపుణులు ఏమంటున్నారంటే..?



యోగా సాధనను సరిగ్గా చేస్తే అది కేవలం ట్రెండ్‌గా కాకుండా జీవితాంతం ఆరోగ్యం, మానసిక సమతుల్యతకు బలమైన పునాది వేస్తుంది. అయితే ప్రాచుర్యం పెరిగిన కొద్దీ కొన్ని అపోహలు కూడా పెరిగాయి. యోగా అంటే ఏమిటి, అది శరీరానికి ఎలా శిక్షణ ఇస్తుంది, ఫలితాలు ఎలా కనిపిస్తాయి అన్న విషయాల్లో సరైన అవగాహన లేకపోవడం వల్ల ఈ అపోహలు కొనసాగుతున్నాయి. సురక్షిత సాధన ఎలా ఉండాలో కూడా చాలా మందికి తెలియదు. యోగాపై ఉన్న అపోహల గురించి అలాగే దాని వెనుక ఉన్న నిజాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.కేవలం ఆసనాలు మాత్రమే కాదు..యోగా అంటే కేవలం ఆసనాలు మాత్రమే అనుకుంటారు చాలా మంది. యోగాను కేవలం నేడు ఎన్ని ఆసనాలు చేశాం అనే స్థాయికి పరిమితం చేస్తే అది ఒక ప్రదర్శనగా మారుతుంది. వాస్తవానికి ఆసనాలు యోగాలో ఒక భాగం మాత్రమే. శ్వాస, దృష్టి, అవగాహన కూడా అంతే ముఖ్యమైనవి. కేవలం ఆకారాలపై దృష్టి పెట్టడం వల్ల ఒత్తిడి, పోలికలు పెరిగి ఆరోగ్యానికి బదులుగా సమస్యలు వస్తాయి. ఆసనాలను సాధనలో స్థిరత్వం కోసం ఉపయోగించాలి, ప్రదర్శన కోసం కాదు. యోగా కేవలం స్ట్రెచింగ్ మాత్రమే, శక్తి పెరగదు అనే అపోహ కూడా చాలా మందికి ఉంటుంది. యోగాను చాలామంది కేవలం వంపులు, స్ట్రెచింగ్‌గా భావిస్తారు. కానీ సరైన విధంగా చేస్తే ఇది శరీరానికి బలం, సమతుల్యత, కండరాల నియంత్రణ, కీళ్ల స్థిరత్వాన్ని పెంచుతుంది. ప్లాంక్ (ఫలకాసనం), చైర్ పోజ్, సూర్య నమస్కారాల వంటివి శక్తిని పెంచే సాధనలు. యోగాతో పాటు ఇతర వ్యాయామాలు చేయడం కూడా మంచిదే. ముఖ్యంగా శరీరానికి ఏది సరిపోతుందో అదే ఎంచుకోవాలి. అదే విధంగా యోగా ఫలితాలు ఆలస్యంగా వస్తాయనే అపోహ కూడా ఉంది. యోగా ఫలితాలు వెంటనే కనిపించవని చాలామంది భావిస్తారు. కానీ ఇది పూర్తిగా నిజం కాదు. ఒత్తిడి తగ్గడం, శ్వాస మెరుగుపడటం, నిద్ర బాగా పట్టటం వంటి ప్రయోజనాలు త్వరగా కనిపిస్తాయి. అయితే కండరాల బలం, శరీర నిర్మాణ మార్పులు రావడానికి సమయం పడుతుంది. సరైన ఫలితాలు పొందాలంటే నిరంతర సాధన అవసరం. ఫలితాలను కొలిచే విధానం కూడా సరైనదై ఉండాలి.యోగా ఎవరికైనా అనుకూలమే..అలాగే యోగా ప్రారంభించడానికి ఫ్లెక్సిబిలిటీ, ఫిట్‌నెస్ అవసరమని చాలా మంది భావిస్తారు. యోగా చేయాలంటే ముందుగా శరీరం వంగాలి, ఫిట్‌గా ఉండాలి అనుకోవడం పెద్ద అపోహ. యోగా ప్రతి ఒక్కరికీ అనుకూలంగా మార్చుకునే విధంగా ఉంటుంది. కుర్చీలు, గోడ సపోర్ట్, ఇతర మార్పుల వంటివి అందుకే ఉన్నాయి. శరీరం ఎలా ఉందో అలా ప్రారంభించాలి. సరైన మార్గదర్శకత్వంలో సాధన చేస్తే ఎవరికైనా యోగా సాధ్యమే. యోగా సాధన సాధారణంగా మంచిదే అయినా అది పూర్తిగా ప్రమాద రహితం కాదు. తప్పుగా చేసే ఆసనాలు, అధిక ఒత్తిడి, నొప్పిని పట్టించుకోకపోవడం వల్ల గాయాలు వచ్చే ప్రమాదం ఉంది. ముఖ్యంగా కంటి సమస్యలు, అధిక రక్తపోటు, గుండె సమస్యలు, ఎముకల బలహీనత, గర్భధారణ వంటి పరిస్థితుల్లో వైద్య సలహా తీసుకోవాలి. నిపుణుల మార్గదర్శకత్వంలో సాధన చేయడం తప్పనిసరి. యోగాను ప్రదర్శనగా కాకుండా జీవన విధానంగా చూడాలి. ఇది కేవలం ఆసనాలు, స్ట్రెచింగ్ కాదు, అందరికీ అందుబాటులో ఉన్న సాధన. సరైన మార్గంలో, నిరంతరంగా చేస్తే యోగా శరీరానికి బలం, మనసుకు స్థిరత్వం, జీవితానికి నమ్మకాన్ని అందిస్తుందని యోగా నిపుణులు తెలియజేస్తున్నారు.

## అపరమేధావి డా.దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ కళా దినోత్సవ వేడుకలు




**ఖమ్మం /నేలకొండపల్లి/ఏప్రిల్ 15/(పీపుల్స్ న్యూస్):** నేలకొండపల్లి భక్త రామదాసు ప్రెస్ క్లబ్ లో అపరమేధావి డా. జి,దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ కళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. తదనంతరం సంఘం సభ్యులు కేక్ కటింగ్ చేశారు.ఖమ్మం జిల్లా కళాకారుల సంఘం తెల్లగొర్ల లింగస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అపరమేధావి డా. జి, దివ్యమూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దివ్యమూర్తి మాట్లాడుతూ ఇటలీకి చెందిన ప్రముఖ చిత్రకారుడు లియొనార్డో డావెన్సీ పుట్టినరోజు సందర్భంగా ఆయన గౌరవార్థం ఈ ప్రపంచ కళా దినోత్సవం 2012 నుండి నిర్వహిస్తున్నారని తెలియజేశారు. కళ అనగా సృజనాత్మకత, ప్రతిభ అని అన్నారు. ప్రపంచంలో 64 కళలు ఉన్నాయని ఎవరి కళలో వాళ్ళు ప్రతిభ కనపరచాలని అన్నారు . కళలు ఉండడంవల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ నంది అవార్డు గ్రహీత కవి సామ్రాట్ చిలకాబత్తిని వీరబాబు,ఎం.ఆర్.పి.యస్ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు,బిజెపి పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్, తునికి పార్టీ లక్ష్మణాచారి, ఏపూరి సత్యనారాయణ,భిక్షం నాయక్, సూరేపల్లి జ్ఞానరత్నం, కట్టెకోల వెంకటేశ్వర్లు, కుక్కల ప్రభాకర్, లొడంగి కొండలు, లక్ష్మణ చారి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో రోడ్డు భద్రత నియమా నిబంధనలు గురించి అవగాహన

### వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు





**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (పీపుల్స్ న్యూస్):**రోడ్డు భద్రత వారోత్సవాల్లో సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ ఐ పీ ఎస్ యొక్క ఆదేశాల మేరకు వెంకటాపూర్ మండలంలోని పలు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత సీట్ బెల్ట్ యొక్క ప్రాముఖ్యత త్రిబుల్ రైడింగ్ డిఫెన్స్ డ్రైవింగ్ జీబ్రా క్రాసింగ్ సిగ్నల్ లైట్ల ప్రాముఖ్యత గురించి విద్యార్థిని విద్యార్థులకు ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది జవహర్ నగర్ లోని కస్తూర్బా మోడల్ స్కూల్ కస్తూర్బా గాంధీ స్కూల్ లక్ష్మీదేవి పేట ప్రభుత్వ పాఠశాల వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఇట్టి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది

## వాటర్ ఫాస్టింగ్ అంటే ఏమిటి.. ఎలా చేయాలి.. దీంతో కలిగే లాభాలు ఏమిటి..?



వాటర్ ఫాస్టింగ్ అనేది 24 నుండి 72 గంటల పాటు ఎలాంటి ఆహారం లేదా కాలరీల పానీయాలు తీసుకోకుండా కేవలం నీటినే తీసుకునే పద్ధతి. ఇటీవల కాలంలో ఇది ఒక ప్రముఖ ఆరోగ్య ట్రెండ్‌గా మారింది. బరువు తగ్గడం, మెటబాలిజం మెరుగుపరచడం కోసం చాలా మంది ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్, టైమ్-రిస్ట్రిక్టెడ్ ఈటింగ్ వంటి పద్ధతులను అనుసరిస్తున్నారు. అయితే ప్రతి ఫాస్టింగ్ విధానం అందరికీ ఒకే విధంగా పనిచేయదు. నిపుణుల ప్రకారం వాటర్ ఫాస్టింగ్ సమయంలో శరీరంలో జరిగే మార్పులు దశలవారీగా ఉంటాయి. మొదటి 12 గంటల్లో శరీరం నిల్వలో ఉన్న గ్లూకోజ్‌ను వినియోగిస్తుంది. 12 నుండి 24 గంటల మధ్య శరీరం కీటోసిస్ దశలోకి ప్రవేశించి కొవ్వును ఎనర్జీగా ఉపయోగించడం ప్రారంభిస్తుంది. 24 గంటల తర్వాత ఆటోఫాజీ అనే ప్రక్రియ ప్రారంభమవుతుంది, ఇందులో కణాలు తమలోని పాడైన భాగాలను శుభ్రం చేసుకుంటాయి.టైప్ 2 డయాబెటిస్, బరువు తగ్గేందుకు..అలాగే వాటర్ ఫాస్టింగ్ వల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచి రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడుతుంది. లెప్టిన్ హార్మోన్ పనితీరును మెరుగుపరచి ఆకలి నియంత్రణలో సహకరిస్తుంది. దీని వల్ల ఒబేసిటీ, టైప్ 2 డయాబెటిస్ ప్రమాదం తగ్గుతుంది. బరువు తగ్గడంలో కూడా ఇది సహాయపడుతుంది. కాలరీలు తీసుకోకపోవడంతో శరీరం నిల్వలో ఉన్న కొవ్వును ఉపయోగించి శక్తిని పొందుతుంది. మొదట్లో తగ్గేది నీటి బరువు అయినప్పటికీ, తరువాత కొవ్వు తగ్గుదల కూడా జరుగుతుంది. అంతేకాకుండా వాటర్ ఫాస్టింగ్ వల్ల హై బ్లడ్ ప్రెషర్, కొలెస్ట్రాల్, వాపులు వంటి రిస్క్ ఫ్యాక్టర్లు తగ్గి గుండె వ్యాధులు, డయాబెటిస్, కొన్ని క్యాన్సర్ల ప్రమాదం కూడా తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థకు విశ్రాంతి లభించి, శరీరం రిపేర్, రీజనరేషన్ ప్రక్రియలపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుంది. కొంతమందికి ఇది మానసికంగా కూడా ఉపయోగపడుతుంది. మెదడు స్పష్టత పెరగడం, బ్రెయిన్ ఫాగ్ తగ్గడం, మానసిక ప్రశాంతత పెరగడం వంటి లాభాలు కలుగుతాయి. వైద్యుల సలహాతోనే..అయితే వాటర్ ఫాస్టింగ్‌కు కొన్ని ప్రమాదాలు కూడా ఉన్నాయి. తలనొప్పి, తల తిరగడం, అలసట, శక్తి లేమి, డీహైడ్రేషన్, కండర ద్రవ్యరాశి తగ్గడం, పోషక లోపాలు వంటి సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అందుకే ఇది అందరికీ అనుకూలం కాదు. తక్కువ బరువు ఉన్నవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, టైప్ 1 డయాబెటిస్ ఉన్నవారు, ఈటింగ్ డిజార్డర్స్ లేదా గుండె సంబంధిత సమస్యలున్నవారు ఈ విధానాన్ని అనుసరించ కూడదు. వాటర్ ఫాస్టింగ్ ఒక మెటబాలిక్ టూల్ మాత్రమే, ఇది మ్యాజిక్ పరిష్కారం కాదు. దీనిని తప్పనిసరిగా వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# బిహార్ సీఎంగా సమ్రాట్ చౌధరి ప్రమాణస్వీకారం- తొలి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు



**బిహార్ :** రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రాష్ట్రానికి చెందిన సీనియర్ బీజేపీ నేత సమ్రాట్ చౌధరీ నూతన ముఖ్య మంత్రిగా బుధవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. పట్నాలోని లోక్ భవన్‌లో జరిగిన ఘన కార్యక్రమంలో గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్ ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నీతీశ్ కుమార్?తోపాటు పలు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ నాయకులు హాజరయ్యారు.రాజ్యసభకు ఎన్నిక వ్వడంతో నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడం ద్వారా ఆ మార్పులకు నాంది పలికింది. దీంతో బిహార్‌లో తొలిసారిగా బీజేపీ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడం చారిత్రాత్మక ఘట్టంగా మారింది. ఈ నేపథ్యంలో సమ్రాట్ చౌధరీ సీఎం పదవిని చేపట్టడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.హనుమాన్ ఆలయంలో పూజలుఅయితే సమ్రాట్ చౌధరీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ముందు పట్నాలోని పంచముఖి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత లోక్ భవన్‌కు చేరుకుని అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతో పాటు ఉపముఖ్యమంత్రులుగా జేడీయూ సీనియర్ నేతలు విజయ్ కె చౌధరీ, బిజేంద్ర ప్రసాద్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కూటమి సమీకరణం బిహార్ రాజకీయాల్లో కొత్త సమతుల్యతను సూచిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.1968 నవంబరులో జన్మించిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం గల కుటుంబానికి చెందినవారు. ఆయన తండ్రి శకుని చౌధరీ తారాపూర్ నియోజకవర్గం నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రత్యేక గుర్తింపు పొందారు. అదే నియోజకవర్గం నుంచి సమ్రాట్ చౌధరీ 2025 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా విజయం సాధించి తన ప్రభావాన్ని చాటుకున్నారు. సమ్రాట్ చౌధరీ రాజకీయ ప్రస్థానం 1990లలో ప్రారంభమైంది.మొదట ఆర్జేడీలో చేరి రాజకీయాల్లో అడుగుపెట్టారు. అనంతరం జేడీయూలో చేరి కీలక పాత్ర పోషించారు. 2017 చివర్లో బీజేపీలో చేరిన ఆయన పార్టీ అభివృద్ధికి కృషి చేసి కీలక నాయకుడిగా ఎదిగారు. నీతీశ్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వాల్లో వివిధ శాఖలకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించి పరిపాలనా అనుభవం సంపాదించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా సమ్రాట్ చౌధరీ కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 2023 మార్చి నుంచి 2024 జులై వరకు ఆ పదవిలో కొనసాగుతూ పార్టీని బలోపేతం చేశారు. ముఖ్యంగా బీసీ వర్గాల్లో పార్టీకి బలం చేకూర్చడంలో ఆయన పాత్ర ప్రముఖంగా నిలిచింది. కుష్వాహా వర్గానికి చెందిన ఆయనకు ఆ సమాజంలో గట్టి పట్టుంది.ఒకప్పుడు విమర్శలు చేయగా!ఒక దశలో నీతీశ్ కుమార్‌పై తీవ్ర విమర్శలు గుప్పిం చిన సమ్రాట్ చౌధరీ, ఆయనను అధికారంలో నుంచి దింపేవరకు తలపాగా తొలగించనని ప్రకటించడం అప్పట్లో రాజకీయంగా పెద్ద చర్చకు దారితీసింది. అయితే తర్వాత రాజకీయ సమీకరణాలు మారడంతో జేడీయూ మళ్లీ బీజేపీతో చేతులు కలపగా, సమ్రాట్ చౌధరీ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. అయోధ్య కు వెళ్లి తన ప్రతిజ్ఞను విరమించడం కూడా అప్పట్లో వార్తల్లో నిలిచింది.2024లో బీజేపీ-జేడీయూ కూటమి పునరుద్ధరణ తర్వాత సమ్రాట్ చౌధరీ ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయం సాధించడంతో ఆయనకు సీఎం పదవి దక్కే అవకాశాలు పెరిగాయి. చివరకు నీతీశ్ కుమార్ రాజీనామాతో ఆ అంచనాలు నిజమయ్యాయి. సమ్రాట్ చౌధరీ ఎదుగుదలలో మరో ముఖ్య అంశం ఆయన సామాజిక వర్గం కుశ్వాహాపై ఉన్న ప్రభావం. ముఖ్యంగా ఓబీసీ వర్గాల్లో ఆయనకు ఉన్న మద్దతు బీజేపీకి కీలక బలం గా మారింది.ఇక కొత్త సీఎం గా సమ్రాట్ చౌధరీ ముందున్న సవాళ్లు కూడా తక్కువ కావు. నీతీశ్ కుమార్ దశాబ్దాల పాలన తర్వాత రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం, కూటమి రాజకీయాలను సమతుల్యం చేయడం వంటి అంశాలు ఆయనకు కీలకంగా మారనున్నాయి. సుశాసన్ బాబుగా పేరుగాంచిన నీతీశ్ పాలన తర్వాత ప్రజల అంచనాలు కూడా ఎక్కువగా ఉండటం గమనార్హంమొత్తంగా చూస్తే, బిహార్ రాజకీయాల్లో ఇది ఒక కొత్త అధ్యాయం ప్రారంభమైనట్లు స్పష్టమవుతోంది. బీజేపీ తొలిసారిగా రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అధికారం చేపట్టడం, సమ్రాట్ చౌధరీ వంటి కొత్త నాయకత్వం బాధ్యతలు స్వీకరించడం రాష్ట్ర భవిష్యత్తుపై ఆసక్తిని పెంచుతోంది. ఇప్పుడు ఆయన నాయకత్వంలో బిహార్ ఎలాంటి దిశగా ముందుకు సాగుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

# కేంద్రంపై విరుచుకుపడ్డ స్టాలిన్




**న్యూఢిల్లీ/చెన్నై, ఏప్రిల్ 15:** దేశ రాజకీయాల్లో నియోజకవర్గాల పునర్విభజన ( బిల్లు హాట్ టాపిక్ అయింది. గేురువారం) లోక్ సభలో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, దక్షిణాది రాష్ట్రాలు మిశ్రమ గళాన్ని వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కేంద్ర తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.డీలిమిటేషన్ ప్రక్రియను దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న 'చారిత్రక అన్యాయం' గా స్టాలిన్ అభివర్ణించారు. 'కేంద్ర ప్రభుత్వం నిప్పుతో చెలగాటం ఆడుతోంది. జనాభా నియంత్రణను సమర్థవంతంగా పాటించి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్రాలకు శిక్ష విధిస్తారా?' అని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు రాజకీయంగా లబ్ధి చేకూర్చి, దక్షిణాది ప్రాబల్యాన్ని తగ్గించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు.తమిళనాడు అంతటా 'బ్లాక్ ఫ్లాగ్' నిరసనఈ బిల్లుకు వ్యతిరేకంగా రేపు తమిళనాడు వ్యాప్తంగా నల్లజెండాలతో నిరసన తెలపాలని డీఎంకే పిలుపునిచ్చింది. ఈ మేరకు ఇంటింటిపై నల్లజెండాలు ఎగురవేయాలని రాష్ట్ర ప్రజలను స్టాలిన్ కోరారు. 'తమిళనాడు పోరాడుతుంది.. తమిళనాడు గెలుస్తుంది' అంటూ ఆయన ప్రకటించారు.జనాభా ప్రాతి పదికన నియోజకవర్గాల విభజన జరిగితే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల లోకసభ సీట్లు తగ్గి, ఉత్తరాది రాష్ట్రాల సీట్లు భారీగా పెరుగుతాయన్నది సీఎం స్టాలిన్ అభియోగం. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల పోరాటం చేస్తామని స్టాలిన్ స్పష్టం చేశారు. ఒకవేళ కేంద్రం ఈ బిల్లును ఉపసంహరించుకోకపోతే భారీ మూల్యం తప్పదని ఆయన హెచ్చరించారు. మరోవైపు, రేపు పార్లమెంటులో ఈ బిల్లు ప్రవేశపెట్టనున్న తరుణంలో విపక్షాలు ఐక్య పోరాటానికి సిద్ధమవుతున్నాయి. రాజ్యాంగ విలువలు, సమాఖ్య స్ఫూర్తిని కాపాడాలని కోరుతూ గళం ఎత్తేందుకు సిద్ధమయ్యాయి. ఈ పోరు కేవలం కాదు, దక్షిణాది రాష్ట్రాల ఉనికి, గౌరవం కోసమని విపక్ష పార్టీలు చెబుతున్నాయి.

# రాఘవ్ చద్దాకు జడ్‌ం సెక్యూరిటీ తొలగించిన ఆప్ ప్రభుత్వం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** కొంతకాలంగా ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దాకు, ఆమ్ ఆద్మీ పార్టీకి మధ్య వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాఘవ్ చద్దాకు కల్పించిన జడ్‌ంసెక్యూరిటీని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ సెక్యూరిటీని రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన గంటల వ్యవధిలోనే కేంద్రం ఆయనకు జడ్ కేటగిరి సెక్యూరిటీని ఏర్పాటు చేసింది. దీనిపై కేంద్ర హోం శాఖ ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.ఈ సెక్యూరిటీ ఆయనకు పంజాబ్‌తోపాటు ఢిల్లీలో కూడా వర్తిస్తుంది. జడ్ సెక్యూరిటీలో పారామిలిటరీ సైనికులు కూడా ఉంటారు. ప్రస్తుతానికి చద్దాకు ఢిల్లీ పోలీసులు గట్టి భద్రత కల్పిస్తున్నారు. కేంద్రం పూర్తి భద్రత కల్పించేవరకు ఢిల్లీ పోలీసులదే బాధ్యత. ఇంటెలిజెన్స్ బ్యూరో అందించిన సమాచారం ఆధారంగా కేంద్రం ఈ భద్రత ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. చద్దాకు భద్రత తొలగించడం ద్వారా ఆమ్ ఆద్మీ పార్టీకి, చద్దాకు మరింత దూరం పెరిగిందని స్పష్టమవుతోంది. రాజ్యసభలో చద్దా ఆప్ తరఫున ఎంపీగా కొనసాగుతున్నారు. ఆయనకు ఇంత వరకు పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వమే జడ్‌ం సెక్యూరిటీ కల్పిస్తూ వచ్చింది. రాజ్యసభలోనూ చద్దాకు ఆప్ మంచి స్థానం ఇచ్చింది. రాజ్యసభలో ఆప్ తరఫున డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా నియమించింది. ఇటీవల ఉన్నట్లుండి చద్దాను ఆ పదవి నుంచి తొలగించింది.

# మోదీ తప్పుదోవ పట్టించే వ్యక్తి- డీలిమిటేషన్ విషయంలో దేశాన్ని మోసం చేస్తున్నారు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** నియోజకవర్గాల పునర్విభజన విషయంలో ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ మండిపడి ంది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో ప్రభు త్వం తీసుకురానున్న బిల్లులు షోకాల్డ్ లీడర్ (మోదీని ఉద్దేశించి) ఇచ్చిన హామీలకు విరుద్ధం గా ఉన్నాయని ఆరోపించింది. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో మోదీ దేశాన్ని ఉద్దేశపూర్వకంగా మోసం చేస్తున్నారని విమర్శించింది. డీలిమిటేషన్ వల్ల లోక్‌సభలో దేశంలోని దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలు, తూర్పున ఉన్న రాష్ట్రాలు తమ సీట్లను కోల్పోతాయని తెలిపింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్) జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు."ప్రధాని మోదీకి ప్రజలను తప్పుదోవ పట్టించడంలో అసమానమైన సామర్థ్యం ఉంది. అదే ఆయనలోని ఏకైక ప్రత్యేక లక్షణం. ఆయన (మోదీ) పొరపాటున కూడా నిజం చెప్పే అలవాటు లేని వ్యక్తి. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో మోదీ దేశాన్ని ఉద్దేశపూర్వకంగా మోసం చేశారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో కేంద్ర సర్కార్ తీసుకొచ్చే బిల్లులు, మోదీ ఇస్తున్న హామీలన్నింటికీ విరుద్ధంగా ఉన్నాయి. ప్రధాని, ఆయన సహచరులు కొందరు చెప్పినట్లుగా లోక్‌సభలో అన్ని రాష్ట్రాలకు ఏకరీతిగా, దామాషా ప్రకారం సీట్లను పెంచుతామన్న మాట ఏమైంది? అది జరగలేదు. ప్రధాని హామీలను నమ్మలేం. నియోజకవర్గాల పునర్విభజన వంటి సున్నితమైన విషయంలో కూడా ఆయన తన అధికార దాహం నుంచి బయటపడి ఒక రాజనీతిజ్ఞుడిగా వ్యవహరించలేకపోతున్నారు. " అని జైరాం రమేశ్ మండిపడ్డారు.ఈ బిల్లు దురుద్దేశపూరితమైనది, కుట్రపూరితమైనది : కాంగ్రెస్ ఎంపీ జన ప్రక్రియ కోసం ప్రతిపాదించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026పై కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ పి. చిదంబరం మండిపడ్డారు. ఈ బిల్లును దురుద్దేశపూరితమైన, కుట్రపూరితమైనదిగా అభివర్ణించారు. ఈ బిల్లు ద్వారా పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు."లోక్‌సభ స్థానాల సంఖ్యను 50 శాతం పెంచినా ఆ పెరుగుదల ప్రతి రాష్ట్రానికి దామాషా పద్ధతిలో వర్తించదు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ అనేది ఆయా నియోజక వర్గాల జనాభా ఆధారంగా జరుగుతుంది. ఈ ప్రక్రియ ఫలితంగా లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24.3 శాతం నుంచి సుమారు 20.7 శాతానికి తగ్గిపోతుంది. గత వారం నేను వ్యక్తం చేసిన ఆందోళనలు నిజమయ్యాయి. లోక్‌సభ సీట్ల సంఖ్య 543 నుంచి 815కి అంటే 50 శాతం పెరిగినప్పుడు, తమిళనాడులో ఎంపీ సీట్ల సంఖ్య 39 నుంచి 58కి పెరుగుతున్నట్లు పైకి కనిపిస్తుంది. కానీ ఇది ఒక భ్రమ మాత్రమే. నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు తమిళనాడులో లోక్‌సభ స్థానాల సంఖ్య తిరిగి 46కి తగ్గిపోతుంది. మరోవైపు, ఉత్తర్‌ప్రదేశ్ సీట్ల సంఖ్య మొదట 80 నుంచి 120కి పెరుగుతుంది. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత అది మరింత పెరిగి సుమారు 140కి చేరుకుంటుంది. సమాఖ్య వ్యవస్థ సమతుల్యతను సమూలంగా మార్చివేసేందుకు ఉద్దేశించిన ఒక దురుద్దేశపూరితమైన, కుట్రపూరితమైన చర్య ఇది. దీనిని కచ్చితంగా వ్యతిరేకించాలి. " అని చిదంబరం వ్యాఖ్యానించారు. రిజిజుపై మాణికం ఠాగూర్ మండిపాటు మరోవైపు, డీలిమిటేషన్ ప్రక్రియపై కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ మండిపడ్డారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో భాగంగా లోక్‌సభ సీట్లను పెంచాలన్న ప్రతిపాదనను వివక్ష చర్యగా పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగుతుందని కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రతి వర్గానికి, ప్రాంతానికి, రాష్ట్రానికి సముచిత ప్రాతినిధ్యం ఉంటుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసినం దుకు, తక్కువ జనాభా ఉన్నందుకు దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని, నైష్పత్తిక ప్రాతిపదికన సీట్లు పెంచుతున్నందున అవి లాభపడతాయని వెల్లడించారు. డీలిమిటేషన్ చేపట్టడం దక్షిణాది రాష్ట్రాలకూ అదృష్టమేనని కొనియాడారు. ఈ నేపథ్యంలో రిజిజు వ్యాఖ్యలకు మాణికం ఠాగూర్ కౌంటర్ వేశారు.

# మహిళలకు నెలకు రూ.2000




**చెన్నై:** బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాలకు సమానంగా లబ్ధిచేకూర్చుతుందని కేంద్రమంత్రి జేపీ నడ్డా అన్నారు. మహిళలకు నెల రూ.2 వేలు ఇస్తామని, అలాగే తమిళ సంప్రదాయ పండుగ తైపూసం ను రాష్ట్ర ఉత్సవంగా జరుపనున్నట్లు ప్రకటించారు. గిండిలోని ఓ హోటల్‌లో మంగళవారం ఉదయం రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి జేపీ నడ్డా ముఖ్యఅతిథిగా హాజరై బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు.ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబబాధ్యతలు నిర్వర్తిస్తున్న మహిళలందరికి ప్రతినెలా రూ. 2వేల ఆర్థిక సాయంతో పాటు యేడాదికొకమారు ప్రతి కుటుంబానికి రూ.10వేల చొప్పున పంపిణీ చేస్తామన్నారు. అలాగే ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పొంగల్, తమిళ ఉగాది, దీపావళి సమయంలో అందజేస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను పూర్తిస్థాయిలో అడ్డుకునేలా 'జీరో-ఎ?ఫఐఆర్' విధానాన్ని ప్రవేశపెట్టనున్న ట్లు తెలిపారు. బాధితుల తరఫున న్యాయస్థానాల్లో సాక్ష్యం చెబుతున్నవారికి భద్రతకల్పించడంతో పాటు లైంగిక వేధింపులు, అత్యాచార కేసుల విచారణల నిమిత్తం ప్రత్యేక ఫాస్ట్‌కోర్టులు ఏర్పా టు చేస్తామన్నారు. న్యాయస్థా నాలు, బస్సులు, పాఠశాలలు, కళాశాలల్లో 'నిర్భయనిధి' తో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. మహిళల నేతృత్వంలో పనిచేస్తున్న సహకా రసంఘాలు, స్వయం సహాయక బృందాలకు, చిన్న,సూక్ష్మ పరిశ్రమలకు, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకునేందుకు వీలుగా రూ.50లక్షల వరకు వడ్డీలేని రుణం మంజూరు చేస్తామని కేంద్రమంత్రి వెల్లడించారు. తైపూసం ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తామన్నారు. మదురై జిల్లా తిరుప్పరంకుండ్రం కొండ శిఖరంపై కార్తిక దీపం వెలిగించేందుకు తగినఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తమిళనాడును తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శాఖ రూపొందిస్తామని, సముద్రమార్గంలో స్మగ్లింగ్‌ను అడ్డుకునేలా ప్రత్యేక దర్యాప్తు విభాగం ఏర్పా టు, ఈ కేసులపై త్వరితగతిన విచారణ జరిపేందుకు ప్రత్యేక కోర్టులతో పాటు, స్మగ్లింగ్ ముఠాలకు ఎన్‌డీపీఎస చట్టం కింద మరణశిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై, డా.తమిళిసై, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

# వందేమాతరం పాడని ఇద్దరు కార్పొరేటర్లపై ఎఫ్ఐఆర్ నమోదు




**ఇండోర్:** మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ మున్సిపాల్టీకి చెందిన ఇద్దరు కార్పొరేటర్లు.. వందేమాతరం(గీతాన్ని ఆలపించని విషయం తెలిసిందే. మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం సమయంలో జాతీయ గీతం వందేమాతరాన్ని పాడేందుకు నిరాకరించారు. ఏప్రిల్ 8వ తేదీన ఈ ఘటన జరిగింది. కాంగ్రెస్ కార్పొరేటర్ ఫౌజియా షేక్ ఆలిమ్ వందేమాతర గీతం పాడేందుకు వ్యతిరేకించారు. ఇస్లామిక్ విశ్వాసాల ప్రకారం ఆ పాట పాడలేనని చెప్పిందామె. మరో కాప్పొరేటర్ రూబినా ఇక్బాల్ ఖాన్ కూడా ఫౌజియాకు మద్దతు పలికింది. స్వతంత్ర్య కార్పొరేటర్‌గా గెలిచిన రూబినా ఆ తర్వాత కాగ్రెస్ పార్టీలో చేరారు.ఆ ఇద్దరు జాతీయ గీతాన్ని ఆలపించేందుకు నిరాకరించారు. బీజీరోడ్డ పోలీసు స్టేషన్‌లో 196 బీఎన్ఎస్ సెక్షన్ కింద ఫౌజియా, రుబినాపై కేసు నమోదు అయ్యింది. ఆ ఇద్దరికీ సమన్లు ఇచ్చిన పోలీసులు గడిచిన రెండు రోజుల పాటు వారిని విచారించారు. వారి వద్ద నుంచి వాంగ్మూలం తీసుకున్నట్లు పోలీసులు చెప్పారు. కాగ్నిజల్ అఫెన్స్‌గా భావిస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. సమగ్రరీతిలో ఈ కేసును విచారిస్తున్నట్లు చెప్పారు.

# దద్దరిల్లిన సారండా అటవీ ప్రాంతం.. మావోలు, భద్రతా దళాల మధ్య ఎదురుకాల్పులు



**రాంచీ:** జార్ఖండ్‌లోని సారండా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య భీకర ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. చోటా నగర్ పోలీస్ స్టేషన్ పరిధి బాబుదేరా అడవిలో భద్రతా దళాలు కూంబింగ్ చేస్తుండగా (బుధవారం) తెల్లవారుజామున ఇరువర్గాలు ఎదురుపడ్డాయి. దీంతో వారి మధ్య ఎదురుకాల్పులు మట్నదలయ్యాయి.ఈ దాడిలో పలువురు మావోలకు బుల్లెట్ గాయాలు అయ్యాయని, మరికొంతమంది ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేత మిసిర్ బెస్రా కోసం బాబుదేరా అడవిలో సీఆర్పీఎఫ్ కోబ్రా బెటాలియన్, జార్ఖండ్ జాగ్వార్, జిల్లా పోలీస్ సంయుక్త బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ సందర్భంగా ఎన్‌కౌంటర్ జరిగింది.ఈ సందర్భంగా ఓ పోలీసు ఉన్నతాధికారి మాట్లాడుతూ..'మిసిర్ బెస్రా కోసం భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహించాయి. వారిని చూడగానే తొలుత మావోయిస్టు దళం కాల్పులు జరిపింది. దీంతో భద్రతా దళాలు ఎదురుకాల్పులకు దిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు చనిపోయినట్లు అనుమానిస్తున్నాం. అయితే, ఇంతవరకూ మృతదేహాలు లభించలేదు. ఇరువైపులా కాల్పులు కొనసాగుతున్నాయి' అని తెలిపారు.

# డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన పనిలేదు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు కోసం చేపట్టే నియోజకవర్గాల పునర్విభజనపై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్రవర్గాలు తెలిపాయి. లోక్‌సభలో అన్ని రాష్ట్రాల వాటాను ఏకరీతిగా 50శాతం పెంచనున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పినట్లు జాతీయ మీడియా పేర్కొంది. దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందాల్సిన పనిలేదని కేంద్రవర్గాలు పేర్కొన్నాయి. 2011 జనాభా లెక్కలు ఇక్కడ నిర్ణయాత్మక అంశం కావని తెలిపాయి. అంటే దామాషా పరంగా చూస్తే ఎటువంటి మార్పూ ఉండదని, ప్రాతినిధ్యం తగ్గుతుందేమోనన్న దక్షిణాది ఆందోళనలను ఈ విధానం నివారిస్తుందని వివరించాయి. దక్షిణాది రాష్ట్రాలకు ఎటువంటి నష్టమూ వాటిల్లదని, ప్రతీ రాష్ట్రానికి కేటాయించిన సీట్ల సంఖ్య కూడా 50 శాతం పెరుగుతుందని స్పష్టం చేశాయి.అన్ని పార్టీలతో మాట్లాడిన తర్వాతే ఒక నిర్ణయం : నిర్మలా సీతారామన్ మరోవైపు నియోజకవర్గాల పునర్విభజనను ప్రతిపక్ష కూటమి వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్? స్పందించారు. డీలిమిటేషన్ కమిషన్ ప్రతి రాజకీయ పార్టీని సంప్రదిస్తుందని స్పష్టం చేశారు. బంగాల్?లోని పూర్బ బర్ధమాన్‌లో పర్యటించిన ఆమె, ఈ మేరకు ప్రముఖ వార్త సంస్థ ఏఎన్ఐతో మాట్లాడారు. డీలిమిటేషన్ విభజిస్తుందన్న బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్య లపై నిర్మలా సీతారామన్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఆమె మహిళలకు రిజర్వేషన్లను ఆపి, బంగాల్ ప్రజల మనసుల్లో భయాన్ని నింపడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. "లోక్‌సభలో సీట్లను 850కి పెంపు అనేది ఒక గరిష్ఠ పరిమితి. ప్రతి రాష్ట్రానికి ఒక డీలిమిటేషన్ కమిటీ ఉంటుంది. అది అన్ని పార్టీలతో మాట్లాడిన తర్వాతే ఒక నిర్ణయం తీసుకుంటుంది. మరి భయం ఎందుకు? మీకు ఎస్?ఐఆర్? అంటే భయమా? ఎన్నికల సంఘం, పార్లమెంట్ ఆమోదించిన ప్రతి చట్టం గురించి మీకు భయం. కానీ ఇక్కడ మీరేమీ చేయరు" అని నిర్మలా సీతారామన్ అన్నారు.ఖర్గే నివాసంలో కాంగ్రెస్ కీలక సమావేశం ఇదిలా ఉండగా, పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ల చట్టానికి సంబంధించిన వ్యూహాన్ని చర్చించేందుకు కాంగ్రెస్ కీలక సమావేశం ఏర్పాటు చేసింది. పార్లమెంట్?లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీకి అగ్రనేతలు అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మహిళా రిజర్వేషన్ల అంశంతో పాటు నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కూడా చర్చించారు. కాగా, మహిళా రిజర్వేషన్ల చట్టం, నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వం మంగళవారం ఎంపీలకు పంపిణీ చేసింది.

# దేశానికి దిశ చూపేలా బిల్లులపై చర్చించాలి !

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై పలు విమర్శలు వస్తున్నాయి. పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయ పార్టీలతో పాటు, పౌరసమాజంలోనూ అనుమానాలు ఉన్నాయి. ఈ నెల 16 నుంచి పార్లమెంట్ మూడు రోజుల పాటు ప్రత్యేకంగా సమావేశం కాబోతున్నది. అందువల్ల ఈ విషయంలో అనుమానాలు నివృత్తి చేయాల్సి ఉంది. అనుమానాలు వ్యక్తం చేస్తున్న వారు, ఆందోళనలు చేస్తున్న వారు, విమర్శలు చేస్తున్న వారి అభిప్రయాలకు విలువనివ్వాలి. పార్లమెంట్ వేదికగా సుదీర్ఘంగా చర్చించాలి. విపక్ష, స్వపక్ష నేతలు కూడా పరస్పర వివాదాల జోలికి పోకుండా ప్రజలకు అర్థమయ్యేలా సమగ్రంగా చర్చించాలి. అఖిలపక్ష సమావేశం కన్నా పార్లమెంటులో చర్చించడమే మేలు. ఎందుకంటే ఈ చర్చకు చట్టబద్ధత ఉంటుంది. అలాగే సభ్యుల సూచనలు, సలహాలకు విలువ ఉంటుంది. ఎఐ వినియోగం, సాంకేతికత పెరిగిన ప్రస్తుత కాలంలో ఈ విషయాలపై వాటి సాయం కూడా పొందితే మంచిది. పార్టమెంటులో సుదీర్ఘ ఉపన్యాసాలకు తావులేకుండా, పరస్పర విమర్శలకు చోటు లేకుండా ఈ రెండు అంశాలపై సమగ్రంగా చర్చించాలి. దీనివల్ల ప్రజలకు కూడా అవగాహ కలిగేలా ఉండాలి. రాజకీయపార్టీలు స్వార్థ రాజకీయాలను పక్కన పెట్టి, ఈ అంశాలపై ఓ ఏకాభిప్రాయం వచ్చేలా చూడాలి. ఎందుకంటే మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉంది. నిజానికి మొన్నటి సార్వత్రిక ఎన్నికలకు ముందే పార్లమెంట్ ముందుకు వచ్చింది. అప్పుడే ఇది చట్టంగా మారివుంటే బాగుండేది. కొత్తగా జనాభా లెక్కల తరవాత దీనిని అమలు చేస్తామని గతంలో బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు 2011 జనాభా లెక్కల ప్రకారం అమలు చేస్తే అన్యాయం చేసినట్లు అవుతుంది. 2029లో సార్వత్రిక ఎన్నికలు జరిగితే ప్రజాస్వామ్యం మరింతగా వికసిస్తుందని, బలోపేతం అవుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. విధాన నిర్ణయాల్లో మహిళలు ఎప్పుడైతే క్రియాశీలంగా వ్యవహరిస్తారో అప్పుడు వికసిత్ భారత్ దిశగా ప్రయాణం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని 2029 ఎన్నికల నుంచి అమలు చేసేందుకు 16వ తేదీ నుంచి 3 రోజులపాటు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో సవరణలను చేపట్టనున్న నేపథ్యంలో దేశంలోని మహిళలకు ప్రధాని ప్రత్యేకంగా లేఖ రాశారు. నిజానికి ఇప్పటికే మహిళల రిజర్వేషన్లు అమలు జరిగివుండాల్సింది. అనేక రంగాల్లో మహిళలు రాణిస్తున్నందున చట్టసభల్లోనూ వారి భాగస్వామ్యం పెరగాల్సిందే. చట్టసభల్లో వారి వాణి బలంగా వినిపిస్తే ప్రజాసామ్యం మరింత బలోపేతం అవుతుంది. అయితే లోక్‌సభ సీట్లు పెరిగితేనే మహిళల రిజర్వేషన్లు అమలు సులువవుతందని ప్రభుత్వ వాదనగా ఉంది. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి వీలుగా ఇప్పుడున్న లోక్‌సభ స్థానాల గరిష్ఠ సంఖ్య 550ని గరిష్ఠంగా 850 వరకూ పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 2027 జనాభా లెక్కల నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ అందుకు సంబంధించి లెక్కలు వెలువడటానికి ఆలస్యమవుతుందన్న ఉద్దేశంతోనే ముందస్తు గా ఈ రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకొస్తున్నట్లు కేంద ప్రభుత్వం పేర్కొంది. దాని ప్రకారం వెళ్తే ప్రజాస్వామ్య పక్రియలో మహిళా భాగస్వామ్యం పెంచడంలో జాప్యం జరుగుతుందని అభిప్రాయపడింది. కేంద్ర ప్రభుత్వం ఏ జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనేదీ ఈ బిల్లులో చెప్పలేదు. అయితే డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కోసం ప్రతిపాదించిన బిల్లులో ఆ కమిషన్ ఏర్పాటయ్యే నాటికి అందుబాటు లో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను పునర్విభజించనున్నట్లు పేర్కొంది. అంటే దాని ప్రకారం ప్రస్తుతం అందుబాటు లో ఉన్న తాజా జనాభా లెక్కలు 2011వే కాబట్టి వాటి ప్రాతిపదికనే నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశముంది. 850 సీట్లను ఏ ప్రాతిపదికన పెంచబోయేదీ ఈ బిల్లులో స్పష్టత ఇవ్వకున్నా పార్లమెంటులో చర్చ సందర్భంగా ప్రభుత్వం చెప్పే అవకాశం ఉంది. అప్పుడు అన్ని రాష్ట్రాల్లో స్థానాలను 50శాతం పెంచుతామని చెబితే ఏయే రాష్ట్రాల్లో అసెంబ్లీ, పార్లమెంటు సీట్లు ఎన్ని పెరుగుతాయన్న దానిపై స్పష్టత వస్తుంది. ఆ రాష్ట్రాలకు వచ్చిన సీట్లను అంతర్గతంగా



పునర్విభజించుకోవడానికి 2011 జనాభా లెక్కలు పనికొస్తాయి. అలా కాకుండా దేశం మొత్తాన్ని యూనిట్‌గా తీసుకొని 2011 జనాభా లెక్కల ఆధారంగానే పునర్విభజన చేపట్టాలని నిర్ణయిస్తే డీలిమిటేషన్ కమిషన్ అంతిమంగా నివేదిక ఇచ్చేంత వరకూ ఏ రాష్ట్రం లో ఎన్ని సీట్లు పెరుగుతాయన్న దానిపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కమిషన్‌కు సహాయ పడటానికి ప్రతి రాష్ట్రం నుంచి 10 మందిని నియమిస్తారు. ఇందులో ఐదుగురు ఎంపీలు, ఐదుగురు ఎమ్మెల్యేలుంటారు. లోక్‌సభ సభ్యులను లోక్‌సభ స్పీకర్, ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ నామినేట్ చేస్తారు. నియోజకవర్గాల పునర్విభజన కోసం రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్, సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియా, వారి నామినీలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులను, భౌగోళిక పరిస్థితులపై అవగాహన ఉన్న నిపుణులను, ఇతరత్రా అవసరమైన వారిని పిలిచి మాట్లాడే అధికారం ఈ కమిషన్‌కు ఉంటుంది. కమిషన్ సభ్యుల్లో భిన్నాభిప్రాయాలు ఏర్పడితే మెజారిటీ సభ్యుల అభిప్రాయం చెల్లుబాటవుతుంది. డీలిమిటేషన్ బిల్లులో ఈ కమిషన్ ఏర్పాటు కావడానికి ముందు అందుబాటులో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజక వర్గాల పునర్విభజన జరుగుతుందని చెప్పింది తప్పితే స్పష్టంగా ఫలానా జనాభా లెక్కల ప్రాతిపదికన అని చెప్పలేదు. 2027 జనాభా లెక్కల సేకరణ జరుగుతున్న తరుణంలో 2011 జనాభా లెక్కలను ఎలా ప్రాతిపదికగా తీసుకుంటారని ప్రతిపక్షాలు ప్రశ్నించే వీలుండటంతో ఆ దాడి నుంచి తప్పించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తెలివిగా కమిషన్ ఏర్పాటయ్యే నాటికి ముందున్న జనాభా లెక్కల ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పినట్లు కనిపిస్తోంది. అయితే ఇవన్నీ ఒక పజిల్‌లలాగా కనిపిస్తున్నాయి. అందువల్ల పార్లమెంట్ చర్చకు విలువ ఉంటుంది. అఖిలపక్షం కన్నా పార్లమెంటులో చేస చర్చలకే ప్రాధాన్యం ఉంటుంది. విపక్షాలకు ఉన్న అనుమానాలను తీర్చాల్సిన బాధ్యత అధికార పక్షానిది. అనుమానాలను సహేతుకంగా ప్రస్తావించడం ద్వారా విపక్షాలు తమవంతుగా కృషి చేయాలి. అప్పుడే ఈ రెండు బిల్లులపై సమగ్ర చర్చకు అవకాశం ఉంటుంది.

## మహిళాబిల్లు, పునర్విభజన చట్టం

**రెంటికీ లింకుపై విపక్షాల ఆందోళన**

**పార్లమెంట్‌లో జరిగే చర్చతో తేలనున్న విషయం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 15:** చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడానికి, నియోజకవర్గాల పునర్విభజనకు లింకు పెట్టడం ఎందుకని ప్రభుత్వాన్ని విపక్ష రాజకీయ పార్టీలు నిలదీస్తున్నాయి. ఇందులో కుట్ర కోణం దాగివుందని అంటున్నాయి. నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ఇప్పటికే దీనిపై అనేక కోణాల్లో విమర్శలు వస్తున్నాయి. దక్షిణాదికి అన్యాయం జరగబోతోందని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, తమిళనాడు సిఎం స్టాలిన్ తదితరులు ఆరోపిస్తున్నారు. ఈ రెంటిని కలపడంపైనా మండిపడు తున్నారు. అలాగే ఇదే విషయమై సామాజిక ఉద్యమకారులు ప్రశ్నించారు. కేంద్రం ఎంపీలకు పంపిణీ చేసిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై వివిధ పక్షాలకు చెందిన నాయకులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లులో మొత్తం లోక్‌సభ స్థానాలను గరిష్ఠంగా 850కి పెంచాలని ప్రతిపాదించినప్పటికీ వాటిని రాష్ట్రాల వారీగా ఏ ప్రాతిపాదికన అమలు చేస్తారన్న దానిపై స్పష్టత ఇవ్వకపోవడాన్ని ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అనధికారికంగా చెప్పినట్లు ఇప్పుడున్న సీట్లను 50శాతం పెంచితే అన్ని రాష్ట్రాల్లోనూ ఆ వాటా ప్రకారం పెరుగుతాయి. అలాకాకుండా ప్రస్తుతం అందుబాటులో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం... అంటే 2011 జనాభా లెక్కలను ఆధారంగా చేసుకుని నియోజకవర్గాలను పునర్విభజిస్తే కుటుంబ నియంత్రణ అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంటుందని వాదిస్తున్నారు. ఇది ఆందోళనకరంగా కనిపిస్తోందని దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు పలువురు పేర్కొంటున్నారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలంటే నియోజవర్గాల పునర్విభజన చేయకతప్పదన్న అభిప్రాయాన్ని తప్పుపట్టారు. లోక్‌సభ, అసెంబ్లీల్లో ప్రస్తుతం ఉన్న స్థానాల సంఖ్యకు అనుగుణంగానే మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండు చేశారు. ఈ అంశంపై విస్తృతంగా చర్చలు జరపాలని ప్రతి ఒక్కరూ కోరుతున్నారు. ఇందుకు సంబంధించిన బిల్లు ముసాయిదా ప్రతులను ఇంతవరకు ఎంపీలకు ఇవ్వకపోవడాన్ని, ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకపోవడాన్ని ప్రశ్నించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటే లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న సీట్లను 543 నుంచి 850 వరకు పెంచాల్సిన అవసరం ఏముందని నిలదీస్తున్నారు. లోక్‌సభ సీట్లను 850కి పెంచితే అది ప్రపంచంలోనే అతి భారీ చట్ట సభ అవుతుందని అన్నారు. అది సభాకార్యకలాపాల నిర్వహణపై ప్రభావం చూపుతుందని తెలిపారు. గతంలో సభ ఏడాదిలో 150 రోజుల పాటు సభ జరిగేదని ఇప్పుడు 55 రోజులపాటు కూడా జరగడం లేదని గుర్తు చేశారు. రిజర్వేషన్లలో ఓబీసీలకు ఉప కోటా లేకపోవడాన్ని కొందరు ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్లలో కూడా రిజర్వేషన్ల గురించి అప్పుడే చర్చ మొదలయ్యింది. మొత్తంగా ఈ విషయంలో పార్లమెంటులో చర్చ జరిగితే తప్ప సరైన సమాధానం రాదు. అయితే 2011 జనాభా లెక్కల ప్రకారం అయితే పునర్విభజన పక్కన పెట్టాలని అంటున్నారు.

## సిఎం రేవంత్ తీరుపై బిజెపి మండిపాటు

**అనుమానాలతో గందరగోళం సృషించవద్దు**

**రేవంత్ ప్రధానికి లేఖ రాయడంపై పార్టీ నేతల విమర్శలు**



**హైదరాబాద్,ఏప్రిల్15:** మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనపై సిఎం రేవంత్ రెడ్డి అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ రెంటినీ కలపడాన్ని కుట్ర కోణంగా అభిప్రాయపడ్డారు. దీనిపై అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధానికి లేఖ రాశారు. అయితే రేవంత్ అభిప్రాయాలను బిజెపి నేతలు తోసిపుచ్చారు. పార్లమెంట్ అత్యున్నత వేదిక అని, అక్కడే జరగబోతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్‌కు అవగాహన లేదని బండి సంజయ్ కూడా వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాసిన లేఖపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కూడా స్పందించారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. భయాన్ని వ్యాప్తి చేయడం ఆపండి. రాజ్యాంగం లోని ఆర్టికల్ 81ను చదవండి. డీలిమిటేషన్ కేవలం జనాభాపైనే ఆధారపడదు. అవసరమైన ఇతర అంశాలను కూడా డీలిమిటేషన్ కమిషన్ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. సీట్ల పెంపు కోసం ఏ ఫార్ములాను అనుసరించాలనే నిర్ణయాన్ని ఆ కమిషన్‌కే వదిలారు. అయినా ఎలాంటి కారణం లేకుండా మీరు రాజకీయాలు చేస్తున్నారు.. షేమ్ అని రామచందర్‌రావు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దని రేవంత్ అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పెంపుపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కోరారు. కీలక నిర్ణయాల్లో రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలి. డీలిమిటేషన్‌పై అన్ని రాష్ట్రాలు, రాజకీయపార్టీల ఏకాభిప్రాయం సాధించాలి. నియోజకవర్గాల పెంపులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయొద్దు. జాతీయస్థాయిలో విస్తృత అభిప్రాయ సేకరణ తర్వాతే డీలిమిటేషన్ చేయాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో రామచందర్‌రావు స్పందిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇలాంటి అనుమానాలతు, వ్యాఖ్యలతో ఉత్తరాది, దక్షిణాది మధ్య విభేదాలు సృష్టించవద్దని కిషన్ రెడ్డి అన్నారు.

## వెలుగులు నింపే కార్మికుల బతుకుల్లో చీకట్లు



ఒక్క పది నిమిషాలు కరెంటుపోతే మనం అల్లాడిపోతాం. అంతేకాదు, పన్నెండు గంటలు డ్యూటీ చేస్తేనే అయోమయమవుతాం. మరి అలాంటిది కరెంటు కార్మికుల పరిస్థితి ఎప్పుడైనా చూశారా ఇరవై నాలుగు గంటలు, ఎప్పుడు పడితే అప్పుడే, ఎండైనా, వానైనా, రాత్రైనా, ప్రమాదకరమైన పరిస్థితుల్లో విద్యుత్ స్తంభాలెక్కి పనిచేస్తారు. ఏ చిన్న తప్పిదం జరిగినా ప్రాణానికే ముప్పు. అయినా వాళ్లు వెనుకంజ వేయరు. ఎందుకంటే, వారు పనిచేయకుంటే సమాజమే అంధకారమవుతుంది కాబట్టి. మరి అంత శ్రమించేవారికి జీతమెందుకు తక్కువ అనుకుంటున్నారా అదే ఇక్కడ మనం అర్థం చేసుకోవాల్సింది. ''ఒక గుడ్డివాడికి చూపు రాగానే మొట్టమొదట విసిరేసేది అప్పటివరకు సహాయపడిన చేతికర్రనే'' అన్నట్లు ఓడిపోయినా నాయకులకు, గెలిచినా నాయకులకు కరెంటు కార్మికులు చేతికర్రలాంటోళ్లు. వాళ్లకి పదవి రాగానే కరెంటు కార్మికులను కంటికి కనపడకుండా తిరుగుతారు. అప్పటిదాకా 'మేము ఉన్నాం మీకు అది చేస్తాం ఇది చేస్తా' అన్నోళ్లే ఆఖరికి ఏమి చేయలేని పరిస్థితి.తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు శాశ్వత హోదా కల్పించాడని ఏండ్లతరబడి మొత్తుకున్నా ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఇగ చేస్తాం అగ చేస్తాం అని చెప్పుడే తప్ప చేసిందేమిలేదు. గత 18 ఏళ్లకు పైగా తెలంగాణ విద్యుత్ రంగంలో కాంట్రాక్ట్ కార్మికులుగా సేవలందిస్తున్నవారు. అప్పటి తెలంగాణ ఉద్యమ సమయంలో, వీరి సేవలను క్రమబద్ధీకరిస్తామని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ హామీనిచ్చారు. ఆ హామీ నెరవేరకపోవడంతో, 2016లో విద్యుత్ కార్మిక సంఘాలతో కలిసి నిరసన తెలిపారు. నిరసన కారణంగా జూలై 28, 2017న పారిశ్రామిక వివాదాల చట్టం, 1947లోని సెక్షన్ 12(3) ప్రకారం ఒప్పందం కుదిరింది. జూలై 29, 2017న సంస్థలో విలీనం చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇంతవరకు చూస్తే సమస్య పరిష్కారం దిశగా వెళ్లినట్టే కనిపించింది. అయితే, ''మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు'' కొందరు నిరుద్యోగ యువకులు దీన్ని హైకోర్టులో సవాలు చేసి నీరుగార్చేలా చేశారు. సెప్టెంబర్ 18, 2018న హైకోర్టు కార్మికులకు అనుకూలంగా తీర్పునిస్తూ, సెక్షన్ 12(3) ప్రకారం ఈ సమస్యలను పరిష్కరించుకునే అధికారం విద్యుత్ సంస్థలకు, రాష్ట్ర ప్రభుత్వానికి, కార్మిక సంఘలకు ఉందని స్పష్టం చేసింది.

## డీలిమిటేషన్ కేవలం రాజకీయ సవరణగా మిగలొద్దు

**దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గితే ప్రజా ఉద్యమం తప్పదు**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ హెచ్చరిక**

**హైదరాబాద్,ఏప్రిల్ 15:** నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక జారీ చేశారు. దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గేలా డీలిమిటేషన్ జరిగితే అది కేవలం ఒక రాజకీయ పక్రియగానో లేక చట్ట సవరణ గానో మిగిలిపోదని అన్నారు. మొత్తం దక్షిణ భారతదేశం అంతటా ఒక బలమైన ప్రజా ఉద్యమానికి దారితీస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని తేల్చి చెప్పారు. మూడేళ్ల క్రితం తాము తీసుకున్న దృఢమైన నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. తామంతా గర్వించదగ్గ భారతీయులమని, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అత్యుత్తమ రాష్ట్రాల ప్రతినిధులమని కేటీఆర్ పేర్కొన్నారు. జనాభా నియంత్రణతో పాటు వివిధ రంగాల్లో అద్భుత ప్రగతి సాధిస్తున్న దక్షిణ రాష్ట్రాలకు, ఈ పునర్విభజన వల్ల రాజకీయంగా అన్యాయం జరగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి, వాటి ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు.దేశంలోని అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటులో తమ ప్రజల స్వరాన్ని, ప్రతినిధిత్వాన్ని అణచివేయాలని చూస్తే తాము నిశ్శబ్దంగా చూస్తూ ఉండబోమని స్పష్టం చేశారు. దక్షిణ భారతీయుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని అన్నారు. 'ఢిల్లీ పాలకులు మా మాట వినాలని, బుద్ధి ప్రబలాలని ఆశిస్తున్నాం' అంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.



## నిశ్శబ్ద పోరాటం

మగాడి జీవితమో..
నిశ్శబ్ద ఆరాట పోరాటం
పిల్లాడిగా ఆటపాటలు
తండ్రి వేలు పట్టి నడకలు
అమ్మ ఒడి కన్నీటిని తుడిచే గుడి !

అమ్మ ఒడి లోంచి బడిలోకి..
బతుకు అర్థంతో పాటు..
అర్థాన్ని ఆర్జించే జ్ఞాన సమపార్జన
ఉద్యోగ ఉపాధుల వేటలు
జీవనోపాధికి ఏదో ఒక వృత్తిలో మునకలు !

పెళ్లితో తలపై కుటుంబ భారం
ఎదిగే కొద్దీ తన ఇష్టాల్ని..
చంపుకొని కుటుంబ నవ్వుల కోసం..
అలుపెరుగని అవిశ్రాంత పరుగులు చేస్తూ..
గెలుపోటముల నడుమ నలిగి పోతాడు !

భర్త, తండ్రి అయ్యాక అతనో డైరీ మాత్రమే
తన డైరీ పేజీల్లో ఖర్చులు, బాధలే మరి
చెమట వరదల పెట్టుబడితో..
కుటుంబ నవ్వుల పంటను సాగు చేస్తూ..
అప్పులు, నొప్పులతో ఒంటరై పోతాడు !

తన రెక్కల కింది పెరిగిన పిల్లలు..
ఎదిగి ఎగిరి పోయాక ఒంటరై పోయి..
ఆలి ఒడిలో పిల్లాడిలా ఒరిగి పోతాడు
జీవితాంతం అందరి కోసం బతికి..
చివరగా జ్ఞాపకాలతో మిగిలిపోతాడు !

తను ఎన్నిసార్లు ఓడినా..
కుటుంబం గెలుపును కోరుకుంటూ..
కన్నీటిని కలల సాగుకు వాడుకుంటూ..
చెమట చుక్కలతో సాఫల్య స్నానం చేస్తూ..
ఒంటరిగా వచ్చి ఒంటరిగానే నిష్క్రమిస్తాడు !


మధుపాళీ

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**శెట్టూరు మండలం ఏప్రిల్ 15** కంబదూరు మండలం ఓబగానపల్లి గ్రామం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఓబగానపల్లి గ్రామ ఎస్సీ కాలనీ వాసులు అందరు కలిసి కేక్ కట్టింగ్ చేసి, వెండి రథంలో అంబేద్కర్ గారి ఫోటో పెట్టి డీజేతో ఊరేగింపు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎం ఈ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యళ్లప్పగారి గంగాధర అన్నగారు ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు ఎం ఈ ఎఫ్ మల్లికార్జున అన్న గారు పాల్గొన్నారుద

## నూతన వస్త్ర బహుకరణ వేడుకకు హాజరై చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు .





**ఎన్టీఆర్ ఏప్రిల్ 15** జగ్గయ్యపేట మండలం అన్నవరం గ్రామానికి చెందిన మర్రి సైదాబాబు-మాధవి కుమారుడు కుమార్తె భ్రమర లోకేష్ ల నూతన వస్త్ర బహుకరణ వేడుకకు హాజరై చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు .ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కేత సైదయ్య, బలుసుపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు శీలం ప్రభాకరరావు, మాజీ సర్పంచ్ మీగడ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు చారుగుండ్ల వీరభద్రం, చిగురుపాటి విజయ సారథి, యలమందల శివపాదం మురుకుంట్ల అశోక్, యలమందల శ్రీహరి చారుగండ్ల ఏడు కొండలు, రేగల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## పెనుగంచిప్రోలులో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ - పాల్గొన్న తన్నీరు నాగేశ్వరరావు





**ఎన్టీఆర్ డిస్టిక్ ఏప్రిల్ 15** పెనుగంచిప్రోలు పట్టణంలోని తుఫాన్ కాలనీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగాయి. అంబేద్కర్ యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ వేడుకలకు జగ్గయ్యపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్, మాజీ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ "భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ అందించిన సేవలు చిరస్మరణీయం. కులమతాలకు అతీతంగా సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని తెలిపారు"ఇంతటి మహోన్నతమైన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పెనుగంచిప్రోలు గ్రామ వైసీపీ అధ్యక్షులు గుడిమెట్ల శంకర్ కి , తుఫాన్ కాలనీ అంబేద్కర్ కమిటీ సభ్యులు చింతమాల హరి టీమ్, మరియు గడాటి పెద్దోడు కు నాగేశ్వరరావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం మరియు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా ట్రాఫిక్ డీసీపీ షెరీన్ బేగం ఆదేశాల మేరకు జగ్గయ్యపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గరికపాడు చెక్‌పోస్ట్ వద్ద ట్రాఫిక్ అవగాహన సదస్సు





**ఎన్టీఆర్ డిస్టిక్ ఏప్రిల్ 15**జగయ్యపేట్ట పట్టణంలోని ఈరోజు న ఎన్టీఆర్ జిల్లా ట్రాఫిక్ డీసీపీ షెరీన్ బేగం ఆదేశాల మేరకు జగ్గయ్యపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గరికపాడు చెక్‌పోస్ట్ వద్ద ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వాహనదారులకు రహదారి భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు గురించి వివరంగా అవగాహన కల్పించబడింది.హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత, సీటు బెల్ట్ వినియోగం, వేగ పరిమితులను పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచనలు ఇవ్వబడినవి. అలాగే మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమని తెలియజేయబడింది.గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి వివరించి, వాటి కారణాలు మరియు నివారణ చర్యలపై చర్చించడం జరిగింది. ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతకూ సహకరించాలని సూచించబడింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొని వాహనదారులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

# యునెస్కో జాబితాలో 'భగవద్గీత', భరత మహర్షి 'నాట్యశాస్త్రం'

ప్రపంచ వారసత్వ దినం లేదా అంతర్జాతీయ జ్ఞాపక చిహ్నాలు, ప్రదేశాల దినం సందర్భంగా 18 ఏప్రిల్ 2025 రోజున యునెస్కో "మెమొరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్" జాబితాలో మన భారత దేశానికే గర్వకారణమైన భగవద్గీత, భర్త ముని రచించిన నాట్యశాస్త్రం అనబడే రాతప్రతులను చేర్చుతున్నట్లు వెలువడిన వార్త దేశభక్తులకు ఎంతో సంతోషాన్ని కలిగించడం జరిగింది. ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా 72 దేశాలకు/ఇతర అంతర్జాతీయ సంస్థలకు చెందిన 74 రాతప్రతులను ఈ ప్రతిష్ఠాత్మక జాబితాలో చేర్చడం, అందులో 2 మన గ్రంథాలు చోటు దక్కించుకోవడం సముచితంగా ఉన్నది. వీటితో కలిపి ఇప్పటి వరకు 570 రాతప్రతులు లేదా సంస్థలు యునెస్కో జాబితాలో చోటు దక్కించుకున్నాయి. తరతరాలకు మానవీయ విలువలు, నాట్యశాస్త్ర మెళకువలకు దారి చూపిస్తున్న మన రెండు పురాతన ఇతిహాస గ్రంథాలైన భగవద్గీత, నాట్యశాస్త్రం రాతప్రతులకు ఇప్పటికైనా అంతర్జాతీయ గుర్తింపు రావడం హర్షదాయకం.

భగవంతుడి ఉపదేశం – భగవద్గీత:

హిందూ మతానికి చెందిన ఏకైక అద్భుతమైన ఆధ్యాత్మిక గ్రంథం, క్రీ: పూ: 3137 ప్రాంతంలో చెప్పబడిన భగవద్గీత మన జీవన విలువలను భగవంతుడే కృష్ణుడి రూపంలో బోధించిన జీవిత పాఠం. వేద వ్యాసుడు సంస్కృతంలో రచించిన మహాభారత ఇతిహాసంలోని భీష్మ పర్వం 25వ అధ్యాయం మొదలు 42వ అధ్యాయం వరకూ 18 అధ్యాయాలు 700 శ్లోకాలుగా భగవద్గీత చెప్పబడింది. భగవంతుడి ఉపదేశమే భగవద్గీత పవిత్ర గ్రంథంగా హిందూ సమాజాన్ని నిత్యం జాగృత పరుస్తున్నది. సాక్షాత్తు కృష్ణ భగవానుడే తన శిష్యుడైన అర్జునుడికి బోధించిన జ్ఞానమే గీతోపనిషత్తు లేదా గీతగా కూడా బహుళ ప్రచారం పొందింది. ఉపనిషత్తుల సారం, కర్తవ్యనిర్వహణ పాఠం, పాపహరణకు మార్గమని విశ్వసిస్తూ భగవద్గీతను ఆచరించడం కొనసాగుతోంది. భగవద్గీతలో 18 అధ్యాయాలు లేదా యోగాలు ఉండగా, వాటిలో 1 – 6 వరకు కర్మషట్కము, 7 – 12 వరకు భక్తిషట్కము, 13 – 18 వరకు జ్ఞాన షట్కము అని పిలుస్తారు. భగవద్గీతలోని 18 యోగాల్లో అర్జున, సాంఖ్య, కర్మ, జ్ఞాన, కర్మసన్యాస, ఆత్మసంతృప్తిని, జ్ఞానవిజ్ఞాన, అక్షర పరబ్రహ్మ, రాజవిద్యారాజగుహ్య, విభూతి, విశ్వరూప్, భక్తియోగ, క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ, గుణత్రయవిభాగ, పురుషోత్తమప్రాప్తి, దైవాసురసంపద్విభాగ, శ్రద్ధాత్రయ విభాగ, మోక్షసన్యాస యోగాలు ఉన్నాయి. భారత్ దేశ భాషలతో పాటు అనేక విదేశీ భాషల్లో కూడా అనువదించబడిన భగవద్గీత చూపిన మార్గాన్ని ఎంచుకున్న గాంధీ, రామకృష్ణ పరమహంస, వివేకానంద లాంటి అసంఖ్యాక మేధావులు మనకు నిత్యం ప్రేరణగా నిలుస్తూన్నారు.

భరత మహర్షి రచించిన నాట్యశాస్త్రం:

యునెస్కో మెమొరీ ఆఫ్ ది వరల్డ్ జాబితాలో చోటు దక్కించుకున్న నాట్యశాస్త్రాన్ని (నాట్య అనగా నాట్యం, శాస్త్రం అనగా సైన్స్ అని అర్థం) నాట్యవేదంగా కూడా పిలువబడుతున్నది. శాస్త్రీయ, సంస్కృత కళలకు సంబంధించిన అన్ని అంశాలను కలిగి ఉన్న వివరణాత్మక గ్దిరంథం భారత నాట్యశాస్త్రం. మహర్షి భరతుడు రచించాడు. నాట్య విద్యలో వెలువడిన అఖిల గ్రంథాల్లోకి ప్రమాణమైనది నాట్యశాస్త్ర మహాగ్రంథం. క్రీ పూ 200 – క్రీ శ 200 (500 బిసిఈ నుంచి 500 సిఈ వరకు) మధ్యకాలానికి చెందిన నాట్య వేదంలో 36 అధ్యాయాలు, 6000 శ్లోకాలు ఉన్నాయి. నాట్యానికి ప్రయోజనాలు అనేకం. అన్నింటిలోకి మహారసమే నాట్యశాస్త్ర ప్రధాన ప్రయోజనం. నాట్యశాస్త్ర గ్రంథంలో వేదిక నిర్మాణం, భావ – రస సిద్ధాంతం, భావ వ్యక్తీకరణ, నటనా శైలులు, శరీర కదలికలు లేదా అభినయం, అలంకరణ–దుస్తులు, కళా దర్శకుడి పాత్ర, సంగీత వాయిద్యాలు, కళతో సంగీతాన్ని ఏకీకృతం చేయడం లాంటి ప్రధాన అంశాలు ఉన్నాయి. నాట్య శాస్త్ర కళలో నిఘంటువుగా లేదా ఎన్‌సైక్లోపేడియాగా గుర్తించబడిన భరత మహర్షి నాట్యశాస్త్రం "రస" సిద్ధాంతానికి ప్రసిద్ధి.

అన్ని కాలాలకు అనుగుణంగా ఉన్న ఈ మహాగ్రంథాల నుంచి ప్రపంచ మానవాళి ఎన్నో జీవన విలువను నేర్చుకోవలసి ఉన్నది. హిందువులకు గర్వకారణంగా నిలుస్తున్న భగవద్గీత, నాట్యశాస్త్ర లోతులను తెలుసుకొని, జీవన సన్మార్గాన్ని ఎంచుకొని మోక్షం పొందడానికి మనవజాతి పాటు పడాలి. మన సంస్కృతి సంప్రదాయాలను, వారసత్వ సంపదలను కాపాడుకుంటూ ఇతిహాసాల నుంచి ముక్తి మార్గాలను తెలుసుకుంటూ జీవనయానం చేద్దాం, యునెస్కో గుర్తింపు సందర్భంగా శుభాకాంక్షలు పరస్పరం పంచుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# కంఠ స్వర ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామా !

**(16 ఏప్రిల్ "ప్రపంచ కంఠ స్వర దినోత్సవం" సందర్భంగా)**

మన కంఠ స్వరమే మన గుర్తింపు. కంఠ స్వరమే సంభాషణలకు పునాది. మన స్వరం మనకు ఖ్యాతిని ఆర్జించి పెడుతుంది. మన వాయిస్ సాగినంత కాలం దాని ప్రాధాన్యం తెలియదు. గొంతు పెకలడం మానేస్తే మన కంఠ స్వర శక్తి ఎంతో తెలుస్తుంది. స్వర ఆరోగ్య పరిరక్షణకు మనం తీసుకునే జాగ్రత్తలు చాలా తక్కువ. పౌర సమాజంతో సమాచార వితరణకు స్వరమే మూలాధారం. గట్టిగా అరవడం, కీచు గొంతుతో ఝూంకారం చేయడం, గట్టిగా నవ్వటం, ఏడ్వడం, పాటలు పాడడం, పడని ద్రవ ఆహార పదార్థాలను తీసుకోవడం, సంభాషణా చాతుర్య మెలకువలు తెలవకపోవడం, పొగ తాగడం లాంటి పలు కారణాలతో మన కంఠ స్వరం అనారోగ్యం పాలు అవుతుందని మనకు తెలుసు. కంఠ స్వరం తడబడిన వేళ సత్వరమే గొంతు వైద్యులను సంప్రదించడం విధిగా చేయాలి.

ప్రపంచ కంఠ స్వర దినోత్సవం – 2026 ఇతివృత్తం:

మన కంఠ స్వర ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడానికి, వాయిస్‌ను ప్రభావితం చేసే అంశాలను ప్రచారం చేయడానికి ప్రతి ఏట 16 ఏప్రిల్ రోజున "ప్రపంచ కంఠ స్వర దినోత్సవం" లేదా "వరల్డ్ వాయిస్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. 2026 ప్రపంచ వాయిస్ దినోత్సవం ఇతివృత్తంగా "మన కంఠ స్వరాన్ని సంపక్షించుకోవడం (కేరింగ్ ఫర్ అవర్ వాయిసెస్)" అనబడే అంశాన్ని తీసుకున్నారు. వాయిస్‌లో వచ్చే ప్రతికూల మార్పులను తొలి దశలో గుర్తించడం, సరైన వైద్య చికిత్సలు పొందడం, స్వర సంబంధ ఆరోగ్య పరిరక్షణ పరిశోధనలు కొనసాగించడం, వాయిస్ సమస్యలు ఉన్న వారికి చేయూత ఇవ్వడం, కంఠ స్వర ఆధార కళాకారులను తగు రీతిలో మార్గ నిర్దేశనా చేయడం, వాయిస్ ఆరోగ్య పరిరక్షణకు ముందస్తు జాగ్రత్తలు అవగాహన పరచడం లాంటి అంశాలతో సమాధానం చెప్పవచ్చు.

పాటలు పాడే కళాకారులు, నాటక రంగ కళాకారులు, ఉపాధ్యాయులు, మోటివేషనల్ స్పీకర్స్, ప్రవచనకర్తలు, ఇతర స్వర ఆధార విధులు నిర్వహించే వారు మాత్రం తమ వాయిస్ ఆరోగ్య సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. కంఠ స్వరం మారినట్లు గమనించిన వెంటనే ఈఎన్‌టీ వైద్యుల సలహాలను పొందడానికి అలసత్వం పనికి రాదు. నిత్యం హైడ్రేట్ కావడం లేదా గొంతు తడారకుండా చూసుకోవడం, సరైన స్వర స్థాయిని ఎన్నుకోవడం, తరుచుగా వైద్యుల సలహాలు తీసుకోవడం లాంటి జాగ్రత్తలను పాటిస్తూ, మన కంఠ స్వరంతో పౌర సమాజంతో సత్సంబంధాలను కొనసాగిద్దాం, సరైన వాయిస్ వాడి ఇతరుల మనసు దోచేసుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# పేద ప్రజలకు సేవలందించడమే ఆలయ ఫౌండేషన్ లక్ష్యం...!

**--ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ సభ్యులు తీట్ల రమేష్.**



పేద ప్రజలకు అవసరమైన విద్య, వైద్య సదుపాయాలకు సంబంధించిన సేవలందించడమే ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి మార్గదర్శనం లో నడుస్తున్న ఆలయ ఫౌండేషన్ లక్ష్యమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా సభ్యులు తీట్ల రమేష్ బాబు పేర్కొన్నారు.తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన నక్క మొండయ్య భార్య లక్మి కి గతంలో అనారోగ్యం వల్ల శస్త్ర చికిత్స ద్వారా మోకాలు పై వరకు తొలగించారు. ఆలయ ఫౌండేషన్ సిఈఓ కీర్తి నాగార్జున ద్వారా హైదరాబాద్ కు వెళ్లిన లక్ష్మికి ఇటీవల కృత్రిమ కాలు అమర్చడం జరిగింది.బుధవారం మొగిలిపాలెం వచ్చిన సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సల కోసం నరహరి బసంత్ నగర్ లో పెద్ద ఆసుపత్రి కట్టించినట్లు తెలిపారు. ఉన్నత చదువులతో పాటుగా ఉపాధి కల్పన లో పెద్ద, పెద్ద కార్పొరేటు కంపెనీ ల ద్వారా ఉద్యోగ అవకాశాలకోసం క్యాంప్ లు కూడా ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.కృత్రిమ కాలు అమర్చడం కోసంబాధితుల పక్షాన ఫౌండేషన్ ను సంప్రదించిన మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాసరావ్ మరియు న్యాయవాది బీజేపీ మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి లకు ధన్యవాదములు తెలిపారు. సర్పంచ్ తాట్ల తిరుపతి,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,వార్డు సభ్యులు చెన్నబోయిన రవి,పాశం రాఘవరెడ్డి, ఎల్కపల్లి స్వామి, జక్కుల శ్రీనివాస్, జనార్ధన్ రావు, రవికుమార్, వరుణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పటాన్ చెరులో భారీ మోసం

**గొలుసుకట్టు పథకం పేరుతో కోటి 60 లక్షల రూపాయలు వసూలు**
**న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు**




**పటాన్ చెరు వార్తలు :**ఐదు లక్షల రూపాయలు పెట్టుబడి పెడితే నెలకు 25 వేల రూపాయల చొప్పున 40 నెలల పాటు చెల్లించడంతోపాటు నూట పది గజాల స్థలం ఇస్తామంటూ వినియోగదారులను నిండా ముంచిన సంఘటన సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పట్టణంలో చోటు చేసుకుంది. తమకు న్యాయం చేయాలంటూ బాధితులు మీడియా ముందు వాపోయారు. బుధవారం పటాన్ చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ గోడును వెళ్లబోసుకున్నారు. పటాన్ చెరు పట్టణంలో గత 20 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న హేమకాంత్ రెడ్డి గత ఏడు సంవత్సరాలుగా వెస్టీజ్ అనే గొలుసుకట్టు సంస్థలో చేరి వందలాది మందిని సభ్యులుగా చేర్చి లక్షల రూపాయలు గడించాడు. కోట్ల రూపాయలు సంపాదించాలన్న దురుద్దేశంతో తనను నమ్మిన సభ్యులను మోసం చేసేందుకు కొత్త పథకాన్ని ప్రారంభించాడు. 2025లో శుభక్షేత్ర ప్రాజెక్ట్ పేరుతో తన పథకాన్ని ప్రారంభించాడు. ఐదు లక్షల రూపాయలు పెట్టుబడి పెడితే నెలకు 25 వేల రూపాయల చొప్పున 42 నెలలు చెల్లించడంతో పాటు నారాయణఖేడ్ సమీపంలోని దామారగిద్ద గ్రామంలో 102 గజాల ప్లాటు ఇస్తానని నమ్మబలికాడు. అంతేగాక కట్టినవారు మరొకరి చేత ఐదు లక్షల రూపాయలు కట్టిస్తే 5 వేల రూపాయల చొప్పున కమిషన్ చెల్లిస్తానని నమ్మబలికారు. తమతో కలిసి పనిచేసిన వ్యక్తి కావడంతో 32 మంది బాధితులు ఒక కోటి 60 లక్షల రూపాయలు పెట్టుబడిగా పెట్టారు. కొన్ని నెలలు ప్రతినెలా కమిషన్ చెల్లిస్తూ తదనంతరం సాకులు చెబుతూ తప్పించుకుంటూ తిరగడం ప్రారంభించాడు. అనుమానం వచ్చి ఇంటికి వెళ్లి నిలదీస్తే ఏకంగా మకాం మార్చేసాడు. ఇదిలా ఉండగా పటాన్ చెరుతో పాటు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన సుమారు 130 మంది నుండి 7 కోట్ల రూపాయలు వరకు డిపాజిట్లు సేకరించి తప్పించుకొని తిరుగుతు న్నాడని బాధితులు తెలిపారు. తమకు ఎలాగైనా న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ఈ కేసుకి సింగర్ మంగ్లీకి ఎటువంటి సంబంధం లేదని,అంతా హేమకాంత్ రెడ్డి నేతృత్వంలోనే మోసం జరిగిందని వారు తెలిపారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణ

**శెట్టూరు మండలం ఏప్రిల్ 15:**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో అనంతపురం జిల్లా కనేకల్ మండలం రచ్చమర్రి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి శుభ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం జరిగింది విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీమందకృష్ణ మాదిగ నాయకత్వంలో మహాజన సోషలిస్టు పార్టీ(ఎం ఎస్ పి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకే విశ్వనాథ్ మాదిగ గారు హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్టాధితులుగా ఎమ్మార్ స్పి సీనియర్ నాయకులు పీకే గంగరాజు మాదిగ ఎం ఈ ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్నాథ్ మాదిగ ఎం ఆర్ ఎస్ పి సీనియర్ నాయకులు ఏ టి ఎల్ గోవిందు మాదిగ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రచ్చమరి గ్రామ ప్రజలు చాలా అద్భుతంగా ఆహ్వానం పలికి ఎమ్మార్ఎస్పి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వం చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఎస్ పి సీనియర్ నాయకులు ఎర్రగుంట రామాంజనేయులు ఎమ్మార్ స్పి తాలూకా అద్యక్షులు గలగల శ్రీను ఎంఎస్పి నియోజకవర్గ నాయకులు కలగోడు రాము ఎం ఆర్ ఎస్ పి నియోజకవర్గ నాయకులు సవారప్ప.. బి టి.రాజు సోషల్ మీడియా నాయకులు భీమరాజు మాదిగ ఎమ్మార్ఎస్పి సీనియర్ నాయకులు పి ఆర్ పెన్నప్ప మాదిగ రాయదుర్గం పట్టణ ప్రధాన కార్యదర్శి యేసుఫ్..

కళాకారులు హరికృష్ణ ఆనందు గుమ్మగట్ట మండల అధ్యక్షుడు పెన్నయ్య.. కళ్యాణదుర్గం ఎం ఎస్ పి కన్వీనర్ మందలపల్లి రాయుడు అప్పిలేపల్లి వన్నూరు స్వామి సీనియర్ నాయకులు గోవిందప్ప కొత్తూరు సురేష్ డి.హీరే హాల్ మండల నాయకులు సురేష్ గంగాధర గ్రామంలో యువకులు మహిళలు చిన్నారులు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పరిగి లో దొంగల హల్చల్..

**ఓ ఇంట్లో చొరబడి నగలు, నగదు అపహరణ**



**పరిగి ఏప్రిల్ 16** : అర్ధరాత్రి దొంగల హల్చల్ ఓ ఇంట్లో చొరబడి బంగారు నగలు, నగదు, ఎత్తుకెళ్లిన ఘటన వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పరిగి పట్టణం తిరుమల వెంచర్లో నివ సిస్తున్న అంబాదాస్ అనే వ్యక్తి సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్నారు. ఉద్యోగరీత్యా గత కొన్ని రోజులుగా హైదరాబాద్ నగరంలోని మాదాపూర్ లో ఉంటూ.. ఉద్యోగం చేసుకుంటూ సెలవు ఉన్న రోజు మాత్రం పరిగి పట్టణంలోని తన ఇంటికి వచ్చి వెళ్లేవాడు ప్రతి రోజు ఇంటి తాళం వేసి ఉండడాన్ని గమనించిన దొంగలు, మంగళవారం రాత్రి ఇంటి తాళం విరగొట్టి ఇంట్లోకి చొరబడి ఇంట్లో ఉన్న బంగారం,తో పాటు నగదు ఎత్తుకెళ్లారు. బాధితుడు అంబాదాసు ఇంటికి ఎదురుగా ఉన్న వారు ఇంటి తాళం విరగొట్టి ఉండడన్ని గమనించి వెంటనే అంబదాస్, కు సమాచారం ఇచ్చినట్టు స్థానికులు తెలిపారు. హుటా హుటినా ఇంటికి వచ్చిన బాధితుడు అంబాదాస్, ఇంటిని పరిశీలించగా ఇంట్లో దాచి పెట్టిన మూడు మాసాల బంగారి చెవి కమ్మలు, ఏడు మాసాల బంగారు చైన్, తో పాటు 50 వేల రూపాయల, నగదు ఎత్తుకెళ్లినట్టు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్టు పోలీసులు తెలిపారు.

# ఉపాధి కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

- **వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. వెంకటయ్య**



**పరిగి ఏప్రిల్ 16** : ఉపాధి హామీ పని సమయంలో ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉపాధి కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. బుధవారం పరిగి మండలం మల్కాయి పేట్ తండా, లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కారిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. వెంకటయ్య మాట్లాడుతూ, ప్రస్తుత వీబీజీ (ఫోటో క్యాప్చర్) విధానం వల్ల ఉపాధి కూలీ లకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. ఉదయం సాయంత్రం ఫోటో క్యాప్చర్ తప్పనిసరి చ ేయడం వల్ల, ఇంటర్నెట్ సౌకర్యం లేని కూలీలు పని చేసినా కూడా హాజరు నమోదు కాక రోజు వారీ కూలి కోల్పోతున్నారని తెలిపారు. కాబట్టి ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కూలీలకు రావలసిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి. కనీసం రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని, సంవత్సరానికి 200 పనిదినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. పని ప్రదేశంలో తాగునీరు, నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేసి మెడికల్ కిట్, ప్రథమ చికిత్స సదుపాయం కల్పించి గర్భిణీ మహిళలు, వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు ఇవ్వాలన్నారు.పనిముట్లు (టూల్స్) సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు.సకాలంలో మస్టర్ రోల్స్ నమోదు చేసి పారదర్శకత పాటించాలని వారు కోరారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# పరిగిలో ఘోర రోడ్డు ప్రమాదం

- **ఒకరు మృతి మరో వ్యక్తికి తీవ్ర గాయాలు**



**పరిగి టౌన్ ఏప్రిల్ 16** : వికారాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం కారు, ను ఢీకొట్టిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయినట్టు తెలిసింది. ఈ ఘటన బుధవారం మధ్యాహ్నం వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం పరిగి పట్టణంలోని పల్లవి కాలేజీ ఎదురుగా కారు షాద్ నగర్, వెళ్లే ప్రధాన రహదారిపై ఓ వ్యక్తి నిర్లక్ష్యంగా కారు మలుపుతున్న సమ యంలో అటుగా అతివేగంగా వస్తున్న ద్విచక్ర వాహనం ఒక్కసారిగా కారును ఢీ కొట్టడంతో ఓ వ్యక్తికి తీవ్ర రక్తస్రావం అవడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. పోస్టుమార్టం నిమి త్తం మృతదేహాన్ని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ద్విచక్రం వాహనంపై ఉన్న మరో వ్యక్తికి గాయాలవగా చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. మృతుడు పూడూరు మండలం సోమన్ గుర్తి, గ్రామానికి చెందిన దాసరి రామకృష్ణ, (35) వ్యక్తిగా పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. మరో వ్యక్తి పరిగి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన జకారం అంజి, గా గుర్తించారు. అనంతరం ప్రమాదానికి సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపడుతున్నట్టు తెలిపారు.

# విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన




**పరిగి ఏప్రిల్ 16** : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం పరిగి మండలం మిట్ట కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంతో పాటు విద్యార్థులకు చిత్ర లేఖ నం వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరి గింది. ఇందులో విద్యార్థులు ఎంతో ఉత్సాహ ంగా పాల్గొని ప్రతిభ కనబరచడం జరిగింది. వి ద్యార్థులు రోడ్డు భద్రత గురించి అనేక అంశాలు పొందుపరిచారు. అవి హెల్మెట్ లేకు ండా ప్రయాణం, త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ చే స్తూ సెల్ ఫోను వాడకూడదని, లైసెన్స్ లేకు ండా వాహనాన్ని నడప రాదని, అన్ని ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని రోడ్డు దాటేటప్పుడు నియమ నిబంధనలు పాటించాలని కొన్ని అం శాలను పొందుపరిచారు ఇందులో చాలా బాగా ప్రతిభ కనబరిచి గెలుపొందినటువంటి విద్యార్థులకు బహుమతుల ప్రధానం కూడా చే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శరత్ బాబు, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, లక్మా పూర్ శ్రీనివాస్, షేక్ సాదిక్, మధుసూదన్ రావు, కరుణాకర్, కవిత, పాల్గొన్నా రు.చం ద్రశేఖర్, లక్మా పూర్ శ్రీనివాస్, షేక్ సాదిక్, మ ధుసూదన్ రావు, కరుణాకర్, కవిత, పాల్గొన్నారు.

# రోడ్డు పైనే కూరగాయల సంత

- **వాహనదారులకు తప్పని తిప్పలు**
- **ఆదాయం ఉన్న సౌకర్యాలు నిల్లు**



**కుల్కచర్ల ఏప్రిల్ 16** : ప్రధాన రహదారిపైనే కూరగాయల అబి .ప్రాయాలు వాహనాదారులకు తప్పని తిప్పలు, తాయి బజార్ రుసుము వసూళ్లు వెం టనే నిలిపివేయాలని వికార్బాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మహమ్మద్ హుస్సైని, తెలిపారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో ప్రతి మంగళవారం నిర్వహించే సంతను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వేలం పాట ద్వారా ఒక సంవత్సరం కాలానికి గాను వ్యాపారికి అప్పగించారు. ఆ వ్యాపారి సంతకు వచ్చే రైతుల వద్ద నుండి ఒక గంపకు, మూటకు ?30 నుండి ?50 వరకు రుసుము వసూలు చేస్తున్నారని హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ మహమ్మద్ హుస్సైని పేర్కొన్నారు. డబ్బు సంపదనే లక్ష్యంగా కొందరు వేలంపాటలో పోటాపోటీగా అధిక మొత్తాలకు సంతను దక్కిం చుకొని, తరువాత ఆ డబ్బును తిరిగి సంపా దించుకోవడానికి రైతులపై అధిక రుసుములు విధిస్తూ దోపిడీ చేస్తున్నారని రైతులు వాపో తు న్నర న్నారు. చుట్టుపక్కల గ్రామాల రైతులు తమ కష్టపడి పండించిన కూరగాయ పరిస్థితి ఏంటో లను అమ్ముకునేందుకు సంతకు వస్తే కనీస సౌకర్యాలతో పాటు, రవాణా సౌకర్యం లేక ఆటోలు లేదా ఇతర వాహనాలకు అధిక కిరాయి చెల్లించి వస్తున్నారని తెలిపారు. ఉదాహరణకు ఒక రైతు 3 కిలోల పాలకూరను సంతకు తీసుకొచ్చి ఒక్క కిలోకు ?40 ధరకు అమ్మితే మొత్తం ?120 మాత్రమే వస్తాయని, అందులో గంప రుసుముగా ?30 చెల్లించాల్సి వస్తుందని చెప్పారు. పంటను సంతకు తీసుకు రావడానికి ఆటో కిరాయి ?60 అయ్యే పరిస్థితిలో మొత్తం ఖర్చు ?90 అవుతుందని, చివరికి రైతు చేతిలో మిగిలేది కేవలం ?30 మాత్రమే అవుతుందని ఆయన వివరించారు. ఈ పరిస్థితిపై రైతులు తీవ్రంగా బాధపడుతున్నారని తెలిపారు.రోడ్డుపైనే కూరగాయల సంత నిర్వహించడం వల్ల గ్రామానికి వచ్చే బస్సులు, స్కూల్ బస్సులు, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హుస్సైని అన్నారు. సంత రోజున ట్రాఫిక్ సమస్యలు పెరిగి ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రహదారిపైనే రైతులు కూర్చొని కూరగాయలు అమ్ముకోవాల్సి వస్తోంది. ప్రమాదవశత్తు వాహనాలు అదుపుతప్పి కూరగాయలు విక్రయించే వారిపైకి వెళితే పరిస్థితి ఏంటి? వారికి బాధ్యత ఎవరు వహిస్తారు అంటూ ఆయన ప్రశ్నించారు.అదేవిధంగా సంతలో విక్రయదారులకు కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని ఆయన తెలిపారు. కూర్చోవడానికి స్థలం లేకపోవడం, షెడ్లు లేకపోవడం, ఎండ--వర్షం నుండి రక్షణ లేకపోవడం రైతులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని చెప్పారు. తాగునీరు, పారిశుద్ధ్యం, లైటింగ్ వంటి సదుపాయాలు కూడా లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చిందన్నారు. అలాగే గ్రామంలో కొంతమంది మేకలను ఊరిలోనే వదిలేయడం వల్ల అవి సంతలో తిరుగుతూ రైతులు అమ్మకానికి పెట్టిన కూరగాయలను తినడం, తొక్కడం వల్ల కూడా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు .కాబట్టి తాయి బజార్లో రైతులపై గంప రుసుము వసూళ్లను వెంటనే పునర్విమర్శించి అవసరమైతే నిలిపివేయాలని, సంతను రోడ్డుపై కాకుండా అంబేద్కర్ విగ్రహం వెనుక నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకు ముందు, ఉన్న సీసీ రోడ్డుపై పోచమ్మ టెంపుల్ వరకు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని హుస్సైని డిమాండ్ చేశారు. ఇట్టి విషయంపై " సంతకు వచ్చే రైతులు విక్రయ దారుల భద్రత హక్కులను కాపాడేందుకు" సం బంధితసంతను రోడ్డుపై కా కుండా అంబేద్కర్ విగ్రహం వెనుక నుండి తెల ంగాణ గ్రామీణ బ్యాంకు ముందు, ఉన్న అధికారులు, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేకపోతే సంతకు వచ్చే విక్రయదారులతో కలిసి ఈ అంశంపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఇప్పటికే పై విషయమై కుల్కచర్ల మండల ఎంపీడీఓ, ముజాహిద్ పూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి, లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు.

# కవిత రాకతో వికారాబాద్ లో ఉద్రిక్తత

- **భూముల రక్షణకు ఆర్డిఓ కార్యాలయం ముట్టడి**
- **రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టిన కవిత**





**వికారాబాద్ టౌన్ ఏప్రిల్ 16** : ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో జరుగుతున్న భూసేకరణకు వ్యతిరేకంగా రైతులు తిరగ బడ్డారు. ఈ రోజు వందలాది మంది రైతులు ఆందోళనకు దిగడంతో ఉద్రికత్త నెలకొంది. బుధవారం రైతులకు మద్దుతుగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆందోళనకు దిగ డంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వికా రాబాద్ జిల్లా పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ పేరిట రైతుల నుంచి భూములను బలవ ంతంగా లాక్కుంటున్నారని ఆరోపిస్తూ ఆమె ఉద యం నుంచి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఓబీసీ , ఎస్సీ ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ, వికారాబాద్ జిల్లా కమిటీ, బాధిత రైతు లతో కలిసి వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎ దుట బైఠాయించి నిరసన తెలిపారు.ఈ సంద ర్భంగా కవిత మాట్లాడుతూ.. ప్రభుత్వం పారిశ్రామికీకరణ ముసుగులో రైతుల పొట్ట కొడుతోందని ఆమె ఆరోపించారు. భూసేకరణను వెంటనే ఆపకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. తక్షణమే భూసేకరణ నోటిఫికేషన్ను వెనక్కి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. అంతకుముందు స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో వేలాది మంది రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ క్రమంలో రైతులు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకోవడంతో పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఆందోళనలో తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీలు పాల్గొని రైతులకు సంఘీభావం ప్రకటించాయి. "రైతుల పొట్ట కొట్టి పరిశ్రమలు కట్టడం ఏంటని?" ప్రభుత్వాన్ని నిలదీశారు. రైతులు ప్రాణాలకు తెగించి తమ భూములను కాపాడుకుంటుంటే, వారిపై లాఠీచార్జ్ చేయడం దుర్మార్గమంటూ మండి పడ్డారు. భూసేకరణ నోటిఫికేషన్ రద్దు చేసే వరకు తెలంగాణ జాగృతి పోరాటం ఆపదని ఆమె తేల్చి చెప్పారు. కవిత అరెస్టుతో వికారాబాద్లో జాగృతి కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత కొనసాగుతోంది. పోలీసు బలగాలను మోహరించారు.

**ఉద్రిక్తత మధ్యలో ముగిసిన కల్వకుంట్ల కవిత రాస్తారోకో**

రైతులకు మద్దతుగా ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నా, ఉద్రిక్తత మధ్యలో కల్వకుంట్ల కవిత రాస్తారోకో ముగిసింది. ప్రసంగించేందుకు డిజె సౌండ్ ఆటో పైకి ఎక్కిన కవిత, ను పోలీసులు జోక్యం చేసుకొని ఆమెను కిందకు దింపి అరెస్టు చేసిన పోలీసులు, మొదట ధరూర్, పోలీస్ స్టేషన్, కు తరలించి అక్కడ కొద్దిసేపు ఉంచి అనంతరం బంట్వారం పోలీస్ స్టేషన్, కు తంలించడం జరిగింది. సాయంత్రం వరకు అక్కడే ఉంచి 5 గంటల తర్వాత వదిలి పెట్టినట్టు తెలంగాణ జాగృతి నాయకులు తెలిపారు.

# వివాహేతర సంబంధంతో ఇద్దరు ఆత్మహత్య



**నారాయణపేట :** వారిద్దరికీ వేరొకరితో పెళ్లిళు అయ్యాయి. పిల్లలున్నారు. కాని వివాహేతర సంబంధం పెట్టుకుని ఇద్దరు ఆత్మహత్య చేసుకున్న ఘటన నారాయణ పేట జిల్లాలో కలకలం రేపింది.వివాహేతర సంబంధంతో ఇద్దరు ఆత్మహత్యనారాయణపేట వారిద్దరికీ వేరొకరితో పెళ్లిళు అయ్యాయి. పిల్లలున్నారు. కాని వివాహేతర సంబంధం పెట్టుకుని ఇద్దరు ఆత్మహత్య చేసుకున్న ఘటన నారాయణ పేట జిల్లాలో కలకలం రేపింది. జిల్లాలోని మరికల్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్, అరుణ అలియాస్ శ్రావణి చిన్నచింతకుంట మండలం కురుమూర్తి గ్రామంలో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు.వివాహేతర సంబంధం తోనే వారు మృతి చెందినట్లు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ప్రవీణ్కు భార్య తో పాటు కుమారుడు ఉండగా, అరుణకు భర్తతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన

- **మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు**
- **అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జ్ నర్సింలు**



**పరిగి ఏప్రిల్ 16** : సైబర్ నేరగాళ్ల పట్ల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన షీటీం కళ బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, వికా రాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని మహాత్మ జ్యో తిరావు పూలే, బాలికల పాఠశాలలో విద్యా ర్థులకు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాలపై షీ టీం కళా బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి షీటీం ఇన్చార్జి నర్సింలు, మాట్లాడుతూ... విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని అందిస్తున్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధపడుతున్నామని విద్యార్థినులు, యువతులు, మహిళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగుతాయి. నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకుంటారన్నారు. ప్రాంతం,టైమ్? ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసుకుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.

**బాల్య వివాహాలు నేరం**

చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆడపిల్లలు అనారోగ్యం పాలవుతారు. లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలికలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేదింపులకు గురవుతారు. బాల్య వివాహాలతో చదువు ఆగిపోవడం, వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది. లేత వయస్సులో ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

**మత్తు పదార్థాలు హానికరం**

మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేస్తుంది. జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణికవేశంలో చేసిన పోరపాట్లకు జీవితాంతం పోలీస్స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్రయాలను చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయ బృందం, షీ టీం కళాబృందం, సభ్యులు సావిత్రి, శోభా, విద్యార్థులు తదితరులు పా ల్గొన్నారు గంజాయి శరీరానికి హాని చేస్తుంది. జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణికవేశంలో చేసిన పోరపాట్లకు జీవితాంతం పోలీస్స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్రయాలను చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయ బృందం, షీ టీం కళా బృందం, సభ్యులు సా విత్రి, శోభా, విద్యార్థులు తదితరులు పా ల్గొన్నారుసమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయ బృందం, షీ టీం కళా బృందం, సభ్యులు సా విత్రి, శోభా, విద్యార్థులు తదితరులు పా ల్గొన్నారు

# రోడ్డు భద్రతపై పాఠశాల విద్యార్థులతో ర్యాలీ



**పాల్వంచ, ఏప్రిల్ 15 :** రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం పాల్వంచలోని కేటీపీఎస్ కాలనీలో గల పీఎం సిరి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులతో జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పాఠశాల ఆవరణ నుండి పట్టణంలోని మార్కెట్ గుండా అంబేద్కర్ సెంటర్ బస్టాండ్ మీదుగా పాఠశాల వరకు కొనసాగింది. అనంతరం పాఠశాల ఆవరణలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో రోడ్డు భద్రతా ప్రతి జ్ఞ చేయించారు. రోడ్డు భద్రతపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు డీఈఓ నాగలక్ష్మి చేతుల మీదుగా బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎస్కే. సైదులు, ఎన్.సతీష్ కుమార్, హెచ్ఎం రమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హరిహరసుతుడు అయ్యప్ప స్వామి జయంతి - శబరిమలలో జరిగే ప్రత్యేక ఉత్సవాలు, దర్శన విశేషాలు ఇవే!



హరిహరసుతుడు అయ్యప్ప స్వామి వెలసిన శబరిమల ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోంది. సాధారణంగా హిందూ దేవాలయాలన్నీ ప్రతి రోజూ తెల్లవారుజాము నుంచే తెరచుకుంటాయి. కానీ శబరిమల ఆలయంలో అయ్యప్ప స్వామి దేవాలయం మాత్రం సంవత్సరంలో కొన్ని రోజులు మాత్రమే తెరచుకుంటుంది. ఈ సమయంలో స్వామి వారిని దర్శించుకునే వీలు కలుగుతుంది.
ఈ రోజుల్లో శబరిమల కొండలన్నీ అయ్యప్ప నామ స్మరణతో మారుమ్రోగుతుంటాయి. పంబ నది దగ్గర నుంచి శబరి గిరులన్నీ అయ్యప్ప స్వామి భక్తులంతా నిండిపోతాయి. సాధారణంగా విజయదశమి నుంచి మకర సంక్రాతి వరకు శబరిమలలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. అయితే ఏప్రిల్ నెలలో వచ్చే అయ్యప్ప స్వామి జయంతి కూడా శబరిమలలో ఘనంగా జరుగుతుంది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి జయంతి ఎప్పుడు? ఆ విశేషాలేమిటో ఈ కథనంలో తెలుసుకుందాం.

**అయ్యప్ప స్వామి జననం**
క్షీరసాగర మథనంలో ఉద్భవించిన అమృతాన్ని దానవులకు అందకుండా దేవతలకు పంచడానికి శ్రీ మహావిష్ణువు మోహినీ అవతారాన్ని స్వీకరిస్తాడు. పరమేశ్వరుడు మోహిని అవతారాన్ని చూసి మోహిస్తాడు. ఆ సందర్భంగా హరిహరుల అంశగా అయ్యప్పస్వామి జన్మిస్తాడు. అసుర సంహారం తరువాత అయ్యప్పస్వామి శబరిమలలో వెలిసాడు.

**అయ్యప్పస్వామి జన్మదినం ఎప్పుడు?**
సాధారణంగా ఏప్రిల్ నెల అంటే తెలుగు పంచాంగం ప్రకారం చైత్ర మాసం, కేరళ, తమిళనాడులో చిత్తిరై మాసంలో ఉత్తరా నక్షత్రం రోజున అయ్యప్ప స్వామి జన్మదినం ఘనంగా జరుపుకుంటారు. ఈ ఏడాది ఏప్రిల్ 15, బుధవారం రోజు అయ్యప్ప స్వామి జయంతి జరుపుకోనున్నాం. అయ్యప్పస్వామి జ్యోతి రూపంగా అంతర్ధానమైన రోజు మకర సంక్రాంతి. అందుకే ఈ రోజు శబరిగిరుల్లో జ్యోతి దర్శనం నిర్వహిస్తారు.

**శబరిమలలో అయ్యప్ప జయంతి ఉత్సవాలు**
అయ్యప్ప స్వామి జయంతి సందర్భంగా స్వామి వారు శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధానం నుంచి ఏనుగు పై పంబ నదికి వచ్చి స్నానం చేసి, తిరిగి శబరిమల చేరతారు. ఇది శబరిమలలో జరిగే ప్రత్యేక ఉత్సవం. ఈ సందర్భంగా పందళం వద్ద వలియా కోయిక్కల్ ఆలయం అయ్యప్ప జయంతిని ఘనంగా నిర్వహిస్తుంది. ఉదయం 4 గంటలకు మేల్కొలుపుతో ప్రారంభమయ్యే ఉత్సవాలు సాయంత్రం వరకు కొనసాగుతాయి. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి తిరువాభరణాలు ఉంచిన పెట్టెలను స్రంపికల్ పాలస్ నుంచి ఊరేగింపుగా వాలియకోయిక్కల్ ఆలయానికి తీసుకెళ్తారు.

**పంబా నది స్నానం**
శబరిమలలో ఈ సందర్భంగా అయ్యప్ప ఉత్సవమూర్తికి పంబా నదిలో పవిత్ర స్నానం ఆచరిస్తారు.

**పవిత్ర దర్శనం**
వాలియకోయిక్కల్ ఆలయంలో తిరువాభరణాలు ధరించిన అయ్యప్ప స్వామి భక్తులు ఉదయం 11 గంటల వరకు దర్శించుకోవచ్చు. సాయంత్రం వేళల్లో జరిగే తిడంబు ఊరేగింపును కూడా భక్తులు వీక్షించవచ్చు. ఈ సందర్భంగా జరిగే సాంస్కృతిక ప్రదర్శనలు, ఉత్సవ వేడుకలు, కేరళ సాంప్రదాయ నృత్య వేడుకలు కోలాహలంగా జరుగుతాయి.

**భక్త జనసంద్రంగా మారనున్న శబరిమలై**
మణికంఠుని జన్మదినం సందర్భంగా కేరళలోని శబరిమలకు భక్తులు పోటెత్తుతారు. అయ్యప్ప జయంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల శరణు ఘోషతో కేరళ శబరిమల గిరులన్ని మారుమ్రోగుతాయి.

**అరుదైన అవకాశం**
అయ్యప్ప స్వామి జయంతి సందర్భంగా కేరళ ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు వారు అయ్యప్ప స్వామి వినియోగించిన పవిత్ర వస్తువులు, ఆయన ధరించిన వస్త్రాలు, కట్టి వంటి వాటిని ప్రదర్శిస్తారు. ఏడాదిలో ఈ ఒక్కరోజు మాత్రమే వీటిని దర్శించే అరుదైన అవకాశం భక్తులకు కలుగుతుంది.

**దేశవ్యాప్తంగా**
అయ్యప్ప స్వామి జయంతి ఉత్సవాలు కేరళలోని శబరిమల తో పాటు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అయ్యప్ప ఆలయాలలో మణికంఠుని జయంతి సందర్భంగా, ప్రత్యేక పూజలు, బ్రహ్మోత్సవాలు, అభిషేకాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలతో ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఏప్రిల్ 15, బుధవారం రోజు రానున్న అయ్యప్ప జయంతిని మనం కూడా జరుపుకుందాం ... ఆ శబరీశుని అనుగ్రహాన్ని పొందుదాం.

**ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

## తేనెతో నిగనిగలాడే చర్మం - తాజాదనంతో పాటు మొటిమలు, మచ్చలు మాయం?



తేనె ఆరోగ్యానికే కాదు, సౌందర్య పరిరక్షణకూ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇందుకు దీనిలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్?ఫ్లమేటరీ గుణాలే కారణమంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో సౌందర్య సంరక్షణలో తేనె ఎలా ఉపయోగపడుతుందో ఇప్పుడు తెలుసుకుందాం!తేనె చక్కటి యాయిశ్చరైజర్?గా ఉపయోగపడుతుంది. ఇది చర్మ కాంతిని ఉంచడమే కాకుండా చర్మంలో తేమ ఉండేలా చేసి మృదువుగా మారుస్తుందంటున్నారు నిపుణులు. అంతేకాదు, కాలక్రమేణా చర్మ ఛాయను సమానంగా మార్చడానికి సహాయపడుతుందని చెబుతున్నారు. అలాగే, చర్మ మరమ్మత్తు, చర్మ సంబంధిత చికిత్సల్లో తేనె కీలక పాత్ర పోషిస్తుందని చీఫ్ఙశీఖ్రీ ాఱఎఱ్ఖతీఎ శీట వీవఎఱఎఱఅవ పేర్కొంది. అంతేకాదు, చర్మం త్వరగా కోలుకోవడానికి, కాంతివంతంగా మారడానికి దోహదపడుతుందని తెలిపింది.చర్మాన్ని కాంతివంతంగా : తేనె చర్మాన్ని బ్లీచ్ చేయదు, కానీ చనిపోయిన కణాలను మృదువుగా తొలగించి, పిగ్మెంటేషన్?ను తగ్గించడం ద్వారా సహజమైన చర్మ ఛాయను తిరిగి తీసుకురావడానికి సహాయపడుతుంది. ఇందులో ఉండే తక్కువ పరిమాణంలోని హైడ్రోజన్ పెరాక్సైడ్ అనేది చర్మాన్ని కాంతివంతం చేసే ఏజెంట్?గా పనిచేస్తుందంటున్నారు నిపుణులు. అలాగే, తేనెలోని సహజ ఎంజైమ్‌లు చర్మ కణాల పునరుద్ధరణను ప్రోత్సహించి, చర్మాన్ని మృదువుగా చేస్తుంది.తేనె చర్మకాంతిని పెంచడానికి మరొక ముఖ్య కారణం- ఇది మంటను, మచ్చలను తగ్గించగలదు. క్రమం తప్పకుండా చర్మ సంరక్షణలో తేనెను వాడటం వల్ల మొటిమల మచ్చలు, నల్లటి మచ్చలు, ఎండ వల్ల కలిగే నష్టం క్రమంగా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, మనుకా తేనెలో బలమైన యాంటీ బ్యాక్టీరియల్, హీలింగ్ గుణాలు ఉండటం వల్ల చర్మం త్వరగా క్లీన్ అవుతుందని అంటున్నారు.పిల్లలు నడక నేర్చుకునేటప్పుడు - పేరెంట్స్ తీసుకోవాల్సిన జాగ్రత్తలివే!ఎలా ఉపయోగించాలంటే తేనెతో ఫేస్ మాస్క్ : ముఖాన్ని శుభ్రం చేసుకున్న తర్వాత, స్వచ్ఛమైన తేనెను పలుచని పొరలా అప్లై చేసుకోవాలట. 15-20 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆపై గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇది చర్మాన్ని సహజంగా మృదువుగా చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.తేనె, నిమ్మరసం మిశ్రమం : ఒక టీ స్పూన్ తేనెలో కొన్ని చుక్కల నిమ్మరసం కలుపుకోవాలి. నిమ్మరసంలోని విటమిన్ సి మచ్చలను తర్వగా తగ్గించడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ మిశ్రమాన్ని వారానికి రెండు లేదా మూడు సార్లు అప్లై చేసుకోవాలట. కానీ సున్నితమైన చర్మం ఉన్నవారు దీనిని వాడకపోవడమే మంచిది.తేనె, పాల మిశ్రమం : ఒక టేబుల్ స్పూన్ తేనెను కొంచెం పచ్చి పాలతో కలిపి ముఖానికి సమానంగా పట్టించండి. పాలలోని లాక్టిక్ యాసిడ్ చర్మాన్ని శుభ్రపరుస్తుంది. తేనె చర్మానికి తేమను అందిస్తుంది. దీనివల్ల చర్మం మృదువుగా, మెరుస్తూ కనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారుతేనె, పసుపు మిశ్రమం : ఒక చెంచా తేనెలో చిటికెడు పసుపు కలిపి మాస్క్?లా వేసుకోండి. పసుపులోని యాంటీ ఇన్?ఫ్లమేటరీ గుణాలు, తేనెలోని తేమను నిలిపి ఉంచే గుణాలు కలిసి చర్మ ఛాయను మెరుగుపరుస్తాయంటున్నారు నిపుణులు. అంతేకాదు, కాలక్రమేణా మచ్చలను తగ్గిస్తాయని చెబుతున్నారు.
తీసుకోవాల్సిన జాగ్రత్తలు : తేనె సాధారణంగా అన్ని రకాల చర్మాలకు సురక్షితమే. అయినప్పటికీ ముఖానికి అప్లై చేసే ముందు ప్యాచ్? టెస్ట్ చేయడం మంచిది. ఒకవేళ తేనె స్వచ్ఛమైనది కాకపోయినా లేదా అందులో ప్రిజర్వేటివ్స్ ఉన్నా కొంతమందికి చర్మంపై మంట రావచ్చు. సున్నితమైన చర్మం ఉన్నవారు తేనె, నిమ్మరసం కలిపి తరచుగా వాడకూడదని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే, ఇది చర్మం ఎర్రబడటానికి లేదా పొడిబారడానికి కారణం కావచ్చని తెలియజేస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## అందానికి 'పసుపు' నూనె - చర్మం తాజాగా ఉండటంతో పాటు మొటిమలు పోతాయుట!




సౌందర్య పోషణలో పసుపు కీలక పాత్ర పోషిస్తుంది. అయితే, పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్ వల్ల కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు సౌందర్య నిపుణులు. ఈ క్రమంలో ఆ ప్రయోజనాలు ఏంటి? సౌందర్య పోషణలో ఈ నూనెను ఎలా ఉపయోగించాలో ఇప్పుడు తెలుసుకుందాం!
చర్మం తాజాగా : కొన్నిసార్లు చర్మం నిర్జీవంగా కనపిస్తుంటుంది. ఇలాంటప్పుడు ఒకటిన్నర చెంచా ఆలివ్ ఆయిల్?లో పసుపు వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్?ని ఒక చుక్క వేసి బాగా కలుపుకోవాలంటున్నారు నిపుణులు. ఈ మిశ్రమాన్ని చర్మంపై రాసుకుని మృదువుగా మసాజ్? చేసుకోవాలని చెబుతున్నారు. ఇలా రోజూ రాత్రి పడుకొనే ముందు చేయడం వల్ల అలసిన చర్మం తిరిగి తాజాదనాన్ని సంతరించుకుంటుందని తెలియజేస్తున్నారు. పసుపు, ఆలివ్ నూనెను కలిపి వాడటం వలన మరింత యాంటీ ఇన్?ఫ్లమేటరీ ప్రభావం ఉంటుందని ప్రచురించింది.మొటిమల నుంచి : పసుపు వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్?లో యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయంటున్నారు సౌందర్య నిపుణులు. అవి మొటిమలు, మచ్చల్ని దూరం చేస్తాయని పేర్కొంటున్నారు.
'ఆ విషయాలే' క్షణికావేశానికి కారణాలని తెలుసా? - నియంత్రణకు నిపుణులు చెప్తున్న టిప్స్!వృద్ధాప్య ఛాయలకు చెక్ : ఈ ఎసెన్షియల్ ఆయిల్?లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. దీని కోసం నాలుగు చెంచాల బాదం నూనెలో నాలుగు చుక్కల పసుపు ఎసెన్షియల్ ఆయిల్ వేసి బాగా కలుపుకోవాలని చెబుతున్నారు. ఈ మిశ్రమాన్ని సన్నని గీతలు, ముడతలు ఉన్న చోట మృదువుగా రుద్దుకోవాలని పేర్కొంటున్నారు. ఈ టిప్స్?ను రోజూ రాత్రి పడుకొనే ముందు పాటిస్తే చక్కటి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు.ఈ జాగ్రత్తలు : పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్?ను ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలంటున్నారు సౌందర్య నిపుణులు.ఈ నూనెగా నేరుగా చర్మం లేదా జుట్టుకు రాసుకోకూడదట. కొబ్బరి, బాదం, జొజోబా వంటి నూనెలతో కలిపి మాత్రమే వినియోగించాలంటున్నారు నిపుణులు.అలాగే దీన్ని వీలైనంత తక్కువ మోతాదులోనే ఉపయోగించాలని సూచిస్తున్నారు.ఈ నూనెను ఉపయోగించిన తర్వాత చర్మం చాలా సున్నితంగా తయారవుతుందని పేర్కొంటున్నారు. కాబట్టి, ఎండలోకి వెళ్లే వారు తప్పనిసరిగా సన్?స్క్రీన్ రాసుకోవడం మేలని సలహా ఇస్తున్నారు.
నిపుణుల సలహా మేరకే : ఈ నూనెను వాడే ముందు ఓసారి సౌందర్య నిపుణుల సలహా తీసుకోవడం మంచిదట. అలాగే, ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మర్చిపోవద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే, ఇది అన్ని చర్మతత్వాల వారికి సరిపడక పోవచ్చని సూచిస్తున్నారు.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## శివపూజకు ఉత్తమ సమయమిదే! - ఇలా పూజిస్తే జన్మజన్మల దారిద్ర్య బాధలు తొలగిపోతాయట!



"మహాశివరాత్రి" హిందువుల అతి ముఖ్యమైన పండగలలో ఒకటి. ఈ పర్వదినం పరమ శివునికి ఎంతో ప్రీతికరమైన రోజు. అందుకే, ఈ పవిత్రమైన రోజున మహాశివుడిని నిష్టగా పూజిస్తే పాపాలన్నీ తొలగిపోయి, సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయని భక్తుల విశ్వాసం. అలాగే ఈ రోజున శివ భక్తులంతా ఉపవాసం ఉండడం, జాగారం చేయడంతో పాటు అర్ధరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అయితే, ఈ సంవత్సరం మహాశివరాత్రి ఫిబ్రవరి 15, ఆదివారం వస్తోంది. మరి, ఈ సందర్భంగా మహాశివరాత్రికి ఉన్న ప్రాధాన్యత ఏంటి? ఎలాంటి నియమాలు పాటించాలి? శివపూజకు ఉత్తమ సమయం ఎప్పుడు? వంటి వివరాలను ప్రముఖ జ్యోతిష్యులు మాచిరాజు కిరణ్‌కుమార్ ఈవిధంగా వివరిస్తున్నారు.
మహాశివరాత్రికి ఉన్న ప్రాధాన్యత ఏంటంటే?
మహాశివరాత్రి రోజు అర్ధరాత్రి సమయంలో బ్రహ్మదేవుడు, విష్ణుమూర్తి మధ్యలో పరమేశ్వరుడు ఒక అగ్ని లింగంలా ఆవిర్భవించాడని శివపురాణం చెబుతోంది. శివరాత్రి నాడు శివుడు లింగరూపంలో ఉద్భవించడం వెనుక ఉన్న సందేశమేమిటంటే, శరీరమనే చీకటిలో ఆత్మ అనే వెలుతురును అందరూ దర్శించుకోవడం. అంటే, ఆత్మే సాక్షాత్తూ భగవత్ స్వరూపమన్న సత్యాన్ని తెలుసుకోవడం. అందుకే, మహాశివరాత్రి నాడు అందరూ ఇంట్లో దీపం పెట్టిన తర్వాత "జ్వాలాయ నమః జ్వాల లింగాయ నమః, ఆత్మాయ నమః ఆత్మలింగాయ నమః, పరమాయ నమః పరమలింగాయ నమః" అనే ఈ మూడు మంత్రాలు తప్పకుండా జపించాలంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. ఇవి జపించడం ద్వారా శివానుగ్రహం త్వరగా కలుగుతుందంటున్నారు. అలాగే, మహాశివరాత్రి రోజు అందరూ కొన్ని నియమాలు పాటించాని చెబుతున్నారు.మహాశివరాత్రి నాడు పాటించాల్సిన నియమాలు :సూర్యోదయానికి ముందే నిద్ర లేచి తలస్నానం ఆచరించాలి. అలాగే, ఈరోజు కోపం తెచ్చుకోకూడదు. ప్రశాంతంగా ఉండాలి.స్త్రీ, పురుషులు ఎవరితో మాట్లాడినా శివ శివ అని పిలవాలి. భార్యాభర్తలిద్దరూ మాట్లాడేటప్పుడు కూడా శివ శివ అంటూనే పిలుచుకోవాలి.మహాశివరాత్రి రోజు గురువును పూజించడం కూడా చాలా మంచిది. ఎందుకంటే శివపురాణంలో "షడ్ లింగ అర్చన" అని చెప్పారు. వాటిల్లో 'ఆకార లింగం' అని ఒకటి ఉంది. ఆకార లింగం అంటే, సాక్షాత్తూ గురువు శరీరమే అని శివపురాణం విద్యేశ్వరసంహితలో చెప్పారు. కాబట్టి, శివరాత్రి రోజు ఎవరైనా గురువు పాదాలకు నమస్కరించి, ఏమైనా పండ్లు సమర్పిస్తే, సాక్షాత్తూ శివుడికి నమస్కరించి, పండ్లు సమర్పించినట్లు అవుతుందంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. అలాగే, శివానుగ్రహం కలుగుతుందంటున్నారు.అదేవిధంగా, ఈరోజు తప్పకుండా భస్మదారణ చేయాలి. ఈ భస్మాన్ని కూడా శివపురాణం విద్యేశ్వరసంహిత ప్రకారం పురుషులైతే తడి విభూతిని ధరించాలి. స్త్రీలు అయితే పొడి విభూతిని ధరించాలి. అలాగే, గృహస్థులు మోకాళ్ల పైభాగం వరకు మాత్రమే విభూతిని ధరించాలని చెబుతోంది శివపురాణం. అందుకే, అందరూ శివరాత్రి నాడు నుదుటి భాగం, భుజాలు, నాభి ప్రాంతం ఇలా మోకాళ్ల పై భాగం వరకు విభూతి పెట్టుకోవడం మంచి ఫలితాలను ఇస్తుందంటున్నారు.
మహాశివరాత్రి అందరూ తప్పకుండా పాటించాల్సిన మరో నియమం ఉంది. అదేంటంటే, పండగ నాడు తెలుపు రంగు వస్త్రాలు ధరించడం, తెల్లని పుష్పాలతో శివ పూజ చేయడం ద్వారా పరమేశ్వరుని అనుగ్రహం త్వరగా పొందవచ్చంటున్నారు.అలాగే, నైవేద్యాలు కూడా తెల్లనివి సమర్పిస్తే శుభకరమంటున్నారు. అంటే, కొబ్బరి, కొబ్బరిఅన్నం, పాయసం వంటివి సమర్పించడం మంచిదంటున్నారు.మహాశివరాత్రి స్పెషల్ : తెలంగాణలోని ఈ శైవక్షేత్రాల గురించి తెలుసా? - దర్శిస్తే ఎంతో పుణ్యంమహాశివుడిని ఎలా పూజించాలంటే?శివపురాణం ప్రకారం, మహాశివరాత్రి రోజు పార్థివ లింగ పూజ చేయడం ఉత్తమ ఫలితాలను ఇస్తుదంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. పార్థివ లింగ పూజ అంటే, మట్టితో చేసి శివలింగాన్ని పూజించడం. ఆవు నెయ్యి కలిపిన మట్టితో చేసిన శివలింగం అయితే ఇంకా చాలా మంచిదంటున్నారు.మట్టి శివలింగానికి అభిషేకం, పూజ పూర్తి అయ్యాక మరుసటి రోజు లేదా ఆ తర్వాత రోజు ఇలా ఎప్పుడైనా సరే మీకు వీలైనప్పుడు ఆ శివలింగాన్ని నదిలో లేదా పారే నీళ్లలో నిమజ్జనం చేయాలి. లేదా అభిషేకం చేస్తే శివానుగ్రహం తొందరగా లభిస్తుందని చెబుతున్నారు. అలాగే, ఈ టైమ్?లో చేసే పూజలు అత్యంత శుభ ఫలితాలను ఇస్తాయంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు కిరణ్ కుమార్.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత వరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.పార్వతీదేవి స్వయంగా ప్రతిష్ఠించిన శివలింగం- ఎక్కడ

# రుతురాజ్ ఉరుకులాట తగ్గించాలి

● రవీచంద్రన్ అశ్విన్ కీలక సలహా



ఐపీఎల్ 2026 సీజన్‌లో పేలవ బ్యాటింగ్‌తో సతమతమవుతున్న చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు రవీచంద్రన్ అశ్విన్ కీలక సలహా ఇచ్చాడు. బ్యాటింగ్‌లో దూకుడు తగ్గించి, క్రీజులో సెట్ అయ్యేందుకు టైమ్ తీసుకోవాలన్నాడు. బంతిని గాల్లోకి లేపకుండా.. సంజూ శాంసన్, ఆయుష్ మాత్రే తరహాలో గ్రౌండెడ్ షాట్స్ ఆడాలని సూచించాడు. మరోవైపు వరుస పరాజయాలతో సతమతమవుతున్న కేకేఆర్ పుంజుకోవాలంటే ఎక్స్ ఫ్యాక్టర్ ఆటగాడు కావాలని అభిప్రాయపడ్డాడు. మంగళవారం చెన్నై వేదికగా జరిగిన మ్యాచ్‌లో సీఎస్‌కే 32 పరుగుల భారీ తేడాతో కేకేఆర్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ గురించి జియో హాట్‌స్టార్‌లో మాట్లాడిన అశ్విన్.. సీఎస్‌కే వరుస విజయాలు సాధిస్తున్నా.. రుతురాజ్ గైక్వాడ్ బ్యాటర్‌గా సత్తా చాటాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డాడు.'వరుసగా రెండు విజయాలు కెప్టెన్‌గా రుతురాజ్‌కు పెద్ద ఊరటనిస్తుంది. కానీ అతను బ్యాట్‌తో ఆశించిన స్థాయిలో రాణించడం లేదు. అతను తిరిగి ఫామ్ అందుకోవాలంటే బ్యాటింగ్‌లో సాంకేతిక లోపాలను సరిచేసుకోవాలి. టీ20 అంటేనే దూకుడుగా ఆడటం అయినప్పటికీ.. రుతురాజ్ బౌలర్ లైన్ దాటి మరీ ముందుకు వచ్చి త్వరగా వికెట్ పారేసుకుంటున్నాడు. ఆయుష్ మాత్రే, సంజూ శాంసన్ తరహాలో గ్రౌండెడ్ షాట్స్ ఆడాలి. ఇన్నింగ్స్ ప్రారంభంలో కాస్త నిదానంగా వ్యవహరించి, బంతిని సరిగ్గా టైమింగ్ చేస్తూ ఎక్కువ సేపు క్రీజులో ఉంటే రుతురాజ్ తన ఫామ్‌ను తిరిగి పొందుతాడు. రుతురాజ్ గైక్వాడ్ స్థానంలో నేనున్నా ఆందోళన చెందను. కెప్టెన్‌గా సాధించిన విజయాలు అతనిపై ఒత్తిడిని తగ్గిస్తాయి.'అని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. మరోవైపు వరుస పరాజయాలతో ఇబ్బంది పడుతున్న కోల్‌కతా నైట్‌రైడర్స్ పుంజుకోవాలంటే ఎక్స్ ఫ్యాక్టర్ ఆటగాడు రావాలని అశ్విన్ తెలిపాడు.

# సన్ రైజర్స్ జట్టులోకి దిల్షాన్ మధుశంక

ఐపీఎల్ 2026 సీజన్‌లో అద్భుత విజయంతో దూసుకుపోతున్న సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రాజస్థాన్ రాయల్స్‌పై స్టన్నింగ్ విజయం సాధించిన మరుసటి రోజే ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ బ్రైడన్ కార్స్ ఈ టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. గాయం కారణంగా ఒక్క మ్యాచ్ కూడా ఆడకుండానే అతను ఇంటిదారి పట్టాల్సి వచ్చింది. ఈ క్రమంలో అతని స్థానాన్ని భర్తీ చేయడానికి శ్రీలంకకు చెందిన ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ దిల్షాన్ మధుశంకను ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యం ఎంపిక చేసింది. ఈ మేరకు ఐపీఎల్ మేనేజ్మెంట్ అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది. శ్రీలంక తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న మధుశంకకు స్వింగ్ బౌలింగ్‌లో మంచి పట్టు ఉంది. ఇప్పటివరకు అతను శ్రీలంక తరపున ఒక టెస్ట్, 28 వన్డేలు, 19 టీ20 మ్యాచ్‌లు ఆడి మొత్తం 70 వికెట్లు పడగొట్టాడు. గతంలో ముంబై ఇండియన్స్ జట్టులో సభ్యుడిగా ఉన్నప్పటికీ, గాయం వల్ల ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం లభించలేదు. ఇప్పుడు రూ. 75 లక్షల ఒప్పందంతో సన్ రైజర్స్ గూటికి చేరుతున్నాడు. పవర్



ప్లే ఓవర్లలో బంతిని రెండు వైపులా స్వింగ్ చేస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టడం ఇతని ప్రత్యేకత. ఇతని రాకతో ఎస్‌ఆర్‌హెచ్ బౌలింగ్ విభాగం మరింత బలోపేతం కానుంది. ప్రస్తుతం సన్ రైజర్స్ బౌలింగ్ యూనిట్ చాలా పటిష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే యువ సంచలనాలు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ తమ అరంగేట్రం మ్యాచ్‌లోనే చెరో నాలుగు వికెట్లు తీసి అందరినీ ఆశ్చర్యపరిచారు. వీరికి తోడుగా హర్షల్ పటేల్, జయదేవ్ ఉనద్కత్ వంటి అనుభవజ్ఞులు కూడా ఉన్నారు. జట్టు రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ ఏప్రిల్ 17న టీమ్‌తో చేరే అవకాశం ఉంది. అప్పటివరకు ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. కిషన్ సారథ్యంలో జట్టు ఇప్పటివరకు ఐదు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు సాధించి, పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో హైదరాబాద్ అదిరిపోయే పర్ఫార్మెన్స్ ఇచ్చింది. 217 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోవడంలో ప్రఫుల్, సాకిబ్ తమ అద్భుత బౌలింగ్‌తో రాజస్థాన్‌ను 159 పరుగులకే కట్టడి చేశారు. ఈ 57 పరుగుల భారీ విజయంతో టీమ్ ఫుల్ జోష్‌లో ఉంది. ఇప్పుడు అదే ఉత్సాహంతో శనివారం తమ హోమ్ గ్రౌండ్ అయిన రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడనుంది. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌లో మధుశంక అరంగేట్రం చేస్తాడేమో చూడాలి. ఉప్పల్ స్టేడియం వేదికగా జరగనున్న ఈ పోరు కోసం ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు.

# పూరన్ పై ఇర్ఫాన్ కీలక వ్యాఖ్యలు



2026 ఐపీఎల్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ విధ్వంసకర బ్యాటర్ నికోలస్ పూరన్ తీవ్రంగా నిరాశపరుస్తున్నాడు. భారీ అంచనాలతో బరిలోకి దిగిన అతడు ప్రస్తుత సీజన్‌లో ఎలాంటి ప్రభావం చూపించలేకపోతున్నాడు. అతడి వరుస వైఫల్యాల కారణంగా అభిమానులు అసహనంతో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో లఖ్‌నవూ, బలమైన ఆర్సీబీని బుధవారం ఢీ కొట్టేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో పూరన్‌పై భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇకనైనా అతడు కమ్‌బ్యాక్ ఇవ్వకపోతే జట్టులో అతడి స్థానం ప్రశ్నార్థకం అవుతుందని అన్నాడు. ఈ మేరకు లఖ్‌నవూ – ఆర్సీబీ మ్యాచ్‌కు ముందు తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడాడు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో లఖ్‌నవూ ఇప్పటిదాకా నాలుగు మ్యాచ్‌లు ఆడింది. అందులో అన్నింట్లోనూ పూరన్ బరిలోకి దిగాడు. కానీ భారీ ఇన్నింగ్స్ ఆడడంలో విఫలమయ్యాడు. నాలుగు మ్యాచ్‌ల్లో కేవలం 41 పరుగుల చేశాడు. ఇందులో స్ట్రైక్ రేట్ 85.41గానే ఉండడం గమనార్హం. దీంతో పూరన్ వైఫల్యాలపై ఇర్ఫాన్ మాట్లాడాడు. అతడు అరోగ్యం లేదా మైండ్‌సెట్ ఇబ్బందులతో బాధపడుతున్నాడేమో అని అన్నాడు.

# కామెరూన్ గ్రీన్ వరుసగా విఫలమవుతున్నాడు

**గ్రీన్‌ను కొనుగోలు చేసి కేకేఆర్ తప్పు చేసింది**

**భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్**

2026 ఐపీఎల్‌లో భారీ అంచనాలతో అడుగు పెట్టిన కోల్‌కతా నైట్‌రైడర్స్ ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ వరుసగా విఫలమవుతున్నాడు. ఇప్పటిదాకా అతడి నుంచి చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ రాలేదు. అటు బ్యాటుతోపాటు బంతితోనూ ఫెయిల్ అవుతున్నాడు. దీనిపై భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ స్పందించాడు. గ్రీన్‌ను కొనుగోలు చేసే విషయంలో కేకేఆర్ ఫ్రాంచైజీ తప్పు చేసిందని అభిప్రాయపడ్డాడు. చేసిన తప్పును ఒప్పుకోవడానికి సిగ్గు పడాల్సిన అవసరం లేదని కేకేఆర్‌ను ఉద్దేశిస్తూ అన్నాడు. తాజాగా చిదంబరం స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో కేకేఆర్ ఓడిపోయిన అనంతరం క్రిక్‌బజ్‌తో మాట్లాడుతూ సెహ్వాగ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఈ మ్యాచ్‌లో సీఎస్కే నిర్దేశించిన 193 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కేకేఆర్ 7 వికెట్ల నష్టానికి 160 పరుగులకే పరిమితమై 32 రన్స్ తేడాతో ఓడింది. ఈ మ్యాచ్‌లో గ్రీన్ డకౌట్ అయ్యాడు. ఇప్పటిదాకా ఈ సీజన్‌లో ఐదు మ్యాచ్‌లు ఆడిన గ్రీన్ చేసింది కేవలం 56 పరుగులే కావడం గమనార్హం. బౌలింగ్‌లోనూ ప్రభావం చూపించలేదు. ఒకే వికెట్ తీశాడు. దీంతో కామెరూన్ గ్రీన్‌ని అంత డబ్బు పెట్టి కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. కాగా, గతేడాది జరిగిన మినీవేలంలో గ్రీన్‌ను కేకేఆర్ రూ.25.20 కోట్లకు



కొనుగోలు చేసింది.'కేకేఆర్ వద్ద చాలా డబ్బు ఉండడంతో కామెరూన్ గ్రీన్‌లాంటి ఆటగాడిపై రూ. 25-27 కోట్లు వెచ్చించింది. కానీ అతడు జట్టుకు భారంగా మారాడు. అతడి మ్యాచ్‌లో ఆడిస్తే, పరుగులు చేయడం లేదు. ఒకవేళ అతన్ని జట్టులోకి తీసుకోకపోతే, అంత డబ్బు ఖర్చుపెట్టి బెంచ్‌కే ఎందుకు పరిమితం చేశారని ఫ్యాన్స్ ప్రశ్నిస్తారు. అందుకే గ్రీన్ విషయంలో కేకేఆర్ తప్పు చేసింది. గ్రీన్‌ను ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టి కోనుగోలు చేశామని ఒప్పుకోవాలి. అందుకు సిగ్గుపడాల్సిన పనిలేదు. ఇప్పటికైనా అతన్ని జట్టు నుంచి తొలగించి, వేరొకరికి అవకాశం కల్పించండి. అతని బ్యాటింగ్, బౌలింగ్ రెండింటి వల్ల టీమ్‌కు ఎలాంటి ఉపయోగం లేదు" అని సెహ్వాగ్ అన్నాడు.గ్రీన్ స్థానంలో టిమ్ సీఫెర్ట్‌ను ఎంపిక చేయాలని సెహ్వాగ్ అన్నాడు. "గ్రీన్‌ను బెంచ్‌పై కూర్చోబెట్టి, అతని స్థానంలో టిమ్ సీఫెర్ట్‌ను ఆడించాలని నేను కోరుతున్నా. ఇటీవల, అతను న్యూజిలాండ్ తరపున ఎలా ఆడాడో అందరం చూశాం. ఆ జట్టు ఓపెనర్లు (ఫిన్ అలెన్, సీఫెర్ట్) దూకుడుగా ఆడారు. అందుకే వారిద్దరితోనే (అలెన్, సీఫెర్ట్) ఇన్నింగ్స్ ఓపెనింగ్ చేయించండి. ఆ తర్వాత అజింక్య రహానెను మూడో స్థానంలో, పావెల్‌ను నాలుగో ప్లేస్‌లో ఆడించండి. రాఘవంశీని మ్యాచ్‌లో చివరి స్థానంలో పంపించండి. ఒకవేళ రహానె ఔటైతే, రాఘవంశీని క్రీజులోకి దింపండి. ఇంకెవరైనా ఔటయితే, అప్పుడు పావెల్ లేదా రింకు ఆడించండి" అంటూ కేకేఆర్‌కు సెహ్వాగ్ సూచనలు చేశారు. అయితే ఈ సీజన్‌లో కేకేఆర్ ఓటమి అంచుల్లో ఉండగా రన్‌రేట్ కోసం నెమ్మదిగా ఆడుతోంది. ఈ స్ట్రాటజీపైనా సెహ్వాగ్ మాట్లాడాడు.

# అజింక్యా రహానేకు భారీ జరిమానా..



ఐపీఎల్ 2026 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ఏదీ కలిసి రావడం లేదు. ఇప్పటి వరకు ఈ సీజన్‌లో కేకేఆర్ గెలుపు బోణీ కొట్టలేదు. మంగళవారం చెపాక్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై 32 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ సీజన్‌లో కేకేఆర్‌కు ఇది నాలుగో ఓటమి కాగా.. మరో మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. అయితే తాజాగా కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానేకు ఐపీఎల్ నిర్వాహకులు షాకిచ్చారు. రూ. 12 లక్షలు జరిమానాగా విధించారు. సీఎస్‌కేతో మ్యాచ్‌లో కేకేఆర్ జట్టు స్లో ఓవర్ రేటు నమోదు చేయడమే అందుకు కారణం. ఈ సీజన్‌లో కేకేఆర్ స్లో ఓవర్ రేటును నమోదు చేయడం ఇదే తొలిసారి కావడంతో కెప్టెన్ రహానే ఒక్కడికే జరిమానా విధించారు. రెండో సారి ఇదే తప్పిదానికి పాల్పడితే అప్పుడు కెప్టెన్‌కు రూ. 24 లక్షల జరిమానాతో పాటు ఇంపాక్ట్ ప్లేయర్ సహా తుది జట్టులోని ఆటగాళ్లకు మ్యాచ్ ఫీజుల్లో 25 శాతం లేదంటే 6 లక్షలు.. రెండింటిలో ఏదీ తక్కువ అయితే అది జరిమానాగా విధిస్తారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని కనీస ఓవర్-రేట్ ఉల్లంఘనలకు సంబంధించిన ఆర్టికల్ 2.22 ప్రకారం ఈ సీజన్‌లో కేకేఆర్ టీమ్ చేసిన మొదటి ఉల్లంఘన ఇది కావడంతో.. రహానెకు 12 లక్షల రూపాయల జరిమానా విధించారని ఐపీఎల్ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై సంజూ శాంసన్ (48), డెవాల్డ్ బ్రెవిస్ (41), ఆయుష్ మాత్రే (38) రాణించడంతో 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. కేకేఆర్ బౌలర్లలో కార్తిక్ త్యాగి 2, వైభవ్ అరోరా, అనుకుల్ రాయ్, సునీల్ నరైన్‌లు తలా ఓ వికెట్ తీశారు. అనంతరం 193 పరుగుల లక్ష్య ఛేదనలో కేకేఆర్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 160 పరుగులకే పరిమితమైంది. కేకేఆర్ బ్యాటర్లలో రమణ్‌దీప్ సింగ్ (35), రోవ్‌మన్ పావెల్ (31) రాణించారు. సీఎస్‌కే బౌలర్లలో నూర్ అహ్మద్ 3, అన్షుల్ కంబోజ్ 2 వికెట్లు, ఖలీల్ అహ్మద్, అకీల్ హోసేన్ లు చెరో వికెట్ పడగొట్టారు.

# రింకూ సింగ్‌పై కృష్ణమాచారి శ్రీకాంత్ విమర్శలు





కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) విధ్వంసకర బ్యాటర్ రింకూ సింగ్‌పై భారత మాజీ కెప్టెన్ కృష్ణమాచారి శ్రీకాంత్ విమర్శలు గుప్పించాడు. రింకూ సింగ్ హిట్టర్ కాదని, గుడ్డిగా ఆడే గాలిగాడని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో కేకేఆర్ వరుస పరాజయాలతో సమతమతమవుతుంది. మంగళవారం చెన్నై వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 32 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు ఆడిన కేకేఆర్ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్ వర్షం కారణంగా రద్దవ్వడంతో పాయింట్ల ఖాతా తెరిచింది. ఈ ఐదు మ్యాచ్‌ల్లో రింకూ సింగ్ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. ఈ క్రమంలోనే తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన క్రిష్ శ్రీకాంత్.. రింకూ సింగ్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశాడు. గతంలో ఎప్పుడో చివరి ఓవర్లో ఐదు సిక్సర్లు కొట్టాడని హిట్టర్‌గా పిలవడం సరికాదని అభిప్రాయపడ్డాడు.'రింకూ సింగ్ ఏం విధ్వంసకర ఆటగాడు కాదు. ఎప్పుడో పాత రోజుల్లో చివరి ఓవర్లో ఐదు సిక్సర్లు కొట్టాడు. దాంతో జనం ఇప్పటికీ అతన్ని ఆకాశానికెత్తుతున్నారు. అతను కేవలం సింగిల్స్, డబుల్స్ తీయడానికి మాత్రమే పనికొస్తాడు. అదీ లక్ష్యం 170 లోపు ఉన్నప్పుడు మాత్రమే. అతన్ని ఐదో స్థానంలో ఆడించడం సరికాదు. రింకూ సింగ్ ఏ మాత్రం హిట్టర్ కాదు. అతను గుడ్డిగా బ్యాట్ ఊపేస్తున్నాడు. తనకి బౌలింగ్ చేసేవాళ్లంతా 'హల్వా' బౌలర్లు అని అనుకుంటున్నాడా కేవలం టీ20 ప్రపంచకప్‌లో ఆడినంత మాత్రాన, ఇలా ఇష్టం వచ్చినట్టు బ్యాట్ ఊపేయకూడదు. వచ్చే మ్యాచ్‌లో అతని స్థానంలో కచ్చితంగా టిమ్ సీఫెర్ట్ బరిలోకి దిగుతాడు.'అని శ్రీకాంత్ విమర్శించాడు. కేకేఆర్ బ్యాటింగ్ విభాగంపై కూడా శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. 'యంగ్ ప్లేయర్ అంగ్‌క్రిష్ రఘువంశీ మినహా ఇతర బ్యాటర్లు ఎవరూ గెలవాలనే ఉద్దేశంతో ఆడటం లేదు. ముఖ్యంగా ఓపెనర్ ఫిన్ అలెన్ నిర్లక్ష్యంగా షాట్లు ఆడుతూ వికెట్ పారేసుకున్నాడు. ఒకే విధమైన బంతికి ప్రతి మ్యాచ్‌లోనూ ఔటవుతున్నాడు. అతని బ్యాటింగ్‌లో మార్పు రాకపోతే.. అలెన్ స్థానంలో సీఫర్ట్‌కు అవకాశం ఇవ్వాలి. కామెరూన్ గ్రీన్ కోసం వెచ్చించిన రూ.25 కోట్లు బూడిదలో పోసిన పన్నీరయ్యింది. అతను అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లోనూ విఫలమవుతున్నాడు. మూడుసార్లు ఐపీఎల్ ఛాంపియన్ అయిన కేకేఆర్ ఇంకా గెలుపు ఖాతా తెరవకపోవడం విడ్డూరం.' అని క్రిష్ శ్రీకాంత్ చెప్పుకొచ్చాడు.

# 'పెద్ది' జూన్‌కు వాయిదా..

## కారణమేంటో చెప్పిన మేకర్స్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' విడుదల మరోసారి వాయిదా పడింది. ముందుగా ప్రకటించిన ప్రకారం ఏప్రిల్ 30న విడుదల కావాల్సిన ఈ సినిమాను జూన్ నెలలో రిలీజ్ చేయనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ వృద్ధి సినిమాస్ బుధవారం అధికారికంగా ప్రకటించింది.

సినిమాకు సంబంధించిన టాకీ పార్ట్ మొత్తం పూర్తయిందని, కేవలం ఒక పాట చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉందని చిత్రబృందం ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటికే సినిమా ఎడిట్ ప్రింట్ చూసుకున్నామని, అవుట్‌పుట్ పట్ల చాలా సంతోషంగా ఉన్నామని పేర్కొంది. "ప్రేక్షకులకు అత్యుత్తమ థియేటర్ అనుభవాన్ని అందించాలనేదే మా లక్ష్యం. అద్భుతమైన కంటెంట్‌ను అంతే గొప్పగా ముస్తాబు చేసేందుకు, పోస్ట్ ప్రొడక్షన్, టెక్నికల్ టీమ్స్‌కు మరికొంత సమయం ఇవ్వాలనుకుంటున్నాం. వారి నైపుణ్యంతో సినిమాను పరిపూర్ణంగా తీర్చిదిద్దేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం" అని నిర్మాతలు వివరించారు.

సినిమా పాటలు, గ్లింప్స్‌కు వస్తున్న అద్భుతమైన స్పందనకు ధన్యవాదాలు తెలిపిన చిత్రబృందం, అభిమానుల సహకారానికి కృతజ్ఞతలు చెప్పింది. రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రానికి ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. జూన్‌లో కచ్చితమైన విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని మేకర్స్ స్పష్టం చేశారు.

# ఫ్రాన్స్ యానిమేషన్ ఫెస్టివల్‌లో యానిమేషన్ బాహుబలి

## భారతీయ చిత్ర పరిశ్రమకు దక్కిన గుర్తింపు అన్న రాజమౌళి

రాజమౌళి సృష్టించిన 'బాహుబలి' మరో ఘనతను సొంతం చేసుకుంది. ఆయన రూపొందించిన 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి వస్తున్న సరికొత్త యానిమేషన్ చిత్రం 'బాహుబలి: ద ఎటర్నల్ వార్' . 2027లో ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం ఒక అరుదైన మైలురాయిని చేరుకుంది. ఫ్రాన్స్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక ఎన్నేసి యానిమేషన్ ఫెస్టివల్ 2026 లోని 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' విభాగంలో ప్రదర్శనకు అధికారికంగా ఎంపికైంది. దీనిపై రాజమౌళి ఆనందం వ్యక్తంచేశారు. యానిమేషన్ అనేది హద్దులు లేని అద్భుతమైన ప్రపంచమనే విషయాన్ని నేను ఎప్పుడూ నమ్ముతానని ఈ సందర్భంగా అన్నారు. ఇది మన భారతీయ సినిమాకి



దక్కిన ఒక అరుదైన గౌరవంగా భావిస్తున్నా. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన యానిమేషన్ వేదికపై ఈ సినిమాను ప్రదర్శించే అవకాశం రావడం మాకెంతో ఆనందంగా ఉంది. దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని రాజమౌళి పోస్ట్ పెట్టారు. యానిమేషన్ రంగంలో ఈ ఫెస్టివల్‌ను 'యానిమేషన్ ప్రపంచపు కేన్స్ ఫెస్టివల్'గా పరిగణిస్తారు. భారతీయ యానిమేషన్ సత్తాను ప్రపంచ వేదికపై చాటిచెప్పేందుకు ఇదొక గొప్ప అవకాశంగా సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అమరేంద్ర బాహుబలి మరణం తర్వాత జరిగే పరిణామాల నేపథ్యంలో దీన్ని రూపొందిస్తున్నారు. దాదాపు రూ.120 కోట్ల భారీ బడ్జెట్‌తో 'ఆర్కా మీడియా వర్క్స్' ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

# మైమరపిస్తున్న భాగ్యశ్రీ..



సినిమా ఇండస్ట్రీలో ఒక్కోసారి అదృష్టం చిత్ర విచిత్రంగా ఉంటుంది. కొందరికి వరుస హిట్లు వచ్చినా గుర్తింపు ఉండదు, కానీ మరికొందరికి ఒక్క సక్సెస్ లేకపోయినా విపరీతమైన క్రేజ్ వస్తుంది. సరిగ్గా ఇదే బాటలో సాగుతోంది యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే. టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన అతి తక్కువ కాలంలోనే తన అందం, అభినయంతో కుర్రకారు మనసు దోచుకున్న ఈ మరాఠీ భామ, ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ అవుతోంది. అసలు ఈమె ఫేట్ మార్చబోయే ఆ కొత్త ప్లాన్ ఏంటి? ఆ విశేషాలు చూద్దాం.. మిస్టర్ బచ్చన్‌తో ఎంట్రీ.. హిట్టు లేకున్నా క్రేజ్: భాగ్యశ్రీ బోర్సే 'మిస్టర్ బచ్చన్' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోయినా, భాగ్యశ్రీకి మాత్రం మంచి మార్కులే పడ్డాయి. ఆమె స్క్రీన్ ప్రెజెన్స్, డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను కట్టిపడేశాయి. ఆ తర్వాత 'కింగ్డమ్', 'కాంత', 'ఆంధ్ర కింగ్' వంటి చిత్రాల్లో నటించినా, ఇప్పటివరకు ఈ బ్యూటీ ఖాతాలో ఒక్క గట్టి బ్లాక్‌బస్టర్ కూడా పడలేదు. అయినప్పటికీ, స్టార్ హీరోల సరసన నటించే అవకాశాలు మాత్రం ఈమెను వెతుక్కుంటూ వస్తుండటం విశేషం. పక్కింటి అమ్మాయి నుంచి గ్లామర్ డాల్‌గా: ఇప్పటివరకు భాగ్యశ్రీ బోర్సే ఎక్కువగా పక్కింటి అమ్మాయి తరహా పాత్రల్లోనే కనిపించింది. అయితే, కేవలం అవే పాత్రలు చేయడం వల్ల తన కెరీర్ ఆశించిన స్థాయిలో ఊపందుకోవడం లేదని ఈ బ్యూటీ గ్రహించినట్లు సమాచారం. ఇక అందుకే ఇప్పుడు తన రూట్ మార్చాలని నిర్ణయించుకుంది. ఇకపై కేవలం నటనకే పరిమితం కాకుండా, గ్లామర్ విషయంలో కూడా డోస్ పెంచాలని ఫిక్స్ అయిందట. తనలోని మరో కోణాన్ని ప్రేక్షకులకు పరిచయం చేసేందుకు ఈ మరాఠీ సుందరి సిద్ధమవుతోంది.



# 'టాక్సిక్' వాయిదాపై క్లారిటీ..

## పుకార్లకు చెక్ పెట్టిన చిత్రం యూనిట్

రాకింగ్ స్టార్ యశ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్-ఇండియా చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' విడుదల మళ్ళీ వాయిదా పడిందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని చిత్రం బృందం తీవ్రంగా ఖండించింది. ముందుగా ప్రకటించినట్టుగానే జూన్ 4, 2026న సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ముందుకు వస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని, అభిమానులు ఆందోళన చెందవద్దని కోరింది.

గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా పోస్ట్-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని చిత్రం యూనిట్ తెలిపింది. ఈ వదంతులకు చెక్ పెడుతూ, హీరో యశ్ ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. లాస్ వెగాస్‌లో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక 'సినిమాకాన్' ఈవెంట్‌లో ఆయన పాల్గొని, 'టాక్సిక్' అంతర్జాతీయ ప్రమోషన్లను ప్రారంభించారు. ఈ పర్యటనలో యశ్ 'టాక్సిక్'తో పాటు తాను నటిస్తున్న మరో భారీ చిత్రం 'రామాయణ' ప్రమోషన్ల బాధ్యతలను కూడా చూసుకుంటున్నారు. నితీశ్ తివారీ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'రామాయణ'లో యశ్ రావణుడి పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఒకవైపు 'టాక్సిక్' విడుదల పనులు, మరోవైపు 'రామాయణ' ప్రమోషన్లతో యశ్ బిజీగా గడుపుతుండటంతో, వాయిదా వార్తలకు బలం లేదని స్పష్టమవుతోంది.



# టాలీవుడ్‌లో సమ్మె సైరన్

## : మే 1 నుంచి థియేటర్ల బంద్‌కు సిద్ధం



తెలుగు సినీ పరిశ్రమలో నిర్మాతలు, ఎగ్జిబిటర్ల (థియేటర్ యజమానులు) మధ్య నెలకొన్న వివాదం తీవ్రరూపం దాల్చుతోంది. ఆదాయంలో వాటా (రెవెన్యూ షేరింగ్) విషయంలో ఇరు వర్గాల మధ్య సయోధ్య కుదరకపోవడంతో మే 1వ తేదీ నుంచి తెలంగాణ వ్యాప్తంగా సింగిల్ స్క్రీన్ థియేటర్లను నిరవధికంగా మూసివేయాలని ఎగ్జిబిటర్ల సంఘం నిర్ణయించింది. ఈ నిర్ణయంతో సమ్మర్ సీజన్‌లో విడుదల కావాల్సిన పలు క్రేజీ సినిమాల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది.ప్రస్తుతం ఉన్న రెంటల్ పద్ధతి వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని థియేటర్ల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన నిర్వహణ ఖర్చులు, ఓటీటీల ప్రభావంతో ప్రేక్షకుల సంఖ్య తగ్గడంతో థియేటర్లు నడపడం కష్టంగా మారిందని వారు చెబుతున్నారు. అందుకే, మల్టీప్లెక్స్‌ల తరహాలో వసూళ్లలో మొదటి వారం 60 శాతం రెండో వారం 50 శాతం, మూడో వారం 40 శాతం వాటా ఇచ్చేలా కొత్త రెవెన్యూ షేరింగ్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.అయితే, ఈ ప్రతిపాదనను యాక్టివ్ తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ (టాఫ్గీ+) వ్యతిరేకిస్తోంది. ఇప్పటికే నిర్మాణ వ్యయాలు విపరీతంగా పెరిగాయని, ఈ సమయంలో రెవెన్యూ షేరింగ్ విధానం అమలు చేస్తే నిర్మాతలు మరింతగా నష్టపోతారని వారు వాదిస్తున్నారు. ఏప్రిల్ 30లోగా ఈ సమస్య పరిష్కారం కాకపోతే సమ్మె ఖాయమని ఎగ్జిబిటర్లు స్పష్టం చేశారు.

ఒకవేళ సమ్మె జరిగితే మే నెలలో విడుదల కావాల్సిన నిఖిల్ 'స్వయంభూ', సమంత 'మా ఇంటి బంగారం', 'కొరియన్ కనకరాజు', 'సూర్య కరుప్పు' వంటి చిత్రాలపై తీవ్ర ప్రభావం పడనుంది. ఈ వివాదానికి త్వరగా ముగింపు పలకాలని పరిశ్రమ వర్గాలు ఆశిస్తున్నాయి.

# అవకాశం వస్తే చిరంజీవి సినిమాలో విలన్‌గా చేస్తా

## 'ఎఫ్.సి.ఏ' మీట్ ది ప్రెస్ లో హీరో రాజశేఖర్

ఒకప్పుడు యాంగ్రీ హీరోగా వెండితెరను ఏలిన డా. రాజశేఖర్ తో హైదరాబాద్ ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ 'మీట్ ది ప్రెస్' కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇటీవల విడుదలైన 'బైకర్' చిత్రంలో ఆయన ప్రదర్శించిన నటనకు గుర్తింపుగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ప్రభు, అధ్యక్షుడు జె.వి. బత్తుల ప్రసాద్‌రావు, కార్యదర్శి సురేష్ కొండేటి, కోశాధికారి భరద్వాజ తదితరులు రాజశేఖర్‌కు పుష్పగుచ్ఛం అందించి, సన్మాన పత్రంతో గౌరవించారు. ఈ కార్యక్రమానికి రాజశేఖర్‌తో పాటు ఆయన అర్ధాంగి జీవిత కూడా హాజరయ్యారు.సన్మానం స్వీకరించిన అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ.. 'బైకర్' చిత్రంలోని తన పాత్రకు మంచి స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు. "విజయం చూసి చాలా రోజులైంది. ఈ విజయం నాకు చాలా ఆనందాన్నిచ్చింది. ఇతర అవార్డులతో పోలిస్తే క్రిటిక్స్ అసోసియేషన్ ఇచ్చే గౌరవం నాకు చాలా పెద్దది" అని ఆయన భావోద్వేగంగా చెప్పారు. 'అంకుశం' సినిమాకు ముందు, ఇప్పుడు 'బైకర్'కు ముందు యాక్సిడెంట్ జరగడం, ఆ తర్వాత సినిమాలు



హిట్టవ్వడం యాదృచ్ఛికమని, తదుపరి చిత్రం కూడా విజయం సాధిస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు.

జీవిత రాజశేఖర్ మాట్లాడుతూ.. మీడియా తమ కుటుంబానికి ఎప్పుడూ అండగా నిలిచిందని అన్నారు. అయితే, ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో వచ్చే వార్తల వల్ల జర్నలిజంపై కొంత గందరగోళం ఏర్పడుతోందని అభిప్రాయపడ్డారు. రాజశేఖర్‌కు ఎన్నో అవకాశాలు వస్తున్నప్పటికీ, తనకు నచ్చిన, స్ఫూర్తినిచ్చే పాత్రల కోసమే ఎదురుచూస్తున్నారని ఆమె స్పష్టం చేశారు.

సీనియర్ జర్నలిస్టులు ప్రభు, మోహన్ గోటేటి, బాలరెడ్డి, గిరిధర్, ట్రేడ్ గైడ్ వెంకటేశ్వరరావు, జనార్దన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ రాజశేఖర్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. 'అంకుశం', 'అల్లరి ప్రియుడు' వంటి చిత్రాలతో స్టార్‌డమ్ సాధించినా ఆయనలో ఏమాత్రం గర్వం ఉండదని, అందరితో ఎంతో ఆప్యాయంగా కలిసిపోతారని కొనియాడారు. ఆయనది కల్లాకపటం లేని మనసని, ఆయన కెరీర్‌లో జీవిత పాత్ర ఎంతో కీలకమని ప్రశంసించారు.ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు రాజశేఖర్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మంచి కథ వస్తే స్టార్ హీరో చిరంజీవి చిత్రంలోనైనా విలన్‌గా నటించడానికి సిద్ధమని ప్రకటించారు. ప్రస్తుతం పవన్ సాధినేని దర్శకత్వంలో ఒక సినిమా, ఐ.వి. శశి కుమారుడి దర్శకత్వంలో మరో సినిమా చేస్తున్నట్లు తెలిపారు.

అటు తమిళ నటుడు విజయ్ రాజకీయ ప్రవేశాన్ని స్వాగతించారు. ప్రజాదరణలో ఎంజీఆర్ తర్వాత అంతటి స్పందన విజయ్‌కే దక్కుతోందని ప్రశంసించారు. రాజకీయాలు ఎంతో ఖర్చుతో, సమయంతో కూడుకున్న వ్యవహారం కాబట్టి, ప్రస్తుతం సినిమాలపైనే దృష్టి పెడుతున్నట్లు స్పష్టం చేశారు. మొత్తం మీద ఈ కార్యక్రమం 'బైకర్' చిత్రంతో రాజశేఖర్ అందుకున్న విజయాన్ని అభినందించడమే కాకుండా, సినీ పాత్రికేయులతో ఆయనకున్న దశాబ్దాల అనుబంధాన్ని గుర్తుచేసింది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com